: fb.com/vaartha
WWW.VAARTHA.COM
epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Anantapur, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

29-1-2024 సోమవారం సంపుటి: 29 సంచిక: 359 పేజీలు: 10+4 వెల: 6.50

## సంక్షేమ హాస్టళ్ల

# అభివృద్ధికి చర్యలు


### రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్ల అభివృద్ధి: సిఎం జగన్



**విజయవాడ,జనవరి28, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లను నాడు,నేడు కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేస్తోంది.ఇప్పటికే ఈ పనుల్లో పురోగతిని ప్రభుత్వం సాధించింది. హాస్టళ్లన్నింటిలోను ఆధునిక సదుపాయాలను కల్పిస్తోంది. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు అన్ని మౌలిక సదుపాయాలను అందుకోవాలన్నది సిఎం జగన్ సంకల్పం. నాడు,నేడు కింద వాటి పరిస్థితులను పూర్తి స్థాయిలో మార్చాలనేది ప్రభుత్వ సంకల్పమని అధికారులకు ఇచ్చిన ఆదేశాల్లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అక్కడ విద్యార్థులకు ఆత్మీయతతో కూడిన ఇంటి వాతావరణం ఉండాలన్నారు. సంక్షేమ హాస్టళ్ల విషయంలో అధికార యంత్రాంగం కీలకంగా దృష్టి పెట్టాలన్నారు.ఆయన సంక్షేమశాఖల పరిధిలో పనిచేస్తున్న ఈ వసతి గృహాల స్థితిగతులపై అవగాహనను అధికారులు కలిగి ఉండాలన్నారు.నాడు-నేడులో భాగంగా హాస్టళ్లలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు.

విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్ల మొత్తాన్ని ఫీజు రీఇంబర్సుమెంటుగా జమ చేసామన్నారు. వాహనమిత్ర, రైతుభరోసా,పింఛను కానుక, సున్నావడ్డీ, లానేస్తం, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా, అమ్మ ఒడి, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య

>>2



ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన సుప్రీంకోర్టు వజ్రోత్సవాల్లో ప్రధాని మోడీకి జ్ఞాపికను బహూకరిస్తున్న సిజెఐ చంద్రచూడ్

## విశ్వసనీయ న్యాయ వ్యవస్థకోసం కేంద్రం కృషి: ప్రధాని మోడీ

2

## రెండు రోజుల్లో టెట్ నోటిఫికేషన్

# 21మంది ఐఎఎస్‌ల బదలీ

### ఎన్నికల కమిషన్ ఆదేశాలతో 11 మంది కలెక్టర్లకు స్థాన చలనం

### తిరుపతి కలెక్టర్‌గా లక్ష్మీషా, అన్నమయ్య జిల్లాకు అభిశత్ కిశోర్

**రాజంపేట అర్బన్, జనవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో 21 మంది ఐఎఎస్‌లను బదిలీ చేస్తూ సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు 172 జిఓ జారీ అయ్యింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 11 మంది కలెక్టర్‌లను బదిలీ చేశారు. అన్నమయ్యజిల్లా కలెక్టర్‌గా రాష్ట్ర ఆర్థికశాఖలో సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్న అభిశత్ కిషోర్‌ను నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న గిరీషాను ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. తిరుపతి జిల్లా కలెక్టర్‌గా లక్ష్మీషాను నియమించారు. అక్కడ పనిచేస్తున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డిని హౌసింగ్ ఎండిగా నియమించారు. అలాగే శ్రీకాకుళం కలెక్టర్ ఎల్ఎస్ బాలాజిరావును బదిలీ చేశారు. మున్సిపల్ పట్టణాభివృద్ధిశాఖ కమిషనర్‌గా నియమించారు. శ్రీకాకుళం కలెక్టర్‌గా డాక్టర్ మనజిర్ జిలానిశామూల్‌ను నియమించారు. ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులును నంద్యాల కలెక్టర్‌గా బదిలీ చేశారు. అన్నమయ్యజిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తూ సెలవులో ఉన్న ఎ.తమీమ్‌అన్సారియాను ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరిగా బదిలీ చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విపత్తు నిర్వహణ డైరెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను పార్వతిపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీ చేశారు. నెల్లూరు జిల్లా జెసి ఆర్.కుర్మానాథ్‌ను విపత్తు నిర్వహణ శాఖ డైరెక్టర్‌గా బదిలీ చేశారు.

>>2






వార్త, సోమవారం 29, జనవరి 2024



ఆదివారం పాట్నాలో నితీశ్ చేత ప్రమాణస్వీకారం చేయిస్తున్న గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్

# నితీశ్ రాజీనామా.. మళ్లీ ప్రమాణం

## జెడియు-బిజెపి కొత్త ప్రభుత్వం ఏర్పాటు

## బిజెపి నుంచి ఇద్దరికి డిప్యూటీ సిఎంలు

**పాట్నా,జనవరి 28:** బీహార్‌లో జరిగిన నాటకీయ పరిణామాలమధ్య జెడియు అధినేత నితీష్ కుమార్ తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణంచేసారు. ఇండియా కూటమినుంచి వైదొలిగి ఎన్డీయేతో చేతులు కలిపిన నితీష్ మరోసారి రాజకీయ సంచలనం సృష్టించారు. ఎన్డీయే మిత్రపక్షంగా మారి ముఖ్యమంత్రిగా మరోసారి ప్రమాణంచేసిన నితీష్‌తోపాటు ఇద్దరు బిజెపి నాయకులు ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసారు. మొత్తం బలం 123 మంది ఉన్నా మాజీ సిఎం జితన్‌రామ్ మాంఝి ఆధ్వర్యంలో హిందూస్థాన్ ఆవామీ మోర్చా పార్టీకి నాలుగు స్థానాలుండటంతో ఇపుడు బలం 128కి పెరిగింది. దీనితో పోటీయే లేకుండా సిఎం కొనసాగుతారని అంచనాలువేస్తున్నారు. ఇండియా కూటమి ఆవిర్భావానికి కీలకంగా కృషిచేసిన నితీష్‌కుమార్ ఆకస్మికంగా తీసుకున్న నిర్ణయం పట్ల రాజకీయ వర్గాల్లో విస్మయం వ్యక్తం అవుతోంది. బీహార్ అభివృద్ధి తనకు ముఖ్యమని, తన ప్రజలు తనకు దేవుళ్ల అంటూ నితీష్‌కుమార్ ఈ ఆకస్మిక నిర్ణయం ప్రకటించారు. హటాత్తుగా రాజీనామా చేయడం గవర్నర్ ఆమోదం పొందడం తదనంతరం ఎన్డీయేతో సంప్రదింపులు జరపరడం ముఖ్య మంత్రిగా మళ్లీ తానే కొనసాగేందుకు ఒప్పందం సాగడంతోపాటు ఇద్దరు బిజెపి నేతలకు డిప్యూటి సిఎంల అంగీకారం కూడా చకచకా జరిగిపోయాయి. అంతకు కొద్దిసేపటి కిందటే జెడియు శాసనసభా పక్ష సమావేశంలో నితీష్‌కుమార్‌ను తమ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తదనంతరం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతు ఉందని ప్రభుత్వం ఏర్పాటుచేయాల్సిందిగా ఆహ్వానించాలని కోరుతూ లేఖ ఇచ్చారు. అలాగే బిజెపి శాసనసభ్యులు మొత్తంకూడా తమ శాసనసభా పక్షనేత ఆధ్వర్యంలోతాము జెడియుకు మద్దతిస్తున్నట్లు ప్రకటిస్తూ లేఖను ఇచ్చారు. హెచ్ఎఎం నేతలు కూడా మద్దతును ప్రకటించడంతో నితీష్‌కుమార్ తొమ్మిదవ సారి ముఖ్య మంత్రిగా ప్రమాణంచేసారు. సిఎం నితీష్ కుమార్‌తో పాటే డిప్యూటి సిఎంలుగా సామ్రాట్ చౌదరి, విజయ్‌కుమార్ సిన్హాలు ప్రమాణం చేయగా ముఖ్యమంత్రితోపాటే ఎనిమిది మంది మంత్రులుగా ప్రమాణస్వీకారంచేసారు. జెడియు నుంచి ముగ్గురు, బిజెపినుంచి ముగ్గురు, హిందూస్థాన్ ఆవామీ మోర్చానుంచి ఇద్దరు, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే సుమిత్‌లు మంత్రులుగా ప్రమాణంచేసారు. ఈప్రమాణ స్వీకార కార్యక్రమానికి హోంమంత్రి అమిత్‌షాతోపాటు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా కూడా హాజరయ్యారు. నితీష్ సీఎంగా ప్రమాణం స్వీకారం చేయడంపై ప్రధాని నరేంద్రమోడీ అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికోసం ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే దిశగాపనిచేస్తుందని ప్రధాని పేర్కొన్నారు. కొత్తబృందం రాష్ట్ర ప్రజలకు నిబద్ధతతో సేవలందిస్తున్నదన్న నమ్మకం ఉందని ట్వీట్‌చేసారు.


# అభివృద్ధికి చర్యలు

>>ఆసరా,వసతి దీవెన, విద్యాదీవెన, చేదుడు, కాపు నేస్తం,గోరుముద్ద,30లక్షల పట్టాలు, కంటి వెలుగు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లోను "నాడు,నేడు" ఏ ప్రభుత్వ పథకాన్ని తీసుకున్నా పేదరికం నుంచి,సామాజిక తారతమ్యాల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు. బిసిల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు. ఎస్సీ,ఎస్టీలకు విడివిడిగా కమీషన్లు ఏర్పాటు,మాల,మాదిగ,రెల్లికులాలకు విడి,విడిగా కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు.14నెలల్లో అమలు చేసినవి ఎన్ని అమలు కోసం క్యాలెండరు ఇచ్చేసి ప్రారంభానికి సిద్దంగా ఉన్న పథకాలు ఎన్ని అనేవి నిజాయితీగా లెక్క వేస్తే మొత్తం ఇచ్చిన హామీలు 129అన్నారు. వాటిలో83 అమలు చేసామనా న్నరు.ప్రారంభాలకు తేదీలు ఖరారు చేసినవి 30 ఉన్నాయన్నారు.ఇంకా అమలు కావాల్సినవి 16 అన్నారు. మొత్తం 90శాతం వాగ్దానాలు అమలు చేసామన్నారు.మిగిలిన త్వరలో అమలు చేస్తామన్నారు.

పాఠశాలలు ప్రారంభమైనందున సంక్షేమ వసతి గృహాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. బిసిల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు.బిసీ వర్గాలకు సం క్షేమ ఫలాలు అందించేందు కోసమే ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు.సంక్షేమ హస్టళ్లు కీలకంగాను, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అభివృద్ధిని గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంబంధిత అధికారులతో ఆదివారం ప్రత్యేకంగా మాట్లాడారు, ఆయా హస్టల్స్ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని హాస్టళ్ళలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా అందజేయాలి. కాబట్టి హాస్టళ్లలో కూడా స్థితిగతులు పూర్తిగామారాలి. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్లలో 4,84,862 మంది విద్యార్థులున్నారని అధికారులు తెలిపారు. దాదాపు 4వేల హాస్టళ్లకు స్వంత భవనాలు ఉన్నాయని తెలిపారు. నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఆ హాస్టళ్లలో మార్పులు చేస్తామని సిఎమ్ జగన్ పేర్కొన్నారు. ఎన్నికల్లో నవరత్నాలను ప్రణాళికలో అమలు చేస్తామని ప్రకటించామన్నారు.అన్నట్లుగానే నిబద్ధతతో ప్రజలకు పథకాలను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. విద్యార్థులకు అనేక విధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. విద్యవ్యవస్థలో అమ్మఒడి ఒక కార్యక్రమం విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు. అనేక విధాలుగా విద్యవ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గోరుముద్ద, కంటి వెలుగు,చిరునవ్వు కార్యక్రమాలను వారి క్షేమం కోసం ఏర్పాటు చేసామన్నారు.గోరుముద్ద ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. ఆరోగ్య శ్రీ కార్యక్రమంలోకి క్యాన్సర్ వ్యాధిని తీసుకుని వచ్చి పరిమితి లేకుండా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. మూత్రపిండాల వ్యాధి గ్రస్తుల కోసం ప్రత్యేకాస్పత్రిని ఉత్తరాంధ్రలో తీసుకుని వచ్చామన్నారు.ప్రతి జిల్లా,పార్లమెంటు కేంద్రంలో వైద్యకళాశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గీత,నేత,మత్స్యకార్మికుల కోసం అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు.వాహన మిత్ర తదితర పథకాలను అందుబాటులోకి తెచ్చామన్నారు.

# రెండు రోజుల్లో టెట్ నోటిఫికేషన్

**విజయవాడ జనవరి 28 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బిఇడి, డిఇడి పూర్తిచేసిన అభ్యర్థులకు మరో శుభవార్త త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒకపక్క ఏర్పాట్లు చేసూతనే మరోవైపు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. 2022, 2023 కాలంలో డిఇడి, బిఇడి పూర్తిచేసిన వారికి కూడా ఈ డీఎస్సీ నోటిఫికేషన్‌లో అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో టెట్ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి రాష్ట్రంలో చివరిసారిగా 2022 ఆగస్టులో టెట్ నోటిఫికేషన్ జారీచేశారు. అప్పుడు 4.50 లక్షల మంది దరఖాస్తు చేసుకుని పరీక్ష రాస్తే దాదాపు 2 లక్షల మంది అర్హత సాధించారు. ఈసారి సుమారు 5 లక్షల మంది టెట్‌కు హాజరుకావొచ్చని విద్యా శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. టెట్ నిర్వహణకు అనుగుణంగా మార్గదర్శకాలను విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ ఒకట్రెండు రోజుల్లో పూర్తి వివరాలతో నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది.





ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన సుప్రీంకోర్టు వజ్రోత్సవాలలో ప్రధాని మోడీ, సిజెఐ చంద్రచూడ్, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘవాల్ తదితరులు

## విశ్వసనీయ న్యాయ వ్యవస్థకోసం

# కేంద్రం కృషి: ప్రధాని మోడీ

## మారుతున్న పరిస్థితులకు అనుగుణంగానే చట్టాలలో మార్పులు

## సుప్రీంకోర్టు భవనం ఆధునీకరణకు రూ. 800 కోట్లు

## సర్వోన్నత న్యాయస్థానం వజ్రోత్సవాలలో ప్రధాని మోడీ

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** న్యాయ వ్యవస్థలలో విశ్వసనీయత కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం పని చేసోందని, మారుతున్న కాలానికి అనుగుణంగానే చట్టాలలలో మార్పులు తీసుకువస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. సుప్రీంకోర్టు భవనం విస్తరణ ఇతర కార్యక్రమాలకు గానూ రూ. 800 కోట్లు ఇప్పటికే మంజూరుచేసినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు ప్రారంభమై 75 సంవత్సరాలైన సందర్భాన్ని పురస్కరించుకుని సుప్రీంకోర్టు అవరణలో ఆదివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వజ్రోత్సవాలను ప్రధాని ప్రారంభించారు. ఆతర్వాత మోడీమాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు సుప్రీంకోర్టు కృషి చేస్తోందని ప్రశంసించారు. కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన మూడు నేర చట్టాలవల్ల దేశంలోని న్యాయ, పోలీస్, దర్యాప్తు సంస్థలు సరికొత్త యుగంలోకి ప్రవేశించాయని చెప్పారు.

వికసిత్‌భారత్‌లో న్యాయవ్యవస్థ కూడా భాగమేనని, న్యాయవ్యవస్థలలో పారద ర్శకత తీసుకు రావడానికే అనేక మార్పులు తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఆ దిశలోనే జన విశ్వాస్ బిల్లు ఒక అడుగుగా మోడీ అభివర్ణించారు. ఈ బిల్లు తీసుకురావడం ద్వారా భవిష్యత్తులో న్యాయవ్యవస్థపై భారం తగ్గుతుందని, ప్రతి ఒక్క పౌరుడికి న్యాయం అందుతుందన్నారు. ప్రపంచం దృష్టి భారత్ పైనే ఉన్న ప్రస్తుత తరుణంలో ప్రతి పౌరుడికి న్యాయం అందాల్సి ఉందని, అప్పుడే భారత్‌పై విశ్వాసం పెరుగుతుందని చెప్పారు. ఆ దిశలోనే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని స్పష్టంచేశారు. ప్రతి పౌరుడికి న్యాయం అందించడంలో సుప్రీంకోర్టు ప్రధాన మాధ్యమమని అన్నారు. సుప్రీంకోర్టులో ఉన్న మౌలిక సదుపాయాల అవసరాలకు సంబంధించి ఇది వరకే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తన దృష్టికి తెచ్చారని.

అందు కోసం ఇప్పటికే రూ. 800 కోట్లు విడుదల చేసినట్లు ప్రధాని వెల్లడిం చారు. సుప్రీంకోర్టు తీర్పులు డిజిటల్ ఫార్మాట్‌లో అందుబాటులోకి తీసుకురావడం సంతోషించదగ్గ విషయమనీ, అత్యున్నత న్యాయ స్థానం తీర్పులు స్థానిక భాషల్లోకి అందుబాటులోకి తీసుకు రావడం హర్షించదగ్గ విషయమని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు.

**న్యాయవ్యవస్థలో మహిళల ప్రాధాన్యత పెరగడం సంతోషించదగ్గ విషయం: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్**

తోటి పౌరుల పట్ల పరస్పర గౌరవంతో మెలగాలని రాజ్యాంగం చెబుతోందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ వ్యాఖ్యానించారు సర్వోన్నత న్యాయస్థానం వజ్రో త్సవాలు జరుపుకోవడం గర్వించదగ్గ, ఆనందించదగ్గ క్షణాలని అన్నారు. ఈ రోజు దేశ ప్రజలకు అత్యంత ముఖ్యమైన సందర్భం... రాజ్యాంగం ద్వారానే సుప్రీంకోర్టును అందించారు. రాజ్యాంగ హక్కులను పరిరక్షించే ప్రధాన బాధ్యత న్యాయవ్యవస్థదేనని అన్నారు. యావత్ భారతదేశంలోని కోర్టు కేసుల వివరాలకు సంబంధించిన సమాచారాన్ని ఒక్క చోటునుంచి పర్యవేక్షించడానికి వీలుగా టెక్నలాజికల్ వార్ రూంను త్వరలో అందుబాటులోకి తేనున్నామని వెల్లడించారు. సుస్వాగతం యాప్ ద్వారా సుప్రీంకోర్టుకు వచ్చేవారికి ఇప్పటివరకు 1.23 లక్షల డిజిటల్ పాస్‌లను మంజూరు చేశామని చెప్పారు.

న్యాయవ్యవస్థలో మహిళలకు అవకాశాలు పెరగడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో 36 శాతం మహిళా న్యాయాధికారులు ఉన్నారని, ఇతర విభాగాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు 36 శాతం ఉన్నారని, జడ్జీలకు సహకరించే సిబ్బందిలో 41 శాతం మహిళలేనని సిజే పేర్కొన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం, కేసుల వాయిదాల సమస్యలు పరిష్కరించేందుకు తగు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందన్నారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం రాగా, 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోని వచ్చిందని, సరిగ్గా 75 ఏళ్ల క్రితం 1950 జనవరి 28న సుప్రీంకోర్టు ప్రారంభమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌తో పాటు 34 మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, 25 రాష్ట్రాలకు చెందిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు పాల్గొన్నారు.

# రాజకీయాల నుంచి వైదొలగుతున్నా - గల్లా జయదేవ్

**విజయవాడ జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనను లక్ష్యంగా చేసుకున్న ప్రస్తుత పరిస్థితుల్లో మౌనంగా ఉండలేకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని ఎప్పుడూ ఊహించలేదన్న ఆయన తాజా నిర్ణయం తాత్కాలికమేనవి చెప్పారు. గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలతో ఎదురవుతున్న ఇబ్బందుల్ని చూస్తూ పార్లమెంట్లో మౌనంగా కూర్చోలేను. నాపని పూర్తిగా నిర్వర్తించలేకపోతున్నాననే భావన ఉంది. మళ్లీ పోటీ చేసినా గెలుస్తాను. కానీ రాజకీయాల్లో ఉండకూడదని నిర్ణయం తీసుకున్నా. రెండేళ్ల క్రితం మా నాన్న వ్యాపారాల నుంచి రిటైర్ అయ్యారు. ఈ నేపథ్యంలో రెండింటినీ సమన్వయం చేసుకోవడం కష్టమవుతోంది. అందుకే రాజకీయాలను వదిలేస్తున్నా అని గల్లా జయదేవ్ అన్నారు. ముఠా రాజకీయాల నుంచి దూరంగా ఉన్నట్లు చెప్పిన ఆయన. స్థానిక నాయకులు, ప్రజలను నమ్ముకొని ముందుకు వెళ్లినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర సమస్యలు ప్రత్యేకహోదా కోసం పార్లమెంట్‌లో పోరాడా రాజధానిగా అమరావతికే మద్దతిస్తా అన్నారు.

# 21మంది ఐఎఎస్‌ల బదలీ

>> వైజాగ్ జెసి కెఎస్ విశ్వనాథ్‌ను వైజాగ్‌లోనే అడిషనల్ కమిషనర్ గ్రేటర్ విశాఖపట్టణం మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ చేశారు. విజయనగరం జెసి కెఎం అశోక్‌ను వైజాగ్ జెసిగా నియమించారు.

ప్రకాశం జిల్లా జెసిగా గోపాలకృష్ణ రోనంకిని బదిలీ చేశారు. పోలవరం ప్రాజెక్టు పరిపాలన అధికారి ప్రవీణ్‌ఆధిత్యను కాకినాడ జాయింట్ కలెక్టర్‌గా బదిలీ చేశారు. కాకినాడ జెసిగా ఉన్న అలేఖ్యను పోలవరం పరిపాలన అధికారిగా బదిలీ చేశారు. సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్‌గా ఆర్.గోవిందరావును నియమించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్‌ను విజయనగరం జెసిగా బదిలీ చేశారు. మరో ఐఎఎస్ అధికారి భావనను అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమించారు. తిరుపతి మున్సిపల్ కమిషనర్ డి.హరితను ఎపియుఎఫ్ఐడిసి ఎండిగా నియమించారు. న్యూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌ను నెల్లూరు జిల్లా జెసిగా నియమించారు. విజయవాడ సబ్‌కలెక్టర్ అతిథిసింగ్‌ను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బదిలీ చేశారు. మరో ఐఎఎస్ అధికారిని జి.రేఖారాణిని పబ్లిక్ ఎంటర్‌ప్రైజస్‌శాఖకు బదిలీ చేశారు.

# వచ్చే అంతర్జాతీయ తెలుగు మహాసభలు అమరావతిలో : గజల్ శ్రీనివాస్

**విజయవాడ, జనవరి 28, ప్రభాతవార్త:** అంతర్జాతీయ తెలుగు మహాసభలను 2026 ఫిబ్రవరి 3వతేదీ నుండి మూడురోజులపాటు రాష్ట్రరాజధాని అమరావతిలో నిర్వహించనున్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, కార్యదర్శి రెడ్డప్ప ధవేజిలు తెలిపారు. ఆంధ్రమేవ జయతే అన్న స్పూర్తితో జరిగే ఈ 3వఅంతర్జాతీయ తెలుగు మహాసభలకు వివిధ దేశాల అధ్యక్షులను, రాయబారులను, వివిధ రాష్ట్రాల గవర్నర్‌లు, ముఖ్యమంత్రులను ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సంఘాల ప్రతినిధులు, సాంస్కృతిక సంఘాలను ఆహ్వానించనున్నట్లు వారు తెలిపారు. తెలుగురాష్ట్రంలో జరిగే ఈకార్యక్రమాన్ని పెద్దఉత్సవంలా నిర్వహించేందుకు ఇప్పటి నుండే సన్నద్ధం అవుతున్నట్లు చెప్పారు.

## వారం - వర్జ్యం

తేది : 29-01-2024, సోమవారం, శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, పుష్య మాసం, ఉత్తరాయణం హేమంత ఋతువు, బహుళపక్షం విదియ పూర్తి, పూర్వ ఫాల్గుణి సా.6.56 వ.రా.3.05-4.54,దు.ము.12.51-1.36 2) మ.3.07-3.52, త్యాజ్య కార్తె శుభసమయం ఉ.9.10.-9.45 రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వారఫలం

**మేషం :** సమీప బంధువులను కలుస్తారు. వ్యాపార లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి.

**వృషభం :** జీవితభాగస్వామి సహాయ సహకారాలు అందుకుంటారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం :** ముఖ్యమైన సమస్యలు పరిష్కారమవుతాయి. గృహ సంబంధిత ఖర్చులు అధికమవుతాయి.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. ప్రయాణాలలో పరిచయాలు ఏర్పడతాయి.

**సింహం :** ముఖ్యమైన వ్యవహారాలలో సొంత నిర్ణయాలకు ప్రాముఖ్యతనిస్తారు. శుభకాలం.

**కన్య :** విలువైన వస్తువుల పట్ల అప్రమత్తత వహించండి. అనుకూల ఫలితాలను సాధిస్తారు.

**తుల :** గతంలో చేజారిన అవకాశాలు మళ్లీ అందివస్తాయి. నూతన ప్రదేశాలను సందర్శిస్తారు.

**వృశ్చికం :** ఆరోగ్య సూత్రాలు క్రమపద్ధతిలో అమలు పరచాలని నిర్ణయించుకుంటారు. శుభకాలం.

**ధనుస్సు :** కొనుగోలు అమ్మకాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తారు.

**మకరం :** వినోద కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటారు. ఋణాలు వసూలు అవుతాయి.

**కుంభం :** గృహోపకరణ సామాగ్రిని సమకూర్చుకుంటారు. మానసిక ఒత్తిడి నుండి బయటపడతారు.

**మీనం :** బంధుమిత్రుల ప్రేమాభిమానాలతో ఇష్టాగోష్ఠి సాగిస్తారు. వాహనయోగ సూచన.

- శ్రీమతి ముంగర శివజ్యోతి, హైదరాబాద్

గత వారం ముఖ్యాంశాలు పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 359, పేజీలు : 12 వెల : 6.50


## మాల్దీవుల పార్లమెంటులో తన్నుకున్న ఎంపీలు

**మాలే, జనవరి 28:** మాల్దీవుల పార్లమెంటు రణరంగంగా మారింది. ఎంపీల తోపులాటలు ముష్టిఘాతాలతో అట్టుడికిపోయింది. మహ్మద్ ముయిజ్జు నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకున్న తీర్మానంపై ఓటింగ్ సమయంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఇందుకు సంబంధించిన విడియోలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొట్టాయి. మాల్దీవులకేబినెట్ నిర్ణయంపై ఓటింగ్‌నిర్వహించారు. ఈ క్రమంలో అధికార విపక్ష ఎంపిలు సభలో గందరగోళం సృష్టించారు. పోడియం పైకి వెళ్లిన కొందరు సభ్యులు స్పీకర్ కార్యకలాపాలను అడ్డుకున్నారు. మరికొందరు సభ్యులూ అక్కడకు చేరుకుని స్పీకర్‌తోపాటు అక్కడున్నవారితో వాగ్వాదానికి దిగారు.బెంచీలపైనుంచి దూసుకెళ్లారు. స్పీకర్‌ను తోసివేసే ప్రయత్నంచేసారు. తర్వాత ఎంపీలు ఒకరిపై ఒకరు ముష్టిఘాతాలు కురిపించుకున్నారు. ఇద్దరు ఎంపీలు కొందపడి దొర్లుతున్నట్లు విడియోలో కనిపించింది.




## ఆలయ ఆస్తుల పరిరక్షణకు
# ఎండోమెంట్స్ చట్టసవరణ
### గవర్నర్ ఆమోదం: డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



**విజయవాడ,జనవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాలయాల ఆస్తుల పరిరక్షణ కోసం ఎండోమెంట్స్ యాక్ట్‌కు సవరణ చేసేందుకు ఏపీ గవర్నర్ ఆమోదం తెలిపారు.దేవాదాయశాఖా మంత్రిత్వ శాఖ బాధ్యులు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు.దేవాదాయ చట్టం సెక్షన్ 83లో మార్పులు చేర్పులతో దేవాలయ ఆస్తుల పరిరక్షణ జరుగుతుందన్నారు.దేవాలయాల భూములు ఆక్రమణలను అడ్డుకోవడం కోసం రాష్ట్ర,జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలోనే సీసీఎల్ఏ, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన కమిటీలు ఉంటాయన్నారు. రాష్ట్రంలో 4.53 లక్షల ఎకరాల దేవాలయాల భూములు ఉన్నాయన్నారు. దేవాలయాల భూములంటే కొందరికి ఎండోమెంట్ పోరంబోక భూములు అన్న అభిప్రాయం ఉందన్నారు.దుర్గగుడిలో ఈవో, పాలకవర్గం నడుమ వివాదాలు ఉన్నయంటూ వస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు,అయితే పాలకవర్గం తన పరిధిని తెలుసుకోవాలన్నారు. వారి విధులు బాధ్యతలపై త్వరలోనే అవగాహన కల్పిస్తామన్నారు.రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి కీలక చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఆలయాల్లో అవినీతి,అక్రమాలను అదుపులో ఉంచేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి ప్రధాన ఆలయాల్లో అంతర్గత బదిలీలు ఉంటాయన్నారు.ప్రతి ఆలయంలో భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# గుండెపోటు మరణాలకు కళ్లెం

- 'స్టెమి' పేరిట వినూత్న కార్యక్రమం
- ఇప్పటికే రుయా ఆస్పత్రిలో అమలు
- వచ్చే జనవరికి రాష్ట్రమంతా విస్తరణ
- సెప్టెంబర్ 29 నుంచి కర్నూలు, గుంటూరు, విశాఖలో అమలు
- వివిధ ఆస్పత్రుల్లో రూ.120 కోట్లతో క్యాథ్‌ల్యాబ్‌లు: సిఎం జగన్

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిది:** గుండెపోటు సమస్యలు, మరణాలు పెరుగుతున్న క్రమంలో వాటి నివారణకు సీఎం వైఎస్. జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం కార్యచరణ ప్రణాళికను చేపట్టింది. ఎస్‌టీ ఎలివేషన్ మయో కార్డియల్ ఇన్‌ఫార్‌క్షన్(స్టెమి) పేరుతో ఈ ప్రణాళికను రాష్ట్రమంతటా అమలులోకి తీసుకుని వస్తారు.గ్రామీణ ప్రజలకు గోల్డెన్ అవర్(గుండెపోటు లక్షణాలు కన్పించే మొదటి 40 నిమిషాల్లో)లోపు చికిత్సను అందిస్తారు. ప్రస్తుతం తిరుపతిలో పైలెట్ ప్రాజెక్టు అమలవున్న స్టెమి అంతానికిజనవరి నాటికి రాష్ట్రమంతటి విస్తరిస్తారు.ఈ కార్యక్రమాన్ని విలేజీ క్లినిక్ స్థాయి నుంచి జీజీహెచ్‌లు, బోధనాస్పత్రి స్థాయి అమలు చేసేందుకు అన్ని చర్యలు వేగవంతంగా చేపట్టాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యారోగ్యశాఖ కీలక యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసారు.ఏపీ సమాచార,పౌరసంబంధాల శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ ఆస్పత్రులను ఆధునీకరణ సహా అనేక కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేయాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.రాష్ట్రంలో పెరుగుతున్న గుండె జబ్బులు, క్యాన్సర్‌పై ప్రత్యేక దృష్టిని పెట్టి కార్డియాలజీ, కార్డియోవాస్క్యులర్ సేవలను మరింత విస్తృతం చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.ప్రజలు గుండెపోటుకు గురైన పరిస్థితుల్లో తక్షణ సేవలు ఇంటికి సమీపంలోనే అందుబాటులో ఉండాలి. వారికి సత్వరవైద్య సేవలు అందాలి.వారిని ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడేందుకు వీలుగా మన ప్రభుత్వ ప్రణాళిక ఉండాలి.రాష్ట్రంలో సంభవిస్తున్న మరణాల్లో 32.4శాతం గుండె సంబంధిత వ్యాధుల కారణంగాన ఉంటున్నాయి. రాష్ట్రంలో వైద్యాధికారుల అంచనాలను అనుసరించి 38లక్షల మందికిపైగా హృద్రోగ బాధితులున్నారు.నాన్ కమ్యూనికబులహ్ డీసీజెస్(ఎన్‌సీడీ)లో గుండె జబ్బులదే అగ్రస్థానంగా ఉంది.ఈ క్రమంలో ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో పక్కా ప్రణాళిక ఎన్‌సీడీ అమలు చేయాలి.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా బీపీ, షుగర్,ఇతర ఎన్‌సీడీ వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై నిరంతర ఫాలో అఫ్ ఉంచుతున్నారు. ముఖ్యంగా గుండె జబ్బులు,క్యాన్సర్ వ్యాధులపై దృష్టిపెడతారు.సత్వరమే నాణ్యమైన చికిత్సను అందించడం ద్వారా మరణాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నారు.ఇక రాష్ట్రంలో ఇప్పటికే ఎస్‌టీ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్‌ఫార్‌క్షన్(స్టెమి) తిరుపతి రుయా ఆస్పత్రిలో దీనిని పైలెట్ ప్రాజెక్ట్‌గా వైద్య,ఆరోగ్య శాఖలో అమలులో పెట్టింది. రెండో దశ పైలెట్ ప్రాజెక్టు కర్నూలు, గుంటూరు, విశాఖపట్టణం కేంద్రంగా ప్రాజెక్టును అమలు చేస్తారు. మాసాంతం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తారు.ఈ లోగా 11 పాత బోధనాస్పత్రుల్లో కార్డియాలజీ,



కార్డియో వాసుక్కులర్(సీటీవీఎస్) విభాగాలను బలోపేతం చేస్తారు.ఈ విభాగాల్లో పనిచేసేందుకు 94 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. కార్డియాలజీ,క్యాథ్‌ల్యాబ్ సీటీవీఎస్ విభాగాల్లో వీరు పనిచేస్తారు,వివిధ ఆస్పత్రుల్లో రూ.120 కోట్లతో క్యాథ్‌ల్యాబ్‌లును సమకూర్చింది.విద్య,వైద్య వ్యవస్థల్లో ప్రజా ప్రయోజిత సంస్కరణలు తీసుకుని రావాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. అందులో భాగంగానే దేశంలోనే ఎక్కడా లేని రీతిలో వైద్యఆరోగ్యంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామన్నారు.ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా కార్యక్రమాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిటికి వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.చరిత్రలో ఎన్నడులేని రీతిలో రూ.వేలకోట్లు వ్యయం చేసి వైద్యరంగంలో అనుహ్యామార్పులు తీసుకుని వచ్చామన్నారు. వైద్యఆరోగ్యశాఖ వైద్యులనుంచి అన్ని స్థాయిల ఉద్యోగుల పోస్టులను దాదాపు 53వేల వరకు భర్తీ చేసామన్నారు.నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు.దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు.24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. ఇప్పుడు గుండె జబ్బులకు ప్రాథమిక చికిత్సను అందించనున్నామని సీఎం జగన్ స్పష్టం చేసారు.అత్యావసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు. అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నానన్నారు. అనుభవం. సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు.ఒక ముఖ్యమంత్రిగా తాను లక్ష్యాలను నిర్దేశిస్తానన్నారు వాటిని సీరియస్‌గా తీసుకుని ఆ లక్ష్యాలను అందుకునేందుకు యజ్ఞంలా అధికారులు పనిచేయాలన్నారు.శాఖాధిపతులు వారి కింద పనిచేస్తున్న సిబ్బంది లక్ష్యాలను సవాళ్ళుగా స్వీకరించాలన్నారు.

# రాజన్న వారసురాలు షర్మిలే!
### కాంగ్రెస్ టికెట్ కోసం క్యూలు
### డిసిసి అధ్యక్షుడు కామన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 28, ప్రభాతవార్త:** పేద బడుగుల ఆశాజ్యోతి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నిజమైన వారసురాలు వైఎస్ షర్మిల మాత్రమేనని అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు పేర్కొన్నారు. మండపేట ఏడిద రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కామన పాల్గొని మాట్లాడారు. రాజశేఖర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అంటే ప్రాణమన్నారు. ఆయన తుదిశ్వాస వరకూ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సైతం రాజన్నకు పెద్దపీట వేసిందన్నారు. రెండుసార్లు ప్రదేశ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ గానూ, రెండు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి గానూ అవకాశం కల్పించిందన్నారు. రాజశేఖర్ రెడ్డి ఫోటో పెట్టుకునే హక్కు కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఒక కొడుకుగా తండ్రి ఫోటో వాడుకోవచ్చేమో గానీ పార్టీ పరంగా మాత్రం ఆయన ఫోటో వాడే నైతిక హక్కు జగన్‌కు లేదన్నారు. రాజన్న నిజమైన వారసురాలు షర్మిల మాత్రమేనన్నారు. షర్మిలమ్మ వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందన్నారు.టికెట్‌లు కోసం ఆశావాహులు పోటెత్తుతున్నారన్నారు. అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ ఈ సారి కాంగ్రెస్ పార్టీ విజమ ఢంకా మ్రోగించడం ఖాయమన్నారు.ప్రధానమంత్రిగా రాహుల్‌గాంధీ,ముఖ్యమంత్రిగా షర్మిలాలు ప్రమాణ స్వీకారంచేసి తీరుతారన్నారు. రెట్టించిన ఉత్సాహంతో కాంగ్రెస్ శ్రేణులంతా కష్టించి పనిచేయాలని కామన పిలుపునిచ్చారు. మరోవైపు కొన్నిపార్టీల వారు షర్మిలపై అవాకులు చవాకులు పేలు తున్నారని,ఎటువంటి వారి తాటతీస్తామని హెచ్చరించారు.షర్మిలకు చిన్న అపకారంతలపెట్టినా కాంగ్రెస్ పార్టీఅంతాకలిసి బుద్ధిచెబుతుందని హెచ్చరించారు.

# అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ అపూర్వం
### రాజమండ్రిలో వీర శివాజీ విగ్రహం త్వరలో ఏర్పాటు
### భారీ హిందూ సంగమంలో ఎంపీ భరత్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 28, ప్రభాతవార్త:** హిందువుల వందల ఏళ్ళనాటి కోరిక అయిన అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట నిర్వహించడం, ఎంతో పవిత్రమైన.. అద్భుతమైన ఆ కార్యక్రమాన్ని వీక్షించే మహద్భాగ్యం కలగడం మన పూర్వజన్మ సుకృతం అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్‌విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. ఆదివారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భారీ హిందూ సంగమం నిర్వహించారు. అయోధ్యలో శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్టా మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి హిందూ జాగరణ సమితి ప్రతినిధి ఆలే శ్యాం కుమార్, కాకినాడ శ్రీ పీఠం నిర్వాహకులు పరిపూర్ణానంద స్వామి విచ్చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ భరత్ మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లు, ఉభయ తెలుగు రాష్ట్రాలకూ సాంస్కృతిక రాజధాని అయిన రాజమండ్రిలో ఇంత పెద్ద ఎత్తున హిందూ సంగమం నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట రోజున రాజమండ్రి నగరంలో అత్యంత భారీ ఎత్తున శోభాయాత్ర నిర్వహించామని, రాముని కళ్యాణం, రామ పట్టాభిషేకం ఎంతో వేడుకగా వేలాదిమంది భక్తుల సమక్షంలో నిర్వహించామని తెలిపారు. కొంతమంది చేసిన విజ్ఞప్తి మేరకు రాజమండ్రి నగరంలో నందం గనిరాజు జంక్షన్ వద్ద ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. గుర్రంపై కత్తి పట్టుకుని సవాల్ విసురుతున్నట్టు ఉండే వీర శివాజీ విగ్రహాన్ని సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేస్తానని ఎంపీ భరత్ ప్రకటించగానే కార్యక్రమానికి హాజరైన అశేష జనం ఛత్రపతి శివాజీ పేరుతో కొద్ది సెకన్ల పాటు నినాదాలివ్వడంతో ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో హిందూ జాగరణ సమితి గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కర్రి రామారెడ్డి, సమితి అధ్యక్షుడు దినేష్ వైష్ణవ్, ఉపాధ్యక్షుడు గుండెపూడి సురేష్, కోశాధికారి బండ్ల రామ శంకర్, ఓలేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల శంఖరావాన్ని పూరించిన
# ప్రధాన రాజకీయ పార్టీలు

- ప్రజల్లో ఆసక్తి, ఉత్కంఠ
- జగన్ ఒంటరిగా...
- చంద్రబాబు, పవన్ కలిసి, పురందేశ్వరి, షర్మిల విడివిడిగా
- ప్రజలను ఆకర్షించడానికి నానా తంటాలు పడుతున్న రాజకీయ పార్టీలు

**సచివాలయం, జనవరి 28, ప్రభాతవార్త:** ఎన్నికలకు సమయం దగ్గర పడే కొద్ది ప్రధాన రాజకీయ పార్టీల నాయకులతో పాటు ప్రజల్లో కూడా ఆసక్తితో పాటు ఉత్కంఠ రోజరోజుకు పెరిగిపోతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మార్చి లేదా ఏప్రిల్ నెలలో లోక్‌సభతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికల షెడ్యూలు ప్రకటనలు వెలువడే అవవకాశం ఉందని ఉహాగానాలు రావటంతో అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులు ఎవరికి వారు ఎత్తుకుపై ఎత్తులు వేస్తున్నారు. తమ పార్టీ అధికారంలో వస్తే రానున్న ఐదేళ్లల్లో రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తామనే ప్రచారంతో, ప్రజలను ఆకర్షించి వారి వైపుకు తిప్పుకోవడానికి రాజకీయ పార్టీల నాయకులు నానా తంటాలు పడుతున్నారు. రానున్న ఎన్నికల్లో అధికారం కోసం రాజకీయంగా ఒక పార్టీపై మరొక పార్టీ నాయకులు విమర్శలు చేసుకుంటున్నారు. అధికార వైఎస్సార్సీపీ సర్కారు మాత్రం వివిధ పథకాల కింద లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా దాదాపు రూ.2.50 లక్షల కోట్లకుపైగా నగదును బదిలీ చేయడం జరిగిందని, దీని ద్వారా అవినీతి, అక్రమాలను అరికట్టామని వెల్లడి స్తుంది. అప్పుడప్పుడూ నిధులు కొరత ఉన్నప్పటికి పేద, మధ్యతరగతి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల కింద ఇస్తున్న డబ్బును మాత్రం లబ్దిదారుల ఖాతాల్లోకి జాప్యం కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందంటున్నారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయానికి దోహదపడతాయని ఆ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. నాలుగున్నర ఎళ్లుగా ప్రభుత్వ పాలనపై దృష్టి సారించిన సీఎం జగన్ గత నెల, రెండు నెలల నుండి పార్టీ కార్యక్రమాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అందులో భాగంగానే దాదాపు 58 ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలలో పైగా కొత్త అభ్యర్థులను సమన్వయ కర్తలుగా నియమించడం జరిగింది. దీంతో రానున్న ఎన్నికల్లో టిక్కెట్ ఆశించి భంగపడుతున్న కొందరు ఎమ్మెల్యేలు, ఎంపీలు అసంతృప్తిగా, మరికొందరు పార్టీ మారే ఆలోచనలో ఉండగా, మరికొందరు ఎమ్మెల్యేలు మాత్రం వైఎస్సార్సీపీ అధినేత, సీఎం జగన్ తీసుకున్న నిర్ణయానికి, పార్టీ నిర్ణయానికి కట్టుబడి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయానికి కృషి చేస్తామంటున్నారు. సీఎం జగన్ కూడా ఎన్నికల శంఖరావాన్ని పూరించారు. ప్రతిపక్ష నాయకులు, తెలుగుదేశం అధినేత చంద్రబాబు మాత్రం వరుస పెట్టిసభలు, సమావేశాలు నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై, అధికార పార్టీ చేసిన తప్పులను ఎండ కడుతూ ప్రజల్లోకి వెళు తూన్నారు. ప్రదానంగా అమరావతిని అభివృద్ధి చేయకపోవడం, మూడు రాజధానులంటూ ఒక్క రాజధానిని కూడా నిర్మించలేదంటూ, రాష్ట్రంలో అభివృద్ధి లేదు, పరిశ్రమలు రాలేదు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రాలేదు, అవినీతి, అక్రమాలు అధికార వైసీపీ ప్రభుత్వంలో పెరిగిపోతున్నాయంటూ చంద్రబాబు ప్రజల్లోకి వెళుతున్నారు. అధికార వైసీపీని విమర్శించిన లేక ప్రశ్నించిన వారిపై కూడా అక్రమ కేసులు పెడుతున్నారంటూ సభల్లో చంద్రబాబు విమర్శిస్తున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాన్ కూడా అధికార పార్టీ చేసిన తప్పులపై నిప్పులు చెరుగుతున్నారు. తెలుగుదేశం, జనసేన కలిసి రానున్న ఎన్నికల్లో ఉమ్మడిగా పోటి చేయాలని నిర్ణయించుకున్నాయి. బిజేపి, కాంగ్రేస్‌తో పాటు వామపక్షాలు కూడా అధికార వైసీపీ ప్రభుత్వం పైన సీఎం జగన్ పైన కూడా విమర్శలు చేస్తునా న్నరు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ఒంటరిగా పోటికి వెళుతుంటే, తెలుగుదేశం, జనసేన ఇప్పటికే పొత్తులో ఉన్నాయి, వీటితో పాటు బిజేపి, వామపక్షాలు కూడా కలిసి పోటి చేసే అవకాశం ఉందంటున్నారు. షర్మిల రాకతో కాంగ్రేస్‌లో ఓట్ల శాతం పెరిగే అవకాశం ఉంటుందని, ఆ ఓట్లలో ఎక్కువ శాతం వైసీపీ నుంచి వచ్చే అవకాశం ఉంటుందంటున్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ అధినేత, సీఎం జగన్ ఒక్కరే ఒంటరిగా పోటి చేస్తుంటే, మిగిలిన పార్టీలన్ని కలిసి గాని విడివిడిగా గాని వైపిపి అధినేత సీఎం జగన్‌పై పోటి చేసే అవకాశం ఎక్కువగా ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# రాష్ట్రం మొత్తం మంగళగిరివైపు చూసేలా అభివృద్ధి చేస్తా

- ఐదేళ్లు పట్టించుకోని ప్రభుత్వం ఇపుడు పట్టాల పేరుతో హడావుడి
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్
- లోకేష్ సమక్షంలో వందలాది మంది పార్టీలో చేరిక

**అమరావతి, జనవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరిలో ఎక్కడా అధికార వైకాపా కన్పించటం లేదని, మరో 72 రోజుల తర్వాత రాష్ట్రమంతా మంగళగిరివైపు చూసేలా అభివృద్ధిచేసి చూపిస్తానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. ఆదివారం ఇక్కడ వైకాపాకు చెందిన పలువురు ప్రముఖులతోపాటు 500కు పైగా కుటుంబాలు లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈసందర్భంగా వీరందరికీ లోకేష్ తెదేపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం లోకేష్ మాట్లాడారు.. 2019లో అతి తక్కువ సమయం ఉండటం వల్ల మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకోలేక పోయానని చెప్పారు. అయితే 2019లో మంగళగిరిలో ఓడిపో యాక నాలో కసి పెరిగిందన్నారు. ఓడిపోయినా కూడ 29 సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మం గళగిరిలో అమలు చేస్తున్నానని అన్నారు. గత అయిదేళ్లలో



వైకాపా ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేద న్నారు. కనీసం ఒక్క ఇల్లు కూడ కట్టించలేద న్నారు. ఇన్ని రోజులు పట్టించుకోని వైకాపా నాయకులు ఇపుడు ఇళ్లపట్టాలిస్తామని హడావుడి చేస్తున్నారని లోకేష్ ధ్వజమెత్తారు. 72 రోజుల్లో రాబోయే ఎన్నికల తర్వాత మంగళగిరి తోపాటు రాష్ట్రమంతాపసుపు మయం కాబోతోందన్నారు. అధికారంలోకి వచ్చాక యావత్ రాష్ట్ర ప్రజానీకం మంగళగిరివైపుచూసేలా అభివృద్ధికార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏకష్టమొచ్చినా తానుకం టికిరెప్పలా చూసుకుంటానని లోకేష్ భరోసా నిచ్చారు. టిడిపిలో చేరిన వారిలో మంగళగిరి రూరల్ మండలం నవులూరుకు చెందిన మాజీ ఎంటిపిసి, వైకాపా నేత షేక్ హసన్‌తోపాటు 50 కుటుంబాలు, నవులూరుకు చెంది కాంగ్రెస్ నేత రుద్ర శ్రీనివాస్ రావుతోపాటు 10కుటుంబాలు చిర్రావూరుకు చెం దిన వైకాపా నేత ముక్కపాటి ఏసుప్రసాద్‌తోపాటు 60 కుటుంబాలు, మంగళగిరి 24వ వార్డుకు చెందిన వైకాపా నతే ఉజ్జురి నాగేంద్రంతోపాటు 60 కుటుంబాలు, దుగ్గిరాల మండలం చింతలపూడికి చెందిన మాజీ సర్పంచ్‌లు డోల శివగంట బాబు, రాయపూడి కోటేశ్వరరావుతోపాటు 10 కుటుంబాలు చేరాయి.

వార్త

చదువుకు క్రమశిక్షణ కూడా తోడైతే బంగారానికి తావి అబ్బినట్లుగా ఉంటుంది.

-సర్వేపల్లి రాధాకృష్ణన్

# ఉరి అమలుకు కాదేదీ అనర్హం!

ప్రపంచదేశాల్లో కొన్ని మరణశిక్ష అమలును నిలిపివేస్తే మరికొన్ని దేశాలు ఈ మరణశిక్షను యావజ్జీవ ఖైదుగా మార్చి దోషులకు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. అరబ్బుదేశాల్లో కొన్నిచోట్ల అయితే ఇప్పటికీ మరణశిక్షను మరింత క్రూరంగా అమలుచేస్తున్నారు. కొన్ని దేశాల్లో అయితే జనం మధ్యనే చనిపోయేంతవరకూ కొట్టిచంపడం జరుగుతున్నది. మరి కొన్ని ప్రాంతాల్లో మతఛాందసవాదంతో తమ దేవుడు చెప్పాడని చెపుతూ అత్యంత కిరాతకమైన మరణశిక్షలు అమలవుతూ వస్తున్నాయి. ప్రాణాంతకమైన ఇంజక్షన్‌లు ఇవ్వడంద్వారా మరణశిక్షను అమలుచేయడం ఒక విధానంగా ఇప్పటివరకూ కొన్ని అభివృద్ధిచెందిన దేశాలు అమలు చేసాయి. మరికొన్నిదేశాల్లో అయితే ఉరికొయ్యకు వేలాడదీసి శిక్షను అమలుచేసారు. భారత్‌లో కూడా ఇటీవలికాలంలో ఈ మరణశిక్ష కొందరు దోషులకుఅమలైంది. ఇప్పుడు కొత్తగా విషవాయువును పంపించడంద్వారా మరణ శిక్షను అమలుచేస్తోంది అగ్రరాజ్యం అమెరికా. ఒక హత్యకేసులో మరణశిక్షను ఎదుర్కొంటూ మూడు దశాబ్దాలుగా తప్పించుకుని తిరుగుతున్న ఒకదోషికి నత్రజని వాయువును పంపించడం ద్వారా ఊపిరి ఆడకుండాచేసి ప్రాణంతీయడం అనేది కొత్తగా వస్తున్నవిధానం. ముందు ముఖానికి మాస్క్‌నుతొడిగి ఆపై అతనికి నైట్రోజెన్ గ్యాస్‌ను పంపిస్తారు. క్రమంగా అచేతనావస్థలోకి వెళ్లి ఆతర్వాత కొద్దిసేపటికే ప్రాణం పోతుందని అధికారుల వాదన. కానీ ఈ హత్యకేసు నిందితునికి అమలుచేసిన శిక్ష సుమారు 22 నిమిషాలపాటు కొనసాగింది. 15నిమిషాలపాటు కాళ్లు చేతులు కొట్టుకోవడం కనిపించిందని కుటుంబసభ్యులు కూడా ఆరోపించారు. ఈ శిక్షావిధానాన్ని ఐక్యరాజ్యసమితి, ఇతర యూరోపియన్ దేశాలుసైతం ఖండించాయి. మానవహక్కుల సంఘాల నేతలు ఇది అత్యంతఘోరమైన పాశవిక చర్యఅని వాదించాయి. అసలు మరణశిక్షను అమలుచేయడమే ఘోరమని, చనిపోయేంతవరకూ జీవిత ఖైదు శిక్షవిధిస్తే ఆ దోషికి అదే నిజమైన అసలు శిక్ష అని ఈ సంఘాలు వాదిస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఉన్నతన్యాయస్థానాల్లో కూడా సుదీర్ఘకాలం వాదోపవాదనలు జరిగాయి. ఇదొక హర్రర్ సినిమా షూటింగ్‌లో కొనసాగించారని అలబామా కౌంటీజైలు అధికారులపై హక్కులసంఘాల నాయకులు మండిపడుతున్నారు. నైట్రోజెన్ హైపోక్సియా విధానం అత్యంత ప్రమాదకరమైనదని, ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరింపచేసి జీవితఖైదును అమలుచేయాలని ఘోషించాయి. శిక్ష అమలు ముందు వరకూ కూడా ఈదోషి తరపు న్యాయవాదులు తమతమ వాదనలు వినిపించినా న్యాయమూర్తి వినలేదు. ఆనాడు హత్యకేసులో బాధితులు అనుభవించిన నరకయాతనకంటే ఎక్కువేమీ కాదని అభిప్రాయపడ్డారు. నైట్రోజెన్ హైపోక్సియా అమలుచేయడంద్వారా శిక్షనుఅమలుచేయాలనే తీర్పుచెప్పడంతో ఈ శిక్షను వెనువెంటనే అమలుచేసారు. అమెరికాలో ఈ నైట్రోజెన్ గ్యాస్‌ద్వారా మరణ శిక్షపడిన మొట్టమొదటి వ్యక్తిగా కెన్నెత్ యూజిన్ స్మిత్ అనే దోషి నిలిచాడు. ఇప్పుడు ఈ విధానాన్నే అమెరికాలోని అలబామా, మిసిసిపీ, ఓక్లహోమా రాష్ట్రాలుఎంచుకున్నాయి. ఇకపై ఇంజక్షన్లను వాడటం కంటే నైట్రోజెన్ గ్యాస్ విడుదల ద్వారా మరణశిక్షను అమలుచేయడమే మంచిది, సులువైనదన్న నిర్ణయానికి వచ్చారు. 1988లో ఒక పాస్టర్ దంపతుల హత్యకేసులో దోషిగా తేలిన స్మిత్‌కు గతంలో ఇంజక్షన్ ఇచ్చి శిక్షను అమలుచేయాలనిచూసారు. అయితే రక్తనాళాలు చిక్కకపోవడంతో శిక్షా సమయం దాటిపోయి వాయిదాపడుతూ వచ్చింది. 2002నుంచి అలబామాలోని హోల్మన్ కరెక్షనల్ ఫెసిలిటీ సెంటర్‌లో ఉన్న స్మిత్‌కు ఈసారి నైట్రోజెన్ గ్యాస్‌సాయంతో శిక్షఅమలుచేసారు. వాస్తవానికి అమెరికాలోని 50రాష్ట్రాల్లో 27రాష్ట్రాలు ఈమరణ దండనను ఇప్పటివరకూ వివిధ పద్ధతుల్లో అమలుచేస్తున్నాయి. అలాగే అలబామాలో ఎక్కువ సంఖ్యలో ఉరిశిక్ష పడిన ఖైదీలున్నారు. మొత్తం 165 మంది ఉరిశిక్షపడిన ఖైదీలున్నారు. వీరందరికీ కూడా కోర్టులు నిర్దేశించిన గడువులోపు శిక్షను అమలుచేసేస్తున్నారు. 2018నుంచి లెథాల్ అనే విషపు ఇంజక్షన్ల ద్వారా దోషులను చంపేందుకు ప్రయత్నించారు. అదే నైట్రోజెన్ హైపోక్సియా అనే కొత్త పద్ధతి ఇప్పుడు వచ్చింది. ఈపద్ధతిలో మొట్టమొదటిశిక్ష అమలైన వ్యక్తి స్మిత్. ఈవ్యవస్థను ఇక అన్నిరాష్ట్రాలే కాదు దేశాలు కూడా అమలుచేసే ప్రమాదం కూడా లేకపోలేదు. సాధారణంగా అయితే బ్రిటిష్ వ్యవస్థలనుంచి ఉరికొయ్యకు బలమైనతాడుసాయంతో శిక్షపడిన వ్యక్తిని చనిపోయేంతవరకూ వేలాడదీయడం ద్వారా అమలుచేసేవారు. కొన్ని దేశాల్లో అయితే తుపాకులతో కాల్చి చంపడం అమలులో ఉంది. భారత్‌లో కొన్నేళ్ల ఈ ఉరిని అమలుచేయకపోయినా ఉగ్రవాదుల కేసుల్లోను, నిర్భయకేసులోను అమలు చేసారు. కఠిన చట్టాలున్న గల్ఫ్‌దేశాల్లో అయితే ఏకంగా జనంమధ్యనే అమలుచేసిన సందర్భాలు కూడా లేకపోలేదు. మొత్తంగాచూస్తే కొత్తగా నైట్రోజెన్ గ్యాస్‌నుపంపించి ఆక్సిజన్‌ను స్తంభింపచేయడంద్వారా మరణశిక్షను అమలుచేయడం మరింతక్రూరమైనదిగా చేస్తున్నవాదనలుబలంగా ఉన్నప్పటికీ అమెరికా పాలకులు మాత్రం ఈశిక్షా విధానమే సరైనదని సమర్థించుకుంటున్నారు. హత్యకేసులో దోషులకు ఇదే సరైనశిక్ష అనివారు పాల్పడిన నేరాల్లో బాధితులు ఎంత నరకయాతన అనుభవించారో దోషికి కూడా తెలియాల్సి ఉంటుందని, అందుకే ఈవిధానం మెరుగైనదన్న వాదనలు కూడాఉన్నాయి. మొత్తంగా చూస్తే ఇప్పుడు ఉరిశిక్షకు బదులుగా వచ్చిన విషతుల్య ఇంజక్షన్ స్థానంలో కొత్తగా వచ్చిన నైట్రోజెన్ గ్యాస్ పంపిణీద్వారా అమలుచేసే మరణదండనలు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తం అవుతాయనడంలో ఎలాంటి సందేహంలేదు.



ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.

సెనెకా



కోపం ఒక ఘనత అనుకొని, లాభం అనుకుని దానికి లొంగిపోయిన వారికి అందువల్ల కలిగే కీడు అనుభవించక తప్పదు.

తిరుక్కురళ్

# విస్తరిస్తున్న ఆహార భద్రతా సమస్య

**ఐక్యరాజ్యసమితి ప్రకారం మన దేశం ప్రపం చంలో 9వ అతిపెద్ద వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారు. ఇక్కడ మన అనేక ఆకలి కడుపులు నింపాలి. దీనితో పాటు ఆహార సమస్య ప్రపంచం అంతటిది కూడా. 'తనకుమాలిన ధర్మం'లా కాకుండా ఇక్కడి మన అవసరాలు తీర్చుకుంటూనే, ఆయాదేశాల్లో ఆకలిగొన్న మానవాళి అందరి కొరకు వివిధరూపాల్లో మనవంతు సహకారం అందించాలి. ఇం దుకు అవసరమైన సమస్త సత్వర చర్యలు సమర్థవంతంగా చేపట్టాలి. ప్రపంచమంతా పలు చోట్ల వివిధ ప్రస్తుత/ చారిత్రక కారణాలతో నెలకొన్న ఉద్రిక్తల రీత్యా అన్నిదేశాలు సమస్త సంకుచితాలకు అతీతంగా వారివారి ప్రజానీకం ఆహార ఇతర అత్యవసరాలు తీర్చడంలో పరస్పర సహకారంకై ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది.**

బి.లలితానంద ప్రసాద్

పర్యావరణం ప్రమాణాల పతనం ఇప్పటికే ప్రపంచ వ్యవసాయంపై ప్రభావం చూపించడం ప్రారంభించింది. మనదేశంపై ఇది మరింత ఎక్కువ. అందుకు అధిక జనం మాత్రమే కారణంకాదు. ప్రభుత్వ విధానాలు, నియంత్రణలు కూడా దీనికికారణం. ఇటు దేశీయంగా అటు అంతర్జాతీయంగానూ ఆహార అవసరాలరీత్యా దీనిపై దృష్టిపెట్టడం అవసరం. ఇందుకు మనదేశం పెద్ద ఆహార పదార్థాల ఎగుమతిదారు కావడం కూడా కారణం. కానీ ఇక్కడ రాజకీయాలు వీటికి ప్రతిబంధకంగా తయారవడం ఎంతైనా విచారకరం. మనదేశం డిసెంబర్ తొలి రోజుల్లో ఇక్కడి ధరల నియంత్రణ నిమిత్తం ఉల్లిపాయల ఎగుమతిపై వచ్చే మార్చి వరకు నిషేధం విధించింది. ఇవి అంతకు ముందు 18 నెలల నుండి అమలులో ఉన్న బియ్యం, గోధుమలు, చక్కెరపై నిషేధాలకు అదనంగా, మనదేశం ప్రపంచంలో అతి పెద్ద బియ్యం ఎగుమతిదారు. అలాగే చక్కెర, ఉల్లిపాయల ఎగుమతుల్లో రెండోస్థానం కలిగిఉంది. పైగా అతి పెద్ద గోధుమ ఉత్పత్తి దారు. వీటన్నింటిపై ఆంక్షలతో ప్రపంచం అంతా గగ్గోలు పెడుతుంది. వీటి పర్యవసానంగా అనేకదేశాల్లో ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగాయి. థాయిలాండ్లో బియ్యం 14% వియత్నాంలో 22% జులై నుండి అక్టోబర్ నాటికి పెరిగాయి. ఇవి ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారిప్రకారం జులై నుండి మన ఎగుమతి ఆంక్షలు అనంతరం మలేషియా, ఫిలిఫ్ఫైన్స్ ఈ ధరల పెరుగుదలను వారి సొంత ప్రమాణాల్లో గణించటం ప్రారంభించాయి. వాతావరణ మార్పులు తప్పని సరిగా మనదేశంలో ఆహారపదార్థాల ఉత్పత్తి, అందుబాటుపై అధికంగా ప్రభావం చూపుతాయి. మన కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ ఇటీవల అంచనాల ప్రకారం సరైన పద్ధతులు అనుసరించనందున వర్షాధార వరి ఉత్పాదనలో 2050 నాటికి 20 శాతం తగ్గిపోతుంది అంటున్నారు. వీటికి ప్రభుత్వ దేశీయ విధానాలు 'అగ్నికి ఆజ్యం పోసినట్లు ఉండటం' దారుణాతిదారుణం. ప్రస్తుతం ప్రభుత్వం దాదాపు రెండుడజన్ల వ్యవసాయ ఉత్పత్తులకు కనీస ధర నిర్ధారించింది. సేకరణకు గ్యారెంటీలని ఇచ్చింది. కొన్నింటికి రైతులకు ఎరువులు, విద్యుత్తు, రవాణాలో సబ్సిడీల రూపంలో రాయితీలు ఇస్తుంది. ఇవి రాయటానికి, చెప్పుకోవడానికి బాగుంటాయి. ఆచరణలో ముప్పిరి గొన్న లొసుగులు అసలు సమస్య. ఇవి ఆహార భద్రతకు సానుకూలంగా ఉన్నట్లు ఉంటాయి. కానీ ఇవి పెట్టబడులకు, ఆహార పంపిణీలకు అడ్డంకిగా కొందరు పరిగణిస్తున్నారు. పైగా ప్రభుత్వ కనీస ధరలు కారణంగా సప్లయి గిరాకీకి మించి ఉండొచ్చు. అదే వృధాకి దారి తీయొచ్చు. అంతర్జాతీయ మార్కెట్లో గిరాకీ అధికంగా ఉన్నప్పుడు ఈ ఎగుమతులపై ఆంక్షలతో దేశీయంగా కృత్రిమంగా ధరలు తగ్గవచ్చు. అదే సమయంలో ఆయా దేశాల్లో వీటి కొరత కారణంగా ఎదుర్కొంటారు. అది వారి దైనందిన జీవితంపై, జీనవ ప్రమాణంపై ఎంతగానో ప్రభావం చూపుతుంది. ఇది ఇలాఉండగా మన ప్రభుత్వం సొంత ఇన్వెస్టిగేషన్ ద్వారా కనుగొన్నది తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. మనం ఎటుపోతున్నామో! ఏమైపోతున్నాయో తెలియకుంది.



వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీల చట్రాలు, ఇవె వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారం నిర్దేశించేది, నియంత్రించేది కొనుగోలుదారులను, కమిషన్ ఎంజెంట్లను, ప్రైవేటు మార్కెట్లను వీరంతా ఏకమై లాలూచీలతో పోటీని పరిహరించి, యధేచ్ఛగా కష్టజీవుల చెమటను ఆబగా ఆస్వాధిస్తూ ఉంటారు. వీరి కక్కుర్తికి వారి నిండు జీవితాలు, కుటుంబాలు చిరకాలంగా బలవుతూనే ఉన్నాయి. ముగింపు ఎప్పటికో? ఎన్నటికో? ఓఈసిడి ఇటీవల రిపోర్ట్ ప్రకారం మన దేశంలో ఈ నియంత్రణ వ్యయం 2020- 2022 మధ్య మొత్తం వ్యవసాయ ఉత్పత్తులఆదాయంలో 15% ఈఅధ్యయన ప్రకారం దేశీయంగా ఉత్పత్తిదారులు సగటునపరోక్షంగా పన్నుల బాధితులు అవుతున్నారు. బడ్జెట్ ద్వారా వారుపొందేది ఏమాత్రం సరిపోవడంలేదు. వారు నిత్యం ఎదుర్కొనే సంక్లిష్ట మార్కెటు నియంత్రణల, వాణిజ్య విధానాల లోపభూయిష్ట పద్ధతుల కారణంగా వీరంతా దురవస్థలపాలు అవుతున్నారు. మన అస్తవ్యస్త వ్యవసాయ సంబంధిత మౌలిక సదుపాయల్లో చేయాల్సింది ఎంతోఉంది. అమెరికా అంతర్జాతీయ వాణిజ్య పాలన విభాగం ప్రకారం (యూఎస్ ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేషన్)మనదేశంలో ఈ మౌలిక సదుపాయల లోపం కారణంగా కొన్నిఉపఉత్పత్తులు పోస్ట్ హార్వెస్ట్ అనంతరం 40 శాతం వృధాఅవుతున్నాయి. ఎవరికీ చెందకుండా పోతున్నాయి. ఎంత దారుణం ?ఈ పాపంఎవరిది? ఈ ఘోరాలను సరిచేయని, చేయలేని పాలన ఎందుకు? ఎవరి కొరకు? దురదృష్టవశాత్తు ఆహార ధరల వ్యవస్థ రాజకీయాలతో ముడిపడి ఉంది. ఈ దిశగా తలపెట్టిన వ్యవసాయ చట్టాలు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు కాపాడతాయని ఉద్దేశంలో అన్నివైపులా తీవ్ర వ్యతిరేకతో ఉపసంహరించుకోక తప్పలేదు. పైగా అప్పుడు తెచ్చినవి అన్నికార్పొరేట్ రంగ శ్రేయస్సుకి అన్నది ప్రజలందరిలో ప్రబలంగా నాటుకపోయింది. దాన్ని తొలగించి కర్షక, కార్మిక ప్రయోజనాలు అన్నివిధాల పరిరక్షించే చట్టాలు తీసుకురావలసిన, సక్రమంగా అమలు పరచాల్సిన నైతిక బాధ్యత పాలకులపై ఎల్లప్పుడూ ఉంటుంది. అది గుర్తెరిగి పాటించడం వారి కనీస కర్తవ్యం. అయితే మనదేశంలోని పరస్పర అనుసంధిత సంక్లిష్ట విధాన ప్రక్రియ వీటికి ఎంత వరకు దోహదపడుతుందో వేచి చూడాలి. ఐక్యరాజ్యసమితి ప్రకారం మన దేశం ప్రపంచంలో 9వ అతిపెద్ద వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారు. ఇక్కడ మన అనేక ఆకలి కడుపులు నింపాలి. దీనితో పాటు ఆహార సమస్య ప్రపంచం అంతటిది కూడా. 'తనకుమాలిన ధర్మం'లా కాకుండా ఇక్కడి మన అవసరాలు తీర్చుకుంటూనే, ఆయా దేశాల్లో ఆకలిగొన్న మానవాళి అందరి కొరకు వివిధ రూపాల్లో మనవంతు సహకారం అందించాలి. ఇందుకు అవసరమైన సమస్త సత్వర చర్యలు సమర్థవంతంగా చేపట్టాలి. ప్రపంచమంతా పలు చోట్ల వివిధ ప్రస్తుత/ చారిత్రక కారణాలతో నెలకొన్న ఉద్రిక్తల రీత్యా అన్నిదేశాలు సమస్త సంకుచితాలకు అతీతంగా వారివారి ప్రజానీకం ఆహార ఇతర అత్యవసరాలు తీర్చడంలో పరస్పర సహకారంకై ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది. అప్పుడే వారి పాలన సామర్థ్యం నైతికత వెల్లడి అవుతుంది. అదే అన్నింటికి గీటురాయి కాలగలదు. విశ్వవ్యాప్తంగా ఆకలితో అలమటించే వారి కడుపు నింపలేని ప్రభుత్వాలు ఉన్నా లేకున్నా ఒకటే అనుకునే నైరాశ్యానికి గురి కాకుండా చూడాలి. కార్యోన్ముఖులై ఇప్పటి నుండి అయినా అందుకోసం విశ్వమంతా ఆశగా ఎదురు చూస్తోంది. వారిని నిరాశపర్చడం ఆత్మద్రోహం పరద్రోహం కూడా.

# స్మార్ట్‌ఫోన్‌లు విద్యార్థులకు వరమా!శాపమా?

మోటె చిరంజీవి

ఇటీవలి కాలంలో ప్రపంచంలో మొబైల్‌ఫోన్లు బాగా వృద్ధి చెందాయి. ప్రజలంతా మొబైల్ ద్వారా సంప్రదింపులుజరుపుకుంటున్నారు. వేర్వేరు చోట్ల నివాసం ఉండే ప్రజలుకేవలం మొబైల్ ఫోన్ ద్వారా సంభాషించుకోవడానికి బాగా అలవాటు పడ్డారు. మొబైల్ ఫోన్లు వ్యక్తుల జీవితాలపై ఎక్కువ ప్రభావం చూపుతాయని అర్థం అవుతుంది. అయితే మొబైల్ వలన ప్రజలకు లాభాలు ఉన్నట్టే, నష్టాలుకూడా ఉంటాయి. సుదూరప్రాంతాలలో నివసించే స్నేహితులతో, బంధువులతో వెనువెంటనే సంభాషణలు చేయవచ్చును. వీడియో కాలింగ్ ద్వారా కూడా ఒకరినొకరు చూసుకుంటూ సంభాషించుకోవచ్చును. ఈ విధంగా స్మార్ట్‌ఫోన్ ప్రజలమధ్య కమ్యూనికేషన్‌కు బాగా ఉపయోగపడుతుంది. వ్యాపారస్తులకు కూడా స్మార్ట్‌ఫోన్ చాలా ఉపయోగం. ఇంటర్నెట్ ద్వారా అనేక విషయాలను స్మార్ట్‌ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చును. పాటలు వినవచ్చు. వీడియోలు చూడవచ్చు. వివిధ అప్లికేషన్స్ ద్వారా కొన్ని కంప్యూటర్‌లో చేయగలిగే పనులు కూడా స్మార్ట్‌ఫోన్ ద్వారా చేసుకోవచ్చును. మొబైల్స్ మన జీవితంలో భాగమైపోతున్నాయి. స్మార్ట్‌ఫోన్ ప్రయోజనకారిగా ఉంటూ, మనకు నష్టం కూడా చేస్తుంది. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ నుండి వచ్చే రేడియేషన్ వ్యక్తి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని వైద్యులుసూచిస్తారు. పిల్లలకు స్మార్ట్‌ఫోన్ అలవాటుగా మారుతూ, వారిని భౌతిక ఆటలకు దూరం చేయడంలో స్మార్ట్‌ఫోన్ ప్రభావం చూపుతుంది. అంతేకాదు కొందరికి స్మార్ట్‌ఫోన్ వ్యసనంగా మారుతుంది. కొందరు ఆటలుఆడుతూ స్మార్ట్‌ఫోనుతోనే ఎక్కువగా కాలం గడిపేస్తూ ఉంటారు. కొందరు ఏదో వీడియోలు చూస్తూ స్మార్ట్‌ఫోనుతోనే సన్నిహితంగా ఉంటారు. ఏదో ఒకఅంశం స్మార్ట్‌ఫోను వ్యక్తిని ఆకర్షిస్తూ అతనిని భౌతిక సమాజం నుండి దూరంచేయడంలో స్మార్ట్‌ఫోన్ కీలక పాత్ర పోషిస్తుంది. స్మార్ట్‌ఫోన్ వాడకం పెరిగాకా కుటుంబ జీవనంలో కూడా వ్యత్యాసాలు వస్తున్నాయని అంటారు. ఉపయోగించుకుంటే స్మార్ట్‌ఫోన్ ద్వారా అనేక విద్యా విషయాలను తెలుసుకోవచ్చు. అలాగే అనవసర విషయాలవైపు కూడా ఆకర్షితులయ్యే అవకాశం స్మార్ట్‌ఫోన్ వలన అధికంగా ఉంటుంది. ఇంకా స్మార్ట్‌ఫోన్ మోసాలు కూడా పెరుగుతూ, డబ్బులు పోగొట్టుకునేవారు కూడా మనకు వార్తాసమాచారంలో కనబడుతూ ఉంటారు. ఏదైనా ఒక వస్తువుని ఎంతవరకు అవసరమో



అంతవరకు మాత్రమే ఉపయోగిస్తే, ఆ వస్తువు అతనికి ఉపకారిగా మారుతుంది. అదే వస్తువుతో ఎక్కువసేపు గడిపితే, ఆ వస్తువు అతనికి లాభంకన్నా నష్టం ఎక్కువచేస్తుంది. ఈ విధంగా ఆలోచన చేసినప్పుడు స్మార్ట్‌ఫోన్ ముందుగా నష్టపరిచేది, వ్యక్తిని ఒంటరిని చేయడమే. అప్పట్లో పిల్లలు అన్నం తినడానికి, పేచి పెడుతుంటే, చందమామను చూపిస్తూ, వారికి కథలు చెబుతూ అన్నం తినిపించేవారు. కానీ ఈస్మార్ట్ కాలంలో ఉన్న అమ్మలు పిల్లలకు స్మార్ట్‌ఫోనులో వీడియోలు పెడుతూ అన్నం తినిపిస్తున్నారు. దీని వలన రేడియేషన్ కలిగిన ఫోన్ చిన్ననాటి నుండే పిల్లలతో మమేకం అవుతుంది. రేడియేషన్ ఎంత హానికరమో? వైద్యులు చెబుతూనే ఉంటారు. కానీ కొందరు చేసే ఈ పనులు వలన పిల్లలకు చిన్ననాటి నుండే స్మార్ట్‌ఫోన్ అంటే ఆసక్తి పెరుగుతుంది. చదువుకునే వయస్సులో టీచర్ ద్వారా చెప్పబడే పాఠాలు వినడం వలన విద్యార్థికి ఊహాశక్తి పెరుగుతుంది. కానీ స్మార్ట్‌ఫోన్ ద్వారా తెలుసుకోవడం వలన ప్రయోజనంకన్నా ఫోన్‌పై ఆధారపడడానికి అలవాటుపడే అవకాశం ఎక్కువ అంటారు. మొబైల్ ఫోన్‌లు రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్‌ను విడుదల చేస్తాయి. ఇది వాటిని కవరేజిని అందించే సెల్ టవర్‌లకు కలుపుతుంది. స్మార్ట్‌ఫోన్‌లు విడుదలచేసే సిగ్నల్‌ను ఎలక్ట్రోమాగ్నెటిక్ రేడియేషన్ లేదా ఈఎంఎఫ్ అంటారు. ఈ విద్యుదయస్కాంత వికిరణం ఇతర రకాల రేడియేషన్‌లను కవర్ చేస్తుంది. అవి మొబైల్ ఫోన్‌లను ఉపయోగించినప్పుడు ఉప ఉత్పత్తులుగా విడుదలయ్యే వేడి, మైక్రోవేవ్‌లు వంటివి. మన మొబైల్ ఫోన్‌లను మన చెవులకు దగ్గరగా ఉంచినప్పుడు రేడియో తరంగాలు నేరుగా మన మెదడులోకి ప్రవేశిస్తాయి. ఇది మన మొత్తం ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతుంది. డబ్ల్యూహెచ్ఓ ప్రకారం మొబైల్ ఫోన్ వినియోగానికి కేన్సర్ ప్రమాదానికి మధ్య బలమైన సంబంధం ఉంది. పిల్లలు వారి శరీరాలు ఇంకా అభివృద్ధి చెందుతున్నందున మొబైల్ ఫోన్‌ల చెడు ప్రభావాలకు చాలా హాని కలిగి ఉంటారు. అంతేకాకుండా మొబైల్ ఫోన్‌లను తమ చేతుల్లో, జేబుల్లో లేదా బ్యాగ్‌లలో తీసుకెళ్లడం వలన ఈఎంఎఫ్‌కు ఎక్కువ బహిర్గతం అవుతుంది. పిల్లలు నిద్రపోతున్నప్పుడు వారిఫోన్‌లను వారి తలలకు దగ్గరగా ఉంచడం వలన ఈ బహిర్గతం కొనసాగుతుంది. అందుకే అవసరానికి మించి మొబైల్‌ను వాడకూడదు. మంచి కోసం మాత్రమే మొబైల్‌ను వాడాలి తప్ప చెడును ప్రోత్సహించే విధంగా చూసుకునేలా మొబైల్ వాడకం ఉండకూడదు. ఆ దిశగా తల్లిదండ్రులు కానీ, ఉపాధ్యాయులు కానీ ప్రయత్నం చేయాలి.

# కొత్త పాలనలో సమస్యలు పరిష్కారమయ్యేనా?

డాక్టర్ ఏరుకొండ నరసింహుడు

కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ అనంతరం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ఒక సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతుండటం చాలా సంతోషదాయకమైన విషయం. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల పాత్ర చారిత్రాత్మకమైనది. తమది ఎంప్లాయ్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ అంటే, సమస్యలన్ని పరిష్కారమవుతాయని, తమ కుటుంబాల్లో సుఖ శాంతులు వెల్లివిరిస్తాయిన ఎగిరి గంతేసారు. వచ్చి రాగానే 2015లో సంఘాలు అడిగిన దాని కంటే, పి.ఆర్.సి1% ఎక్కువగా అని 43 శాతం ఇస్తే మనకు ఢోకా లేదనుకున్నారు. ఉద్యమంలో పాల్గొన్నందుకు తెలంగాణ ఇంక్రిమెంట్ ఇస్తే ఆనందడోలికల్లో తేలియాడుతూ పాలాభిషేకాలు ప్రారంభించారు. 2018లో గడువుకంటే ముందే ముగ్గురు సభ్యులతో పి.ఆర్.సి.కమిషన్ వేసి జూన్ 2న ఐ.ఆర్.ఆగస్టు 15న ఫిట్‌మెంట్ అంటే ఇంత ఫ్రెండ్లీ ప్రభుత్వం ప్రపంచంలోఎక్కడైనా ఉందా? అని ముచ్చట పడ్డారు. 2018 అసెంబ్లీ రద్దుకు ముందు రోజున సెక్రటేరియట్‌లో ఉద్యోగ సంఘాల నాయకులంతా ప్రభుత్వం నుండి పిలుపు వస్తుందని, పి.ఆర్.సి. ఇస్తారని ఉత్కంఠతో కండ్లు కాయాలు కాసేటట్టు ఎదిరి చూస్తే మొండి చేయి చూపి ఎన్నికలకు వెళ్లినపుడు సోషల్ మీడియాలో ఎన్నడు లేనంత విమర్శలను, తిట్ల దండకాన్ని సంఘాల నాయకులు ఎదుర్కొన్నా ఫ్రెండ్లీ గవర్నమెంట్‌ను పల్లెత్తుమాటనలేదు. 2018లో ప్రభుత్వ రద్దుకు ముందు జరిగిన ఓ అంతర్గత సమావేశంలో ఓ ప్రజా ప్రతినిధి 'పి.ఆర్.సి ఇవ్వాల్సిన పనిలేదని, వాళ్ల ఓట్లనుకొంటే సరిపోతుందని' సెలవివ్వడంతో అప్పటి ప్రభుత్వం పండుగలప్పుడు, జన్మదినాలప్పుడు అంటూ ఫాయిదాలేనివాయిదాల మీద వాయిదాలు వేసి సంవత్సరాల తరబడి జరుపుతున్నప్పుడు అసలు కథ అర్థమై ఫ్రెండ్లీ ప్రభుత్వాన్ని అన్‌ఫ్రెండ్ చేయడం ప్రారంభించారు. పెరిగిన ధరలను చెప్పకుండా ప్రపంచంలో ఎక్కడా లేని జీతాలిస్తున్నామని గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఉద్యోగులను ఒక వ్యూహం ప్రకారం బదునాం చేస్తూ ప్రజల్లో పలుచన చేసారు. 2023లో ఎన్నికలకు వెళ్లేప్పుడు ఉద్యోగ సంఘాలతో ఏమాత్రం సంబంధం లేకుండా పి.ఆర్.సి కమిటీని నియమించడానికి స్వాగతించినా, 5శాతం ఐ.ఆర్.ఇవ్వడం, పెండింగ్ డి.ఏలు ఇవ్వకపోవడం ఉద్యోగులను మాత్రం సంతృప్తి పరుచలేదు. ఒకే ఒక్కసారి సంఘాలతో ముఖ్యమంత్రి సమావేశం తప్ప మళ్లీ సమావేశమైందీ లేదు, సమస్యలను పరిష్కరించిందలేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో 10ఏళ్లయినా జాయింట్ స్టాఫ్‌కౌన్సిల్ ఏర్పడకపోవడం ఎంత దురదృష్టకరం! కాంట్రీబ్యూటరీ పెన్షన్ (సి.పి.ఎష్ లాంటి అతి పెద్ద సమస్యపై అసెంబ్లీలో చెప్పుడు తప్ప పరిష్కారానికి నోచుకోలేదు. ఔట్‌సోర్సింగ్ వాళ్లు, ఏ పర్మినెంట్ కూడా నోచుకోకుండానే వందలమంది పార్ట్ టైమ్ స్వీపర్లు చనిపోయారు. దాయాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుసరించిన పద్ధతులు, ప్రయత్నం లేకపోవడం వల్ల పర్యవేక్షక పోస్టులైన ఎం.ఇ.ఓ.డిప్యూటీ ఇ.ఓపోస్టులకు ప్రమోషన్లు లేక ఇలాంటి సంస్థల్లో 95 శాతం పోస్టులు ఖాళీ. కొత్త జిల్లాలు ఏర్పరిచి కొత్త డి.ఇ.ఓ పోస్టులు, అన్ని కార్యాలయాల్లో క్లారికల్ పోస్టులు ఇవ్వడం మరువడంతో విపరీతమైన పనిభారం పెరిగింది. తెలంగాణ రాష్ట్రంఏర్పడితే 371డి ఆర్టికల్ రద్దు/మోడిఫై చేయబడి చాలా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోస్టులు మాత్రమే ఉంటాయని, ముఖ్యంగా ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారమై ప్రమోషన్లు వస్తాయని అందరూ భావించినా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏది కాలేదు. పరిష్కరించడానికి రాష్ట్రపతి నుండి ఉత్తర్వులు తెచ్చినా హైకోర్టులో మళ్లీ కేసులు మూలకు పడి ముప్పై ఏళ్లు అయినా కథమొదటికి వచ్చింది. ఈ సమస్యపరిష్కారం కాకుండా పాఠశాల విద్యాసంస్థ గాడిన పడదని తెలిసినా, పరిష్కారానికి గల అడ్డంకులేమిటి, మార్గాలేమిటి అని గతప్రభుత్వం చర్చించలేదు. స్వయంగా రాష్ట్రముఖ్యమంత్రి ప్రపంచ తెలుగు మహా సభల సందర్భంగా హామీ ఇచ్చిన భాష పండిట్ల అప్‌గ్రేడేషన్, ప్రమోషన్ల సమస్యలపరిష్కారంకాలేదు. ఈ సమస్యతో ముడిపడి ఉన్న ఎస్.జి.టిలకు 10వేల పైచిలుకు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులు ఇస్తామని ప్రకటించి ఏండ్లు గడిచినా కార్యరూపం దాల్చలేదు. పాఠశాల విద్యలో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్న డి.ఎస్.సి. పెట్టరు. ప్రతినెల నెల ఇచ్చే ప్రమోషన్లను పది సంవత్సరాల్లో రెండుసార్లు, బదిలీలు మూడుసార్లు చేపట్టినా రిలీవ్ చేయకుండా అనేక ఇబ్బందులు. 2023 ఉపాధ్యా బదిలీలు, కొత్తగా టెట్ సమస్య వచ్చిపడిప్రమోషన్లు ప్రహసనంగాసాగి మధ్యలోనే ఆగిపోయాయి. అన్నింటికి యుద్ధాలు చేయాల్సిందే! జూన్‌లో పాఠశాలలు ప్రారంభమైతే సెప్టెంబర్ వరకు వర్క్ అడ్జెస్ట్‌మెంట్ చెయ్యరు, విద్యావాలేంటర్లను ఇవ్వరు. మరి పాఠశాలల మీద ప్రజలకెట్లా విశ్వాసం పెరుగుతుంది? గురుకులాలు, మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయల సమస్యలు వినే నాథుడేలేదు. 398తో అపాయింట్ అయిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ ఇస్తామని ప్రకటించి ప్రభుత్వం మాటతప్పింది. ఓ డి.ఎస్.సి వారికి అపాయింట్‌మెంట్ నీళ్ల మూటే అయింది. 2007నాటి 2లక్షల మెడికల్ రీయింబర్స్‌మెంట్ సీలింగ్‌ను ఎత్తివేయరు. సవరించరు. ఎన్నికలప్పుడు క్యాష్‌లెస్ కార్పొరేట్ హెల్త్ స్కీమ్ బయటకువస్తుంది అయిపోగానే మూలకు పడుతుంది. 2016 వేసవిమధ్యాహ్న భోజన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు 24 సంపాదిత సెలవులు మంజూరు చేయలేదు. అప్పటి సి.ఎస్ నాయకత్వంలోని ఓ.ఐ.ఏ.ఎస్ అధికారుల బృందం కుట్రపూరితంగా స్థానికతను మరిచి సీనియారిటీ ప్రాతిపదికన రాత్రికి రాత్రే మెడమీద కత్తిపెట్టి ఉద్యోగులను, ఉపాధ్యాయులను చెట్టు కొకరు పుట్టకొకరిని చేసి కుటుంబాలను చిన్నాభిన్నగా మార్చిన 317జి.ఓను అమలు చేసి ప్రభుత్వ ఉపాధ్యాయ వర్గంలో తీవ్రవ్యతిరేకతను మూట గట్టుకున్నది. ఈ జివో అమలు వల్ల దూరపు జిల్లాలకు వెళ్లిన వాళ్లు సంతృప్తిగా లేరు. స్వంత జిల్లాకు వచ్చిన వాళ్లు తీవ్ర అసంతృప్తితోనే ఉన్నారు. ప్రస్తుతం ఎన్నికైనా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 5వతేదీలోగా జీతభత్యాలు చెల్లిస్తామని, సి.పి.ఎస్ రద్దుకు, 317బాధితుల సమస్య పరిష్కారానికి రోడ్డుమ్యాప్ ప్రకటించి, పెండింగ్ బిల్లుల చెల్లింపుకు, పెండింగ్ సమస్యల అధ్యయనానికి సానుకూల వైఖరి తీసుకుంటుందని, అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను తీరుస్తుందని అందరూ ఆశిస్తున్నారు.

# ప్రజావాక్కు



## ఆలోచించి ఓటు వేయండి

**ఓటు** ప్రజల భవిష్యత్తు మార్పు చేసేలా ఉండాలి. ప్రతి ఓటరు ఆలోచన చేయాలి. మన నాయకులు సేవచేసే నాయకుల వ్యాపారవేత్తలు బాగా గమనించి ఓటు వేయాలి. వారు ఐదు సంవత్సరాలు ఎలా పరిపాలన చేశారు. క్షుణ్ణంగా ఆలోచన చేయాలి. మన రాష్ట్రానికి రాజధాని ఉందా? ప్రాజెక్టులు కడుతున్నారా? రోడ్లు వేస్తున్నారా? సాగునీరు తాగునీరు మీద శ్రద్ధ వహిస్తున్నారా? పెట్రోల్ డీజిల్ కరెంటు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా? భూకబ్జాదారులు అణిగిపోయారా? స్త్రీలకు పూర్తి భద్రత ఉందా? మంచి విద్యా, మంచి ఆరోగ్యం ఉందా? పోలీసు వ్యవస్థ ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉన్నారా లేదా లంచగొండితనం ఉందా లేదా ఇలా ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా ఆలోచనచేసి ఓటువేయాలి. మనకు కావాల్సింది సేవ చేసే నాయకులు మాత్రమే వ్యాపారవేత్తలు కాదు.

-కొండమూరి సుబ్బరాయుడు, కడప

## అవగాహన కల్పించాలి

**వస్తుసేవలను** వినియోగించేవినియోగదారుల హక్కులను కాపాడటానికి ఏమైనా నకిలీవస్తువుల వల్లప్రజలు నష్టపోయినప్పుడు వారు ఫిర్యాదుచేయడానికి కేంద్ర వినియోగదారుల వ్యవహారాలశాఖ పత్రిక టీవీ వంటి ప్రసారమాధ్యమాల ద్వారా ప్రచారాన్ని నిర్వహించేది. కానీ ఇటువంటి ప్రచార కార్యక్రమాలు ప్రస్తుతం ఎలాంటిప్రసార మాధ్యమాల్లో కనిపించడంలేదు. ప్రజలు కొనుగోలు చేసిన వస్తువుల్లో ఏమైనా లోపాలున్నా వాటిలోనాణ్యత ప్రమాణాలు సరిగా లేక పోయినా వాటిని విక్రయించిన వారిపై ఫిర్యాదు చేసి నష్ట పరిహారాన్ని పొందడానికి వినియోగదారుల కమిషన్ అనేది ఒకటుందని చాలామంది ప్రజలకు తెలీదు. కావున వినియోగదారులకు అవగాహన కల్పించాలి.

- ఎన్.రాజు, నల్గొండ

## సిలబస్ మార్చాలి

**నేటి సిలబస్** వాస్తవానికి చాలాదూరంగా ఉంది. సిలబస్ అంతా సైన్సుపై పాఠాలుండాలి. మానవతా విలువలు, మోరల్ స్టోరీస్, కంప్యూటర్ సైన్సు, వ్యాధులు వాని నివారణ, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవగాహన, నీతిబోధించే కథలు అన్ని మతాలకు సంబంధించిన నీతి కథలు ఉండాలి.

-బి. సుబ్రహ్మణ్యం, విశాఖపట్నం

## తెలుగు వారికి పద్మ పురస్కారాలు

**గణతంత్ర** దినోత్సవం సందర్భంగా ఈ యేడాది కేంద్రం ప్రకటించిన పద్మ పురస్కారాలకు తెలుగు రాష్ట్రాల నుంచి 8 మంది ఎంపికయ్యారు. ప్రజా వ్యవహారాల్లో విశేష కృషి చేసినందుకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కళా రంగంలో విశిష్ట సేవలందించినందుకు చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారాలు లభించాయి. దేశంలోనే ఏకైక సంస్కృత కథా కళాకారునిగా ప్రసిద్ధి చెందిన ఉమామహేశ్వరి, కవి రచయిత కూరెళ్ల విఠలాచార్య, భగవద్గీతను బంజారా భాషలోకి అనువాదం చేసిన భాషా ప్రేమికుడు కేతావత్ సోమ్లాల్, చిందుయక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య, శిల్పకళాకారుడు వేణు ఆనందాచారి, వారసత్వంగా వచ్చిన కళను వదలకుండా వ్యాప్తి చేస్తున్న బుర్రవీణ వాయిద్య కారుడు దాసరి కొండప్పలకుపద్మశ్రీ పురస్కారాలుదక్కాయి. కళలనుభావితరాలకు అందిస్తున్న కళాకారులకు పురస్కారాలు దక్కడం అభినందనీయం.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఉచితంగా వైద్యసేవలు అందించాలి

**కార్డులు,** ఆధార్‌లతో పనిలేకుండా ప్రతిపౌరునికి ఉచిత మందులు, ఉచిత వైద్యం అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. భారతావనిలో ఉండే ప్రతి వ్యక్తి ఈ దేశ పౌరుడు. ఆధార్‌లు, గుర్తింపు కార్డులు పోవచ్చు. అవన్నీ దగ్గర ఉంచుకుని తిరుగుతారా? అలాగే ప్రతి పౌరునికి ఓటు హక్కు కలిగించాలి. ఓటు వేసే వ్యక్తి ముఖం, వేలిముద్రలు స్వీకరించి, వాటి ఆధారంగా రెండోసారి ఓటు వేసే పరిస్థితి ఉండదు. అలాగే ధనవంతులు ప్రభుత్వ పథకాలను వదులుకోవాలి. అలా చేసినట్లయితే పేదవారికి పెద్ద సహాయం చేసినట్లు అవుతుంది.

–వి.కె. అర్చన, విశాఖపట్నం

## భారత ప్రయాణం ఎటువైపు!

**మొన్న** పార్లమెంట్‌లో పాస్‌అయిన బిల్లు అనుమానాలకు దారి తీస్తున్నాయి. కేంద్ర ఎన్నికల కమిషన్ ఒక స్వతంత్ర సంస్థ అని మనకు తెలుసు. మరి ఆస్వతంత్రతను దెబ్బతీయడానికి ఇందులో ప్రభుత్వంజోక్యం చేసుకుంటుంది. ఇది ఎంతమాత్రం ప్రజాస్వామ్యానికి శోభనివ్వదు. అంతేకాదు ప్రభుత్వాన్ని విమర్శిస్తే దేశ ద్రోహం కేసులు పెడుతున్నా పాడుకాలంలో ఉన్నాం. మరి అంతేకాదు నిజంగా ఇప్పుడు భారతదేశం విభిన్నత, రాజ్యాంగంలో పేర్కొన్న ఆశయాలను కాపాడుకోవాలి. అందుకోసం భారతీయులంతా ఒక్కటి కావాలి.

-భారత అవినాష్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

## సందేశాత్మకంగా సాగిన నాటిక ప్రదర్శనలు

గుంటూరు కల్చరల్, జనవరి 28,ప్రభాతవార్త : గుంటూరు కళాపరిషత్ 26వ వార్షికోత్సవ వేడుకలు విజ్ఞానమందిరంలో వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రదరి ్శస్తున్న నాటికలు అందర్ని ఆకట్టుకుంటున్నాయి. రెండో రోజు కార్యక్రమాలను డాక్టర్ కారుమూరి శ్రీనివాసరెడ్డి ప్రారం భించారు. వల్లూరు తాండవకృష్ణ చెరుకూరి సాంబశి వరావు, నాయుడు గోపి, షేక్ సైదా, పోపూరి శివరామకృష్ణ తదిత రులు సభలో పాల్గొన్నారు. అనంతరం రాత, బంధం, మాజీ యువకులు నాటికల ప్రదర్శన జరిగింది.



# గుంటూరు వార్త



# రాజకీయాల నుంచి తప్పుకుంటున్నా: 'గల్లా'



**తాను రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్టు గుంటూరుఎంపి గల్లా జయదేవ్ అన్నారు. 2024 ఎన్నికల్లో తాను పోటీ చేయకూడదని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనను లక్ష్యంగా చేస్తున్న ఈ తరుణంలో మౌనంగా ఉండలేక ఈ నిర్ణయం తీసుకోవటం జరిగిందని జయదేవ్ వెల్లడించారు. అయితే తాజాగా తీసుకున్న ఈనిర్ణయం తాత్కాలికమే అని తేల్చిచెప్పారు.**

పూర్తి వివరాలు మెయిన్‌లో



జయదేవ్‌తో లోకేష్ ఆలింగనం

### ఆయన కోసం .. టిడిపి తలుపులు ఎపుడూ తెరిచే ఉంటాయి: లోకేష్



## జై హనుమాన్..

### పిడుగురాళ్లలో ఘనంగా ఆంజనేయస్వామి తిరునాళ్ల

పిడుగురాళ్ల. జనవరి28, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా 'లైమ్‌సిటీ' పిడుగురాళ్లలో సువర్చలా సమేత శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి కళ్యాణ మహోత్సవాలు వైభంగా జరిగాయి. ఆదివారం స్వామివారి కల్యాణ తంతును జరిపారు. తొలుత శుక్రవారం నుంచి వివిధ కార్యక్రమాలు చేపట్టారు. శనివారం త్రిదండి రామానుజ చినజీయర్ స్వామి పాల్గొని ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్నారు. కాగా ఆదివారం తెల్లవారుజానుంచి పూజా కార్యక్రమాలు జరిపారు. ఉదయం శ్రీసీతారాముల కల్యాణ తంతులోజీయర్ స్వామి పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో ప్రసన్నాంజనేయస్వామి రథోత్సవాన్ని





వైభవంగా జరిపారు. వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి సామివారిని దర్శించుకున్నారు. రథోత్సవం సందర్భంగా పట్టణ వీధులు మొత్తం భక్తులకు నిండిపోయాయి. స్వామివారిని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి దర్శించుకుని తీర్థప్ర సాదాలు అందుకున్నారు. తాజా మాజీ ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు, పట్టణానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈసంద ర్భంగా 70 వేల మందకి భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించి నట్టు కమిటీ తెలిపారు. పోలీసుశాఖ అధికారులు రథోత్స వానికి బందోబస్తు నిర్వహించారు.



## పౌష్టికాహారంపై శిక్షణ కార్యక్రమం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 28,ప్రభాతవార్త : వరి ్సటీలోని కమ్యూనిటి సోషల్ రెస్పాన్సిబిలిటి డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ సైన్సెస్ సంయుక్తంగా పౌష్టికాహారంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీఎస్ఆర్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సరస్వతిరాజు మాట్లాడుతూ సమాజంలో వివిధ వర్గాలకు వారి అవసరాలు కనుగొనంగా అనేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామన్నారు. అందులో భాగంగా ఈరోజు ఉజ్వల హోమ్‌లో కార ్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ముఖ్యవక్తగా పాల్గొన్న ఫుడ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కె. వి. శాంతిశ్రీ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పౌష్టికాహారం స్వీకరించడం ద్వారా పరిపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటామని, చిరుధాన్యాలను ప్రతిరోజు ఆహారంలో స్వీకరించాలని సూచించారు. మరొక వక్తగా పాల్గొన ్న డాక్టర బబిత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సిఎస్ఆర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం. వి. రమణ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 28,ప్రభాతవార్త : వరి ్సటీలోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో యూనివర్సిటీ ప్రాంగణంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్య క్రమాని ్న నిర్వహించారు. దాదాపు 400మంది వాలంటీర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భగా విసి ప్రొఫెసర్ రాజశేఖర వాలంటీర్లను అభినందించి మాట్లాడారు. విద్యార్థులకు విద్యతోపాటు వ్యక్తిగత క్రమశిక్షణ, పరిసరాల పరిశుభ్రతలను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో



విజయాలు సాధిస్తామని, ఎన్ఎస్ఎస్ ద్వారా క్రమశిక్షణ అలవర్చుకోవచ ్చని సూచించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రాంగణం లో ఉన్న సైన్స్, ఫార మ్సీ, ఆర్ట్ ్స, స్పోర్ట్ ్స కళాశాలల నుంచి వాలంటీర్లు పాల్గొన్నారు. వాలంటీర్లు వర్సిటీలోని ప్రధాన రోడ్డ పక్కన, ఆయా కార్యాలయాల పరిసరాల్లో ఉన్న ప్లాస్టిక్‌ను తొలగించారు. కార్యక్రమానికి వర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ డాక్టర్ డి. రవిశంకర్‌రెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో ప్రిని ్సపాల్ ప్రొఫెసర్ కె. గంగాధర్, ప్రొఫసర్ ఏ. ప్రమీలరాణి, ప్రొఫెసర్ పి. జాన్సన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ డి. శ్రీనివాసరావు, డాక్టర్ ప్రసన్న కుమార్, యూనివర్సిటీ ఇంజినీర్ కుమార్ రాజా, ఎన్ఎస్ఎస్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాల ఆవిష్కరణ సభ

గుంటూరు కల్చరల్, జనవరి 28,ప్రభాతవార్త : స్థానిక నగరంపాలెం బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి వైశ్య హాస్టల్ సమావేశ మందిరంలో బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రుల అభిమాన రచయిత్రి "యద్దనపూడి సులోచనారాణి సాహిత్య వివేచన", రాయలసీమ తొలితరం నవల ఎం. వి. పాపన్న గుప్త రచించిన "భానుమతి" పునర్ ముద్రణ పుస్తకాల ఆవిష్కరణ సభ నగరంలోని



పలువురు ప్రముఖ రచయి తలు, కవులు, సాహిత్యా భిమానుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆకాశవాణి పూర ్వ సంచాలకులు సులోచన రాణి సాహిత్య వివేచన గ్రంథ సంపాదకులు డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ సభకు అధ్యక్షత వహించారు. దాన గుణ సంప న్నుడు, సాహితీ పోషకులు బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి గ్రంధాలను ఆవిష్కరించారు. ప్రముఖ రచయిత్రి సరోజినీ ప్రేమచంద్ యద్దనపూడి సులోచనారాణితో పెనవేసుకున్న అనుబంధం, ఆమె సాహిత్య రచనలపై చేసిన సోదాహరణ ప్రసంగం ఆకట్టుకుంది. ప్రముఖ నాటక రచయిత, 2023రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డు గ్రహీత పిన్నమనేని మృత్యుంజయరావు భానుమతి నవలపై విశ్లేషించారు. సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ సభ నిర్వాహణ గావించారు.

## 2024లో పోటీకి సిద్ధం

వినుకొండ, జనవరి28, ప్రభాతవార్త: రాజకీయాల్లో పదవులు, అధికారం శాశ్వతం కాదు...ప్రజలు ,ప్రజాప్రతినిధులు, నాయకులందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని వినుకొండ మాజీ ఎమ్మెల్యే, వైకాపా ముఖ్య నేత మక్కెక మల్లికార్జునరావు పేర్కొన్నారు. మక్కెన మల్లికార్జునరావు తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ 1952లో నియోజకవర్గం ఏర్పాటైన నాటి నుంచి ఎమ్మెల్యేలుగా పని చేసిన వారందరినీ గుర్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు వినుకొండకు 10 మంది ఎమ్మెల్యేలు పని చేశారని వారిలో తాను ఒకడినని చెప్పారు. తొలి ఎమ్మెల్యే పులుపుల వెంకట శివయ్య మొదలు ఎమ్మెల్యేలుగా పని చేసిన వారంతా వినుకొండ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. వినుకొండ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఈ ప్రాంత రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నదే తన అభిమతమని మక్కెన అన్నారు. వినుకొండ ప్రాంత అభివృద్ధికి తాను ఎప్పుడూ అండగా నిలుస్తానన్న

### వినుకొండ అన్ని రంగాల్లో ముందుండాలి అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

### విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన



ఆదివారం మీడియాతోమాట్లాడుతున్న మక్కెన మల్లికార్జునరావు

మక్కెన ఎమ్మెల్యేలుగా పని చేసిన పులుపుల వెంకట శివయ్య, భవనం జయప్రద, గంగినేని వెంకటేశ్వరరావు, ఔదారి వెంకటేశ్వర్లు, నన్నపనేని రాజకుమారి, వీరపనేని యల్లమందరావు, జీ.వీ ఆంజనేయులు వంటి వారికాలంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు, రైతులకు చేసిన సేవలను ప్రస్థావించారు. గుర్రం జాషువా పుట్టిన గడ్డలో పుట్టడం మన అదృష్టమని, ఎమ్మెల్సీగా పని చేసిన గుర్రం జాషువా తన కలంతో ఈ ప్రాంతానికి ఎంతో గుర్తింపు తెచ్చారని, ఎమ్మెల్సీగా ఉండి ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. వారందరి సహకారం వల్లనే వినుకొండ ఈ స్థాయిలో అభివృద్ధి సాధించగలిగిందన్నారు. అదే విధంగా తన హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రస్థావించారు. తన హయాంలోనే వినుకొండ పంచాయితీ నుంచి మున్సిపాలిటిగా అప్‌గ్రేడ్ కావడం జరగిందని, నాడు రూ. 16 కోట్లు నిధులతో 5 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు నిర్మాణం చేపట్టామన్నారు. సుమారు 20 కిలో మీటర్లు మేర సింగరచెరువు నుంచి ప్లాంట్ వరకు, ప్లాంట్ నుంచి మున్సిపాలిటి వరకు పైప్‌లైన్ పనులు జరిగాయని అదే విధంగా తన హయాంలోనే 90 ఎకరాలలో సింగరచెరువును అభివృద్ధి చేశామన్నారు. దొండపాడు చెరువు

మిగతా 6లో

## ఘనంగా తెలుగు కావ్య మధనం వార్షికోత్సవ వేడుకలు

గుంటూరు కల్చరల్, జనవరి 28,ప్రభాతవార్త : స్థానిక బ్రాడీపేటలోని సీపీఎం కార్యాలయం వేదికగా తెలుగు కావ్య మధనం వ్యవస్థాపకులు పూసపాటి కృష్ణ సూర్య కుమార్ ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవ సభ జరిగింది. జయకర్ విశ్వేశ్వర్ కావ్య మధన సమూహ పరిచయం జరిగింది. సభాధ్యక్షులుగా పూసపాటి కృష్ణ సూర్యకుమార్ ప్రసంగిస్తూ తానొక పండితుడిని కానని, తెలుగు భాష పద్యంపై అభిమానంతో 2019లో ఈ సంస్థ వాట్సయాప్ గ్రూప్ ద్వారా అనేకమంది 25నుంచి 75ఏళ్ళ వారికి గల ఆసక్తి, బిఎడ్ చదివిన తెలుగు ఉపాధ్యాయులు, దేశ విదేశాల




నుండి ఈ గ్రూప్‌లో పాల్గ్ొంటున్న వారికి పద్యాలను ఉచితంగా నేర్పిస్తునా ్ననని, ఈరోజు 12 జట్లుగా తయారైందన్నారు. పద్య రచనను క్రమబద్ధంగా నేరి ్పంచడమే లక్ష్యం అన్నారు. అతిథులు బ్రహ్మశ్రీ ఆవునుల భానుప్రకాష్, ఎన్‌సిహెచ్ చక్రవర్తి, చిటితోటి విజయకుమార్, కంది శంకరయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు. కంది శంకరయ్యను సమస్యేంద్ర జాలిక బిరుదు ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. అనంతరం పూసపాటి దంపతులను విద్యార్థులు, గురువులు ఘనంగా సత్కరించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు, రెండవ సెషన్ సాయంత్రం వరకు జరిగింది. సంస్థవారు అతిథులకు, విద్యార్థులకు అల్పాహార, భోజన వసతి కల్పించారు. ఘనమైన తెలుగు పద్యం కనుమరుగు కాకూడదనే ఉచితంగా విద్యాబోధన చేస్తున్నట్లు పూసపాటి దంపతులు తెలిపారు.

## వైభవంగా గంధం మహోత్సవం

గుంటూరు కల్చరల్, జనవరి 28,ప్రభాతవార్త : హాజరత్ కాలే మస్తాన్ షా అవులియా 132వ ఉరుసు మహోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారు జామున బాబా సమాధిపై చాందినీ అలంకరణ జరిగింది. సాయంత్రం గంధం ఊరేగింపు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి సైతం భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి బాబావారి సమాధిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ధర ్మకర్త రావి రామ్మోహనరావు, దూండేశ్వరీల పర్యవేక్షణలో ఈ వేడుకలు జరుగుతున్నాయి.

## మృదుమధురంగా తులసీ విశ్వనాథ్ శాస్త్రీయ సంగీత కచేరి

గుంటూరు కల్చరల్, జనవరి 28,ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి కళావేదికగా నిర్వహిస్తున్న శ్రీ త్యాగరాజ స్వామి 177వ ఆరాధన మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 9గంటల నుండి సంస్థ కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్ ఆధ్వర్యంలో యువ కళాకారులు, స్థానిక ఔత్సాహిక కళాకారుల గాత్ర, వాయిద్య లఘు కచేరీలు ఆహుతులను అలరించాయి. సాయంత్రం ప్రధాన కచేరీలో భాగంగా జరిగిన గాత్ర సంగీత సభలో సిహెచ్ఎల్ తులసీ విశ్వనాథ్ శాస్త్రీయ సంగీత కచేరి మృధుమధురంగా సాగింది. కచేరిని నిన్నే నాట




రాగంలోనిన్నే భజన నాట రాగంలో, వసంత బాహారవి రాగం నీదయ రాధ్రా రామ, కాపీరాగంలో రామ జలనిధి సోమా అంటూ త్యాగరాజ కీర్తనలను ఆలాపించి సంగీతాభిమానులను అలరించారు. వీరికి వయోలిన్‌పై పెరవలి నందకుమార్, మృదంగంపై జయభాస్కర్, ఘటంపై హనుమంతరావు లు చక్కటి వాద్యసహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్ మాట్లాడుతూ సోమవారం లఘు కచేరిలతో పాటు సాయంత్రం రెండు కచేరీలు జరుగుతాయన్నారు. తొలుత సంస ్థ కార్యదర్శి వల్లూరి కిషోర్, సలహాదారు నేతి విశ్వేశ్వరరావు దంపతులు, ఉపాధ్యక్షులు ఎస్. గిరిజాశంకర్ కళాకారులను ఘనంగా సత్కరించారు.

## అన్నింటికీ జగన్ సిద్ధంగా ఉండాలి : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జనవరి28,ప్రభాతవార్త: ఎన్నికలకు సిద్ధం అంటున్న సిఎం జగన్ తరువాత ఓటమినుంచి జైలువరకు అన్నింటికి సిద్ధంగా ఉండాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జోన్2 ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. జగన్‌ను సాగనంపటానికి తాము సిద్ధంగానే ఉన్నామని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలప్పుడే ప్రజలు స్పష్టమైన సంకేతాలు ఇచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. అందుకే ఓడిపోవడానికి, తరువాత పార్టీని మూసివేయటానికి కూడా జగన్ సిద్ధంగా ఉండాలని ప్రత్తిపాటి అన్నారు. ఇప్పుడు చేసుకుంటున్న సిద్ధం బ్యానర్లు అన్నీ అప్పుడు అతడికి బాగా ఉపయోగపడతాయని ఎద్దేవా చేశారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో కాతేరులో ఈ నెల 29న చంద్రబాబు హాజరుకానున్న తెలుగుదేశం పార్టీ రా కదిలిరా బహిరంగసభకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెపద్యంలోనే మాజీమంత్రులు యనమల రామ కృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, కెఎస్ జవహర్, టిడిపి శాసనసభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరిలతో కలిసి ప్రత్తిపాటి సభా ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లపై చర్చించారు. హెలీప్యాడ్, చంద్రబాబు పాల్గొనే వేదిక, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.



## ఓటరు నమోదును పరిశీలించిన టిడిపి నాయకులు

చిలకలూరిపేట,జనవరి28,ప్రభాతవార్త: పట్టణంలో ఆదివారం పట్టణ టిడిపి అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్ ఆధ్వర్యంలో 10,11,19,20 వార్డులనందు ఓటరు నమోదు, ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలోని ప్రజలు ఓటర్ల జాబితాలో తమ తమ ఓటును చూసుకొని, లేనివారు కొత్తగా ఓటు నమోదు చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు షేక్ కరిముల్లా, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్ మోహన్ ఆయా వార్డుల అధ్యక్షులు, కార్యదర్శులు, బూత్ ఇన్‌చార్జులు, వార్డు నాయకులు పాల్గొన్నారు.



## వైకాపా నేత మృతికి 'మర్రి' నివాళి

చిలకలూరిపేట,జనవరి28,ప్రభాతవార్త: మండలంలోని కోమటినేనివారిపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు ధూళిపాళ్ల మస్తాన్ శనివారం గుండెపోటుతో మరణించారు.విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ కోమటినేనివారిపాలెం ఆదివారం వెళ్లి మస్తాన్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు, ఆటో యూనియన్ అధ్యక్షుడు ధూళిపాళ్ల యాసిన్‌ను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతని తెలియచేశారు. రాజశేఖర్‌తోపాటు పార్టీ నాయకులు మన్నవ మాణిక్యాల రావు, యంకె కళ్యాణ్‌లు పాల్గొని నివాళులు అర్పించారు.



## నెట్‌బాల్ రన్నర్స్‌గా డిఆర్‌ఎన్ కళాశాల జట్టు

చిలకలూరిపేట,జనవరి28,ప్రభాతవార్త: నాగార్జున యూనివర్సిటి అంతర్‌కళాశాలల మధ్య ఇటీవల జరిగిన నెట్‌బాల్‌మెన్ పోటీలలో డిఆర్‌ఎన్ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని రన్నర్స్ ట్రోఫీని గెలుచుకున్నారు. ఆలిండియా నెట్‌బాల్ పోటీలకు కళాశాలకు చెందిన విద్యార్థులు పి తిమోతి, యు నవీన్, డి కార్తక్, ఎన్ సురేష్, ఎన్ నాగేశ్వరరావు లు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైరా సుజాత ఆదివారం తెలిపారు. వీరంతా త్వరలో జరిగే ఆలిండియా పోటీలలో పాల్గొంటారని ఆమె వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు, సెక్రటరి యంవివిఎస్ కుమార్, సహాయ కార్యదర్శి బేతంచర్ల కోటేశ్వరరావు, కోశాధికారి బచ్చు రామలింగేశ్వరరావు, ఎటలు కందిమళ్ల సాంబశివరావు, చుండి వెంకన్నారావులు పాల్గొని పిడి ప్రవీణ్‌ను, విద్యార్థులను అభినందించారు.



## వైసిపి నాయకుల మృతికి సంతాపం

చిలకలూరిపేట,జనవరి28,ప్రభాతవార్త: మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన తాళ్లూరి నాసరయ్య ఆదివారం ఉదయం గుండెపోటుతో మరణించారు.విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆయన మృతిపట్ల సంతాపం వెలిబుచ్చారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. మట్టి ఖర్చులకుగాను వారి కుటుంబ సభ్యులకు రూ10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. కాగా వైసిపి నాయకులు మల్లెల కోటేశ్వరరావు, తులం సుధాకర్, గ్రామ సర్పంచ్ బొంతా తిరుపతయ్య, రమణయ్య, కోటేశ్వరరావు, రోశయ్య, జాన్, బండారు సుబ్బారావు, మధు, తాళ్లూరి బ్రహ్మయ్య, బొంతా ధనరాజ్, చంటి, తులం గోవిందు, మిరియాల సురేష్, వేలూరు వెళ్లి నాసరయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అదేవిధంగా కోమటినేనివారి పాలెంకు చెందిన ధూళిపాళ్ల మస్తాన్ భౌతికకాయాన్ని కూడా వీరు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



## తెదేపా నేత హరిబాబుకు ఘననివాళి

చిలకలూరిపేట,జనవరి28,ప్రభాతవార్త: మండలంలోని నాగభైరువారిపాలెంకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు బొబ్బాల హరిబాబు ఇటీవల మరణించారు. కాగా ఆయన పెద్దకర్మ ఆ గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, అంబటి సోంబాబు, గుర్రం నాగపూర్ణచంద్రరావు, మాలెంపాటి సుబ్బారావు, రావెళ్ల రవికుమార్, పోపూరి చందు, గ్రామ టిడిపి నాయకులు పాల్గొని హరిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## బిజెపి కార్యాలయంలో 'ప్రధాని మన్‌కిబాత్' ప్రసారం



చిలకలూరిపేట,జనవరి28,ప్రభాతవార్త: బిజెపి కార్యాలయంలో ఆదివారం ప్రధాని మన్‌కిబాత్ కార్యక్రమాన్ని టివిలో బిజెపి నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పొత్తూరి బ్రహ్మానందం, బిజెపి నాయకులు అన్నపురెడ్డి లక్ష్మణ్,పులుగుజ్జు మహేష్, గోరంట్ల సాయినాగ్,కె ఆంజనేయులు, మండలపు సాయి, బూత్‌స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## మెగా డిఎస్‌సి 2024ను ప్రారంభించాలి : ఎస్‌టియు

చిలకలూరిపేట,జనవరి28,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మెగా డిఎస్‌సి 2024ను ప్రకటించి నిరుద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి యు చంద్రజిత్‌యాదవ్ డిమాండ్‌చేశారు. ఆదివారం పట్టణంలోని ఎస్‌టియు కార్యాలయంలో ప్రాంతీయ శాఖల సమావేశం ఏరియా కార్యదర్శి వినుకొండ అక్కయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె కోటేశ్వరరావు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటిని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఎమండి, మేకల కోటేశ్వరవు, షేక్ జమీర్‌భాషా, బొంతారవికుమార్, మస్తాన్‌వలి, వెంకటేశ్వరరావు, సతీష్ కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, నాగూర్‌వలి, ముగ్బుల్‌భాష, దుర్గాప్రసాద్, కాలేషా, మల్లేశ్వరరావు, హనుమంతునాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మూడు మండలాలు, పట్టణానికి సంబందించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.




## వాసవీక్లబ్‌ల నూతన కార్యవర్గాల ప్రమాణం



చిలకలూరిపేట, జనవరి28, ప్రభాత వార్త: పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఆదివారం వాసవిఫ్యామిలి క్లబ్, వాసవి డైమండ్ క్లబ్‌ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వాసవి204ఎ జిల్లా గవర్నర్ కొలిశెట్టి సుబ్రహ్మణ్యం క్లబ్‌ల నూతన కార్యవర్గాలచేత ప్రమాణస్వీకారం చేయించారు. వాసవిఫ్యామిలి క్లబ్ అధ్యక్షుడిగా దామిశెట్టి నాగేంద్రం, వాసవి డైమండ్‌క్లబ్ అధ్యక్షురాలిగా దామిశెట్టి హేమలతలు భాద్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లాలలోని వివిధ పట్టణాలకు చెందిన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మద్ది వెంకట అప్పారావు, వెల్లంపల్లి రవిశంకర్, గుర్రం సాంబశివరావు తవ్వా నాగమల్లేశ్వర రావు, ఎవి సత్యనారాయణ, పొట్టి శ్రీరాములు, కొప్పురావూరి నాగేశ్వరరావు, ఆడిటర్ ప్రసాద్, రాచుమల్లు అనీల్, తులాబందుల మణిదీప్, శిఖాకొల్లి సుబ్బారావు,శిఖాకొల్లి శ్రీనివాసగుప్తా, మణి, దామిశెట్టి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## వడియరాజులకు టిడిపి పాలనలోనే గౌరవం, గుర్తింపు: జివి

నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ మాత్రమే వడియరాజులకు గౌరవం, గుర్తింపును కల్పిస్తుందని, అన్ని రంగాలలో వారు అభివృద్ధి చెందేందుకు ప్రోత్సాహం అందిస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. ఆదివారం పట్టణంలో వడియరాజుల సాధికార సమితి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎస్‌ఎన్ కళాశాల నుండి బత్తిని గార్డెన్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులతో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడారు. టిడిపి అంటేనే బిసిల పార్టీ అన్నారు. పార్టీ స్థాపన నుండి ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చేందుకు వడియరాజుల పాత్ర ఎంతో ఉందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వడియరాజులకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలుగా అవకాశం కల్పించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. బిసిలపై వైకాపా ఆధ్వర్యంలో దాడులు పెరిగాయన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా బిసిలు ఎదిగేందుకు టిడిపి తగిన ప్రోత్సాహం ఇస్తుందని ఈ సందర్భంగా నాయకులు జి.వి.ఆంజనేయులు, డాక్టర్ అరవింద్‌బాబు, జూలకంటి బ్రహ్మారెడ్డిలు తెలిపారు. వడ్డెర సంఘం నాయకులు వీరాస్వామి, కోటేశ్వరరావు, రమాదేవి, నరసింహారావు, వల్లెపు నాగేశ్వరరావు, అరుణ, మురళీ తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మకుమారీస్ నూతన భవనం ప్రారంభం

నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త : పట్టణంలో బ్రహ్మకుమారీస్ చే అరండల్‌పేటలో భాగ్యవిధాత నూతన భవనం ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మందికి ఉన్నతమైన ఆధ్యాత్మిక విలువలను, సాంప్రదాయాలను బ్రహ్మకుమారి సమాజం బోధిస్తుందని తెలిపారు. జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత పట్టణంలో బ్రహ్మకుమారిల శాశ్వత భవనం, ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా ప్రతి ఏడాది రాఖీ పర్వదినాన బ్రహ్మకుమారి సంస్థ సభ్యులు తమ ఇంటికి వచ్చి రాఖీలు కట్టి వెళ్తుంటారని ఈ సందర్భంగా వారు తెలిపారు. నరసరావుపేట నియోజకవర్గంలో బ్రహ్మకుమారిల సంస్థ కార్యక్రమాలకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.



## ప్రతిభా పురస్కార అవార్డు గ్రహీత డాక్టర్ శ్రీనివాసరెడ్డికి సత్కారం

నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త : మండలంలోని జొన్నలగడ్డ గ్రామానికి చెందిన ప్రతిభా పురస్కార సన్మాన అవార్డు గ్రహీత డాక్టర్ భవనం హనుమా శ్రీనివాసరెడ్డిని గ్రామ పెద్దలు, వైద్యులు ఘనంగా సత్కరించారు. గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, డాక్టర్ చెన్నారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జొన్నలగడ్డ గ్రామం నుండి ప్రముఖ వైద్యునిగా డాక్టర్ అంజిరెడ్డి కుమారుడు డాక్టర్ భవనం హనుమా శ్రీనివాసరెడ్డి ఎదగడం సంతోషంగా ఉందన్నారు. బ్రెయిన్ సర్జరీలు పది సంవత్సరాలలో 18 వేలకు పైగా ఆయన విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. కె.ఎల్.యూనివర్శిటీ ఆయనకు డాక్టర్ సి.వి.రామన్ అవార్డును అందించిందన్నారు. అదే విధంగా వైద్యరంగంలో గత నాలుగు సంవత్సరాలుగా ఆయన రాష్ట్ర ప్రభుత్వం చే ఇన్నోవేటివ్ సైంటిస్ట్ గోల్డ్‌మెడల్ అవార్డును సాధించారన్నారు. పేదల డాక్టర్‌గా ఆయనకు ఎంతో పేరు ఉందని ఆయన తెలిపారు. మంచి డాక్టర్ గొప్ప మనస్సున్న వ్యక్తిగా ఆయన సేవలను డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, డాక్టర్ చెన్నారెడ్డి, గ్రామ పెద్దలు అభినందించి సత్కరించారు.



**నూతన మసీదు ప్రారంభం...**

పట్టణంలో నూతన మసీదును ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మసీదు శంఖుస్థాపనతో పాటు అత్యంత వేగంగా మసీదును నిర్మించి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మైనార్టీలు ఆధ్యాత్మిక ప్రార్థనలు నిర్వహించుకునేందుకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అల్లా ఆశీస్సులు, మైనార్టీల దీవెనలు తమ పట్ల ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా కోరుకున్నారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## టిడిపి క్లస్టర్, బూత్ ఇన్‌ఛార్జిలకు శిక్షణ

నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త : టిడిపి క్లస్టర్, బూత్ ఇన్‌ఛార్జిల ఇంటిగ్రేటెడ్ శిక్షణా సమావేశం ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో పోల్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పోలింగ్‌బూత్‌ల మార్పు అంశంపై జరుగుతున్న పోరాటం మరింత ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలు చాలా కీలకమని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత పోలింగ్ బూత్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలను పదవులతో సత్కరిస్తామన్నారు. పోలింగ్‌బూత్‌లకు సంబంధించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రజలకు అధికారపార్టీ నుండి విముక్తి కల్పించాలన్నారు. యుద్ధ సైనికులుగా పని చేయాలని డాక్టర్ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, గూడూరు శేఖర్, విశ్వేశ్వరరావు, గంగాధర్, అప్పారావు పాల్గొన్నారు.

## దేవస్థాన నిర్మాణానికి రూ.లక్షా 116 విరాళం

నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న మహంకాళి అమ్మవారి దేవస్థానం పునర్ నిర్మాణ పనులకు నరసరావుపేటకు చెందిన దాసరి వెంకట నాగప్రసాద్ - రాజేశ్వరమ్మ దంపతులు రూ.లక్షా 116లను అమ్మవారికి విరాళంగా అందించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ కొత్త సాంబశివరావు, కాకుమాను వెంకట బదరీనాథ్, నిడమనూరి సురేంద్ర, నంద్యాల దామోదర్‌రెడ్డి, ఆలయ కార్య నిర్వహణాధికారి టి.సుధాకరరెడ్డి పాల్గొన్నారు. దాతలకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## ఎస్.సి.వర్గీకరణకు మద్దతు తెలిపితే వ్యతిరేకిస్తాం : జాన్‌పాల్

నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త : ఎస్.సి.వర్గీకరణకు మద్దతు తెలిపితే ఏ రాజకీయ పార్టీనైనా వ్యతిరేకిస్తామని, భూస్థాపితం చేస్తామని రాష్ట్ర మాలమహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ గోదా జాన్‌పాల్ అన్నారు. నియోజకవర్గ ముఖ్యనేతల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గుంటూరు ఆశీర్వాదం కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. రాష్ట్రంలో మెజార్టీగా ఉన్న మాలలలో ఐక్యత లోపిస్తుందని జాన్‌పాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గౌరవ అధ్యక్షునిగా ఎం.పద్మారావు, పట్టణ ఉపాధ్యక్షులుగా మాతంగి రాహుల్‌గౌతమ్, బాల, మరియదాసు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరిలో షర్మిళ బహిరంగ సభ

మాచర్ల, జనవరి 28 ప్రభాతవార్తః రాష్ట్రంలో నియంత పాలన సాగిస్తున్న వైఎస్ జగర్ అరాచకాలపై పజల్లో అవగాహన తీసుకురావడానికి, బీజేపీకి బానిసలుగా బతుకుతున్న ప్రాంతీయ పార్టీల వలన రాష్ట్రానికి కలిగే నష్టాలను వివరించడానికి మాచర్లలో ఫిబ్రవరి రెండో వారంలో వైఎస్ షర్మిళ బహిరంగ సభ ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటి సభ్యులు గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డి, పల్లం రాజు, కొప్పుల రాజు, జేడీ శీలం, షేక్ మస్తాన్‌వలి తదితరులు హాజరవుతారన్నారు. వేలాదిగా ఈ సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు చిమటా వెంకటేశ్వర్లు, రాగిడి ప్రతాప్‌బాబు, షేక్ బాబు, వంగపాటి నాగరాజు, ఆదిరెడ్డి, రమేష్, అచ్చయ్య, నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సత్తాచాటిన యడ్లపాడు జట్లు



యడ్లపాడు, జనవరి 28, ప్రభాతవార్త : అడదామా అంధ్ర నియోజకవర్గస్థాయిలో మండలానికి చెందిన జట్టులు విశేష ప్రతిభ కనబరిచి ఐదు విభాగాలలో మొదటి బహుమతులు, రెండు విభాగాల్లో ద్వితీయ బహుమతులు, మూడు విభాగాలలో తృతీయ బహుమతులు గెలుచుకొని నియోజకవర్గ స్థాయిలో మండలాన్ని ముందుంచేలా తమ సత్తాచాటారు. గెలుపొందిన బహుమతుల వివరాలు మొదటి బహుమతులు : వాలీబాల్ బాలురు(యడ్లపాడు 2) వాలీబాల్ బాలికలు(సొలస) కబడ్డీ బాలురు(జాలాది) కబడ్డీ బాలికలు(ఉన్నవ) క్రికెట్ బాలురు(యడ్లపాడు 1), ద్వితీయ బహుమతులు గెలుపొందిన బ్యాడ్మింటన్ బాలురు(యడ్లపాడు 1) ఖోఖో బాలురు(సొలస) క్రికెట్ బాలికలు(సొలస) తృతీయ మహుమతులు గెలుపొందిన బాడ్మింటన్ బాలురు(యడ్లపాడు 1) ఖోఖో బాలురు(సొలస) క్రికెట్ బాలికలు(సొలస) టీమ్‌లు తమసత్తాచాటాయి.

## జ్ఞానేశ్వర్ ఫౌండేషన్‌చే ఎస్‌ఎస్‌సి నమూనా ప్రశ్నాపత్రాలు అందజేత

యడ్లపాడు, జనవరి 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వారు ప్రచురించిన ఎస్‌ఎస్‌సీ మోడల్ పేపర్‌లను ఆదివారం వైఎస్సార్ సీపీ నాయకులు మరియు జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా విద్యార్థులకు ఉచితంగా అందజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఈ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వినియోగించుకొని పరీక్షలలో మంచి ఫలితాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎమ్ కెవి రామిరెడ్డి, గ్రామ సర్పంచ్ షేక్ మహబూబ్ సుభాని, విద్యాకమిటి చైర్మన్ షేక్ మీరావలి, ఎంపీటీసీ సభ్యులు తోకల వీర రాఘవయ్య, నంబూరు శివరామకృష్ణయ్య, యూటిఎఫ్ నాయకులు కె శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్తిపాటి ఫౌండేషన్ 20వేల ఆర్థికసాయం

యడ్లపాడు, జనవరి 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని సంగంగోపాల పురం గ్రామానికి చెందిన ఏలూరు నరసింహారావు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రత్తిపాటి పౌండేషన్ ద్వారా 20వేల అర్ధిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కామినేని సాయిబాబు, నరసయ్య, అంజనేయులు, అదిశేషయ్య, బ్రహ్మయ్య, పెద్ద నారాయణ, శివ కృష్ణ, లక్ష్యయ్య తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ మద్యం కలిగిన వ్యక్తి అరెస్ట్

మాచర్ల, జనవరి 28 ప్రభాతవార్తః వెల్దుర్తి మండలం శ్రీరాంపురంతండాలో ఆదివారం సెబ్ అధికారులు దాడులు జరిపారు. అక్రమంగా మద్యం కలిగి ఉన్న మేరాజ్యోత్ అంజినాయక్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 15 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అంజినాయక్‌ను అదుపులోకి తీసుకున్నారు.

## మత్స్యకారుడు ఆత్మహత్య: రోడ్డుపై కుటుంబసభ్యులు, బంధువుల ధర్నా

మాచర్ల, జనవరి 28 ప్రభాతవార్తః వెల్దుర్తి మండలం బంగారుపెంట తండాకు చెందిన దుర్గారావు ఆదివారం ఆత్మహత్య చేసుకున్నారు. చేపలవేటతో జీవనం సాగించే దుర్గారావు రోజు మాదిరిగానే ఆదివారం కూడా బోటులో చేపలవేటకు కృష్ణానదిలోకి వెళ్లాడు. బోటులో ఉన్న తాడుతో ఉరివేసుకొని నదిలోకి దూకాడు. గమనించిన తోటి మత్స్యకారులు నదిలోకి వెళ్లి దుర్గారావు మృతదేహాన్ని బయటకు తీశారు. కాగా దుర్గారావు మృతికి వెల్దుర్తి ఎస్ఐ కారణమంటూ మండల కేంద్రమైన వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నాకు దిగారు.



విషయం తెలుసుకున్న టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి వెల్దుర్తి చేరుకొని బాధిత కుటుంబానికి అండగా నిలిచి ధర్నాలో కూర్చున్నారు. నెల రోజుల క్రితం అక్రమ మద్యం కేసులో వెల్దుర్తి పోలీసులు దుర్గారావును అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో బెయిల్ తెచ్చుకున్న దుర్గారావు ప్రతి ఆదివారం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సంతకం చేసి వెళ్తున్నాడు. కాగా పోలీసులు దుర్గారావును వేధించారని, వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబసభ్యులు ఆరోపించారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ చేపలవేట సాగిస్తూ జీవించే దుర్గారావు లక్షల రూపాయల లంచం ఎక్కడి నుంచి తెస్తారని, వేదింపులకు కారణమైన ఎస్ఐపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా సమాచారం అందుకున్న గురజాల డీఎస్పీ పల్లపురాజు వెల్దుర్తికి చేరుకొని బ్రహ్మారెడ్డి, బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీనివ్వడంతో ధర్నా విరమించారు. దుర్గారావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య, ముగ్గురు సంతానం ఉన్నారు.



## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మాచర్ల, జనవరి 28 ప్రభాతవార్తః గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని భైరవునిపాడులో ఆదివారం జరిగింది. ఇరువురు వ్యక్తులు సాగర్ వైపు మాచర్ల వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గమధ్యంలోని భైరవునిపాడు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి మృతిచెందగా, మరో వ్యక్తి గాయాలపాలయ్యాడు. మృతదేహాన్ని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.

## 2024లో పోటీకి సిద్ధం

**5వ పేజీ తరువాయి**

నుంచి సింగరచెరువుకు నీటి తరలింపు ముఖ్య ఘట్టమన్నారు. ప్రస్తుతం 260 ఎకరాల చెరువుగా చెప్తున్నారని వాస్తవానికి 260 ఎకరాలతోపాటు వెయ్యి ఎకరాల దొండపాడు చెరవులో 201 ఎకరాలతో కలిపి 510 ఎకరాలు చెరువుగా ఏర్పాటు చేసి వినుకొండ ప్రజల తాగునీటి అవసరాలకు ఆనాడే శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. 18 కోట్లతో 25 కి.మీల మేర సిసి రోడ్లు , డ్రైన్లు నిర్మించామని, మూడు కమ్యూనిటి హాల్‌లతోపాటు, నాలుగు గుడ్‌విల్ కాంప్లెక్స్‌లు కూడా తన కాలంలోనే నిర్మించి చిరు వ్యాపారులకు షాపులు ఇచ్చి పురపాలక సంఘ అభివృద్ధికి కృషి చేశామన్నారు. కోటి రూపాలయతో మున్సిపాలిటికి నూతన భవవాన్ని నిర్మించామని, 20 లక్షలతో జంతువధశాలను, 50 లక్షలతో పంచాయితీరాజ్ గెస్ట్‌హౌస్‌ను నిర్మించామన్నారు. అదే విధంగా ఉర్దూ హై స్కూలు, ఈద్గా అభివృద్ధికి కృషి చేశామన్నారు. తన హయాంలో రాజీవ్ రజక కాలనీ, అరుంధతీ కాలనీ, అంబేద్కర్ కాలనీ, నెహ్రూనగర్ కాలనీలు ఏర్పాటు కావడం అక్కడ పేదలకు నివేశన స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ళు కూడా నిర్మించడం తన అదృష్టమన్నారు. జిల్లా పరిషత్ నిధులతో పలు రోడ్లు వేశామని, జనరల్‌ఫండ్‌తో మెయిన్‌రోడ్డు కూడా నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. తన హయాంలోనే ధర్మపురి కాలనీ, ఇందిరానగర్, నవాజ్‌కుంట, మక్కెననగర్‌లో సుమారు 1500 ఇళ్లు పేదులు నిర్మించుకున్నారని, పట్టణంలోని ఎస్సీ బాలిక, ఎస్టీ బాలిక, ఎస్టీ బాలుర హాస్టళ్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజిని 25 లక్షలతో అభివృద్ధి చేశామని, జూనియర్ కాలేజిలో నూతన భవనాలు నిర్మించామన్నారు. కేంద్ర, రాష్ట్ర, జిల్లా పరిషత్ నిధులు సుమారు 100 కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని వివరించారు. ఏనుగుపాలెం వద్ద బ్రిడ్జి నిర్మాణంతోపాటు 65 కోట్లతో తారురోడ్డు వేయడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో 120 కిలోమీటర్ల మేర తారురోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. బొల్లాపల్లి మండలంలో 8 కోట్లతో వాటర్‌షెడ్‌లు పట్టణంలో 100 కోట్ల మేర గ్రామీణ ప్రాంతాల్లో 300 కోట్లు వెరసి 400 కోట్ల అభివృద్ధి పనులు తన ఐదేళ్ళ పాలనలో చేపట్టడం జరిగిందన్నారు. నాడు సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మంత్రి కాసు కృష్ణారెడ్డి, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, సర్పంచ్‌ల ఇలా అందరి సహకారంతో అభివృద్ధి చేసి ప్రజల మనసులో చోటు సంపాదించుకోవడం జరిగిందన్నారు. గత ముడూ దఫాలుగా ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉన్నప్పటికీ తనను గ్రామ గ్రామాన ప్రజలు ఆప్యాయంగా పలకరిస్తారని అక్కున చేర్చుకుంటున్నారని అది తన అదృష్టమన్నారు. డాక్టర్ వైస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడైన జగన్‌ను సీఎం చేసేందుకు 2019 ఎన్నికల్లో తన శక్తి మేరకు పని చేశానని, ఎమ్మెల్యే బొల్లా గెలుపుకు పని చేశానన్నారు. రాజకీయాల్లో పదవులు, అధికారం శాశ్వితం కాదని, అందరూ ఏదో ఒక రోజు మాజీలు కావాల్సిందేనని మక్కెన అన్నారు. ప్రస్తుతం వినుకొండలో రౌడీయిజం, ఒంటెద్దుపోకడ నడుస్తుందని ఇది వినుకొండకు మంచిది కాదన్నారు. అందరూ కలిసి చేస్తేనే అభివృద్ధి సాధ్యమైందని తానొక్కడినే చేశానని అంతా నేనే చేశానన్న భావన నాయకులకు పనికిరారందూ పరోక్షంగా బొల్లాకు హితవు పలికారు. వినుకొండ అభివృద్ధికి నేతలంతా కలిసి పని చేయాలన్నారు. వ్యక్తిగత విమర్శలు మంచి సంస్కారం కాదని మక్కెన అన్నారు. ఎంపి శ్రీ కృష్ణదేవరాయలు ఎంతో పట్టుదలతో పల్నాడు ప్రాంత అభివృద్ధికి కృషి చేశారని కితాబిచ్చారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా రాజకీయంగా కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నానని తన అభిమానులు, కార్యకర్తలు, నాయకులందరితో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటానని, ఆ విషయం తానే వెల్లడిస్తానని మక్కెన ప్రకటించారు. దీంతో మక్కెన వైకాపాలో కొనసాగడం లేదని పరోక్షంగా స్పష్టం చేశారని భావించవచ్చు. అదే విధంగా విలేకరులు ప్రశ్నిస్తూ మీరు ఎంపి లావు వెంకట వెళతారా అని అడుగగా ఒక వ్యక్తిపై ఆధారపడి నిర్ణయాలు తీసుకోనని తన అభిమానులు నిర్ణయం మేరకు నడుచుకుంటానన్నారు. ఖచ్చితంగా 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమౌతున్నట్లు వెల్లడించడం ద్వారా కీలక నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలతోపాటు, జనసేన, టిడిపి, బీజేపీ పార్టీల నుంచి ఆహ్వానం ఉందని మక్కెన వెల్లడించారు. సమావేశంలో మక్కెన అభిమానులు, నాయకులు కార్యకర్తలు, ముఖ్య అనుచరులు పాల్గొన్నారు. కాగా కీలక నేత కావడంతో మక్కెన నిర్ణయం ఎలా ఉంటుందన్న దానిపైనే వినుకొండ రాజకీయాల్లో కీలక చర్చ నడుస్తోంది.

# తొండపిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

సత్తెనపల్లి, జనవరి 28 ప్రభాతవార్త : ముప్పాళ్ళ మండలంలోని తొండపి గ్రామంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. అనంతరం మహిళలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అందరికీ చాక్లెట్ ఇస్తూ నక్లెస్ కొట్టేస్తున్నాడు అనే విషయం తెలియదని రాష్ట్రాన్ని, సత్తెనపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా దోచుకుంటున్న విగ్రహ శక్తులను తరిమి కొట్టాల్సిన



సమయం వచ్చిందన్నారు. రాక్షస పాలన గురించి విముక్తి కోసం ప్రజలంతా సంఘటితం కావాలన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలని మాఫియా డాన్ రాజ్యం నుంచి మనమందరం విముక్తి చెందాలని రాక్షస పాలన నుంచి రామరాజ్యం రావాలని సత్తెనపల్లిలో కొన్ని కొన్ని విద్రోహశక్తులు ఉన్నాయని వాటిని తరిమికొట్టాలన్నారు. తెలుగుదేశం, జనసేన కార్యకర్తలపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేశారని వారిని ఊరికే విడిచి పెట్టేది లేదని తెలియజేశారు. సత్తెనపల్లి ప్రజలకు ఎవరూ అభివృద్ధి చేశారు..ఎవరు దోచుకుంటారో తెలుసని ఎవరు సంబరాలు జరుపుకుంటారో కూడా తెలుసునని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్ని కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార ్యక్రమంలో నాయకులు డాక్టర్ పవన్‌కుమార్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, మండల పార్టీ నాయకులు బత్తుల నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రాయిడి వెంకటరావు, మాజీ ఎంపిటిసి రాయిడి శ్రీనివాసరావు, రాయుడు అప్పారావు, నల్లబోతు మాణిక్యరావు, గుత్తా రామారావు, గోరుబోతు మోహన్‌రావు, రాయిడి శేషయ్య, చల్లా కోటేశ్వరరావు, షేక్.బాబావలి, ముజావర్ బాజీ, నిమ్మకాయల బుడా గారుబందెల బుడా, గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అండగా నిలవండి : ఎమ్మెల్యే నంబూరు

### - గారపాడులో రూ.30 లక్షల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభం

పెదకూరపాడు, జనవరి 28 ప్రభాతవార్త : ప్రతి ఇంటికి సంక్షేమం అందించడంతో పాటు జరుగుతున్న అభివృద్ధిని చూడాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. పెదకూరపాడు మండలం గారపాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన చెక్ డ్యామ్‌తో పాటు రూ.10 లక్షలతో నిర్మించిన అంతర్గత సి.సి.రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ వై.ఎస్.జగన్ ఆశీర్వాదంతో పెదకూరపాడు నియోజకవర్గంలో అభివృద్ధి



పరుగులు పెడుతుందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు నిర్మించామన్నారు. నియోజకవర్గంలో దాదాపు అన్ని రోడ్లు పూర్తి చేశామన్నారు. గత పాలకులు 30 ఏళ్లలో చేయలేనివి తాను నాలుగున్నరేళ్లలో చేసి చూపించామన్నారు. 2019 తర్వాత నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని గమనించాలని ప్రజలను సూచించారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల శివాజీ, అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కొండమీద వెంకటేశ్వర్లు, ఈద సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 75 తాళ్లూరు సర్పంచ్‌గా బాధ్యతల స్వీకారం

పెదకూరపాడు, జనవరి 28 ప్రభాతవార్త : 75 తాళ్లూరు గ్రామ సర్పంచ్‌గా భూతం నరసయ్య ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నూతన సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన భూతం నరసయ్యను దుశ్శాలువాతో అభినందించారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని, తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఈదా సాంబిరెడ్డి, సొసైటీ ఛైర్మన్ కల్లి శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి అల్లం భవాని, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ వజ్రాల శ్రీనివాసరెడ్డి, భూతం బాతబు, ఐనముక్కల సుధాకర్, నాగరాజు, దాసు, వెంకటరెడ్డి, జెడ్పీహైస్కూల్ ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి ఎస్.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పేదల జీవితాల్లో వెలుగులు నింపిన సిఎం

పెదకూరపాడు, జనవరి 28 ప్రభాతవార్త : పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం డ్వాక్రా మహిళల రుణాలను తీర్చి సిఎం వై.ఎస్.జగన్ ఎంతో మంది అక్క చెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపారని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. పెదకూరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో జరిగిన వైఎస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. పెదకూరపాడు మండలంలో 730 డ్వాక్రా సంఘాలకు రూ.6.63 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ మంచి చేయాలన్న సంకల్పం ఉంటే ప్రజలకు మంచి



జరుగుతుందన్నారు. ఇదే విషయాన్ని సిఎం వై.ఎస్.జగన్, తాను నమ్మామన్నారు. అందుకే నాలుగున్నరేళ్లలో ప్రజలకు మేలు చేయగలిగామన్నారు. దేశ చరిత్రలో మరే ముఖ్యమంత్రి చేయలేని పనులు సిఎం జగన్ చేశారన్నారు. కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు ఆపకుండా అమలు చేశారన్నారు. గతంలో చంద్రబాబు రుణమాఫీ, జాబులిస్తాం అని చెప్పి అధికారంలోకి రాగానే మాట తప్పారన్నారు. కానీ సిఎం జగన్ రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా సచివాలయ వ్యవస్థతో పౌర సేవలను గడప ముందుకే తెచ్చామన్నారు. కార్యక్రమం అనంతరం డ్వాక్రా మహిళలతో కలిసి నంబూరు శంకరరావు దంపతులు సిఎం వై.ఎస్.జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

తాడేపల్లి, జనవరి 28,ప్రభాతవార్త : నిడమర్రు గ్రామంలోని జెడ్పిహైస్కూల్లో మానవ సేవా సంస్థ నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మంగళగిరి వైసీపీ సమన్వయకర్త గంజి చిరంజీవి,తాడేపల్లి మంగళగిరి మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు దొంతిరెడ్డి వేమారెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సా ్థనిక ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు చేతుల మీదుగా ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ సేవా సంస్థ ద్వారా వంగర సురేష్‌కుమార్ ఎన్నో వేల మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగిందన్నారు.వంగర



సురేష్‌కుమార్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.ఈ సందర్భంగా గంజి చిరంజీవి మాట్లాడుతూ వంగర సురేష్‌కుమార్ అనేక గ్రామాల్లో చేస్తున్న మెడికల్ క్యాంపుకి ఎంతో ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు.నిడమర్రు గ్రామంలో ఈ మెగా వైద్యశిబిరంలో సుమారు 800మందికి పైగా ఉచితంగా వైద్యసేవలు అందించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,డాక్టర్ ప్రసాద్,డాక్టర్ శశిధర్,డాక్టర్ అనూష,డాక్టర్ ప్రత్యూష,డాక్టర్ అరుణ్‌కుమార్,డాక్టర్ వినోద్ తదితరులు పాల్గొని ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది.

# భవన నిర్మాణానికి సహకరిస్తా: ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, జనవరి 28,ప్రభాతవార్త: మండల ఆర్యవైశ్య సంఘం నిర్మించబోయే నూతన భవన నిర్మాణానికి తన వంతు సహకరిస్తానని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ స్పష్టం చేశారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం పొన్నూరు మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటి ప్రమాణస్వీకార మహోత్సవంలో నరేంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అధికారం వున్నా లేకున్నా ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయడమే తన తండ్రి ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి ఆదేశమన్నారు. ఈ ప్రాంత ప్రజానీకానికి, మరీ ముఖ్యంగా ఆర్యవైశ్య మిత్రులతో అవినాభావ సంబంధం ఉందన్నారు. ధూళిపాళ్ళ కుటుంబం ఎప్పుడూ ఆర్యవైశ్యులకు అండగా ఉంటుందన్నారు.



అయితే ఇక్కడ రాజకీయాలు మాట్లాడకూడదు కానీ అంటూనే మనం సమాజంలో ఉన్నాం...ఇటీవల కాలంలో ఎన్నో సంఘటనలు జరిగాయి....అయితే ఎవరూ ముందుకు రాకపోవడం నాకు చాలా బాధ కలిగించిందన్నారు. మన ప్రజాస్వామ్యంలో ఉన్నాం...ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ఆర్యవైశ్యులు వ్యాపారాలు చేసుకొంటూ జీవనం సాగిస్తుంటారు. ప్రతి నిత్యం ఎంతో మంది ప్రజలతో సత్‌సంబంధాలు కలిగి ఉంటారు. ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ధర్మోరక్షతి రక్షత: అని మన హైందవ ధర్మం చెప్తున్నదని చెప్పారు. రానున్న రోజుల్లో మంచి పాలన కోసం ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి టిడిపిని గెలిపించి న్యాయాన్ని, ధర్మాన్ని కాపాడాలని కోరారు. అనంతరం నరేంద్రకుమార్‌ను ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు శాలువాతో, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలపాటి వెంకటేశ్వరగుప్తా, సంకా బాలాజి గుప్తా, బాపనపల్లి ప్రభాకర లక్ష్మీప్రసాదరావు, వనమా వేణుగోపాలరావు, గుడివాడ వేణుగోపాల్ అవ్వారు వెంకటేశ్వరరావు, మద్ది పద్మజ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటి సభ్యులు వీరే:

మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బొలిశెట్టి రోశయ్య గుప్త, గౌరవాధ్యక్షుడిగా కూనల సాయిబాబు, ప్రధాన కార్యదర్శిగా గుడివాడ పద్మశేఖర్, అదనపు కార్యదర్శి తొలుపులూరి తులసీ వెంకటరామారావు, కోశాధికారిగా ఆలపాటి సాంబశివరావు,కోఆర్డినేటర్‌గా తాటికొండ ఉమామహేశ్వరరావు అదనపు కోశాధికారిగా పొట్టా జయప్రకాష్ తదితరులు ప్రమాణస్వీకారం చేశారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



పొన్నూరు, జనవరి 28,ప్రభాతవార్త: వ్యాపారాలు నిర్వహించే వారు తప్పని సరిగా తూకాలను సక్రమంగా నిర్వహించకపోతే కఠిన చర్యలు తీసుకొంటామని తెనాలి డివిజన్ తూనికల కొలతల ఇన్‌స్పెక్టర్ శేషసాయి హెచ్చరించారు. ఆదివారం పట్టణంలో పలు మార్గాలలో చేపలు, మాంసం విక్రయించే వ్యాపారుల తూకాలను తనిఖీ చేశారు. ఎనిమిది మందికి సంబంధించిన కాటా మిషన్లు వ్యత్యాసం ఉండడంతో వారికి అపరాధ రుసుము విధించారు. నిబంధనల ప్రకారమే నడుచుకోవాలన్నారు. వినియోగదారులను కాటాల్లో వ్యత్యాసంతో మోసగించడం చట్టరీత్యా నేరమన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంటి వారికైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అనాథలకు చేయూతనివ్వాలి

పొన్నూరు, జనవరి 28,ప్రభాతవార్త: అనాథలను, అభాగ్యులను అక్కున చేర్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తహశీల్దార్ కోటంరాజు వెంకట గోపాలకృష్ణ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని నారాకోడూరు గ్రామంలో ఉన్న అనాథశ్రమంలో ఆదివారం రెవెన్యూ సిబ్బంది మొత్తం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపాదించిన సొమ్ములో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఖర్చు చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. మానవ సేవే మాధవ సేవ అన్నట్లుగా ఆపదలో ఉన్న మానవులకు సేవ చేస్తే స్వయాన ఆ భగవంతునికి సేవ చేసినట్లేనన్నారు. చిన్నారులతో కలిసి మెలిసి ఆటలు ఆడారు. పాటలు పాడారు.



చిన్న చిన్న కథలు చెప్పి వారిలో ఉత్సాహాన్ని, ఆనందాన్ని నింపారు. వారికి ఆహారపదార్థాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాబూరావు, మండల సర్వేయర్ వీరాంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ కె.సాల్మన్‌రాజు, విఆర్వోలు ఆర్.వెంకట్, సాంబశివరావు, కంప్యూటర్ ఆపరేటర్ గోపిశెట్టి అశోక్, వార్డెన్ పి.రమేష్, అటెండర్ రాజేందర్ తదితరులున్నారు.

## జూదరులపై ఉక్కుపాదం : అర్బన్ ఎస్ఐ

పొన్నూరు, జనవరి 28,ప్రభాతవార్త: పేకాట, కోడి పందాలు, కోత ముక్కాట, తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉక్కుపాదం మోపుతామని అర్బన్ ఎస్సై బి.రామబ్రహ్మం హెచ్చరించారు.పట్టణంలోని ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వెనుకవైపు ఉన్న పొలాల్లో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ముగ్గురుని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.10,700నగదు స్వాధీనం చేసుకొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## అంగన్‌వాడీల 42 రోజుల పోరాటం చిరస్మరణీయం

కొల్లిపర,జనవరి 28 ప్రభాతవార్త: అంగన్‌వాడీల 42 రోజుల పోరాటం చిరస్మరణీయమని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ అన్నారు.ఆదివారం మండల కేంద్రం కొల్లిపరలో అంగన్‌వాడీల అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.అంగన్‌వాడీల మండల కమిటీ అధ్యక్షురాలు గెడ్డం నిర్మలాజ్యోతి అధ్యక్షతన జరిగిన సభలో నేతాజీ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల 12 కోర్కెల్లో 11 కోర్కెలు ఆమోదించగా 12 వ కోర్కెను జూన్ నెలలో వేతనం పెంచేందుకు హామీ ఇచ్చిందన్నారు.సభలో రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి,సీఐటీయూ జిల్లా నాయకులు కె.బాబుప్రసాద్,కోటా చంద్రశేఖర్,షేక్ హుస్సేన్‌వలి,అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి దీప్తి మనోజా,ఏవీఎన్ కుమారి,పిన్నమనేని పావని తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ సమాచార చట్టం గురించి తెలుసుకోవాలి

కొల్లిపర,జనవరి 28 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ సమాచార చట్టం గురించి తెలుసుకోవాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు రామిరెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రం కొల్లిపర శ్రీసాయిబాబా మందిరంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా ద్వితీయ మహాసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు భీమవరపు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రధాన కార్యదర్శి దర్శి శీర్ల లాల్‌చంద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఐక్యవేదిక సభను నెల నెలా ఏర్పాటు చేసుకోవాలన్నారు.అనంతరం రాష్ట్ర కోర్‌కమిటీ సభ్యులు కోటా ప్రసాద్‌శివరావు,పారేపల్లి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు .ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక అధ్యక్షుడుగా వింతా వేణుగోపాలరెడ్డి,ప్రధానకార్యదర్శిగా శెట్టి రామకృష్ణ,కోశాధికారిగా దివ్వెల ఏడుకొండలను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు తీయగూర రాజశేఖర్‌రెడ్డి,కొండా కిషోర్‌రెడ్డి,మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,వంగా సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చక్రాయపాలెంలో శ్రీగంగానమ్మ కొలుపులు

కొల్లిపర,జనవరి 28 ప్రభాతవార్త: మండల పరిధిలోని చక్రాయపాలెంలో శ్రీగంగానమ్మ అమ్మవారి కొలుపులు ఆదివారం అత్యంత కన్నుల పండువగా నిర్వహించారు.గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.పెద్దలు,పిల్లలు,మహిళలు మెడలో గారెలు,బూరెలు దండలు వేసుకుని,మొలకెత్తిన గింజలు మూకుళ్ళను అడుగులు మడుగులు పాటిస్తూ శ్రీగంగానమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకుని సుఖశాంతులతో వర్ధిల్లాలంటూ పూజలు నిర్వహించారు.మహిళలు పొంగళ్ళు నిర్వహించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రవీంద్రరెడ్డి ఆలయం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు.



# మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 విజేత వల్లభనేని వెంకట్రావు యూత్

### --ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను తిలకించి స్వయంగా బహుమతులు అందజేసిన నారా లోకేష్

మంగళగిరి, జనవరి 28,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నారా లోకేష్ క్రీడాప్రాంగణంలో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 పోటీల్లో తాడేపల్లికి చెందిన వల్లభనేని వెంకట్రావు యూత్ జట్టు విజేతగా నిలిచింది.ఆదివారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో డిజే 2024 జట్టు 54పరుగులతో విజయం సాధించి మూడవ స్థానంలో నిలిచింది.మధ్యాహ్నం వల్లభనేని వెంకట్రావు యూత్ వర్సెస్ అన్‌స్టాపబుల్ మధ్య ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వల్లభనేని వెంకట్రావు యూత్



జట్టు గెలుపొందింది.నియోజకవర్గ నాయకులు ఇరుజట్ల క్రీడాకారులను పరిచయం చేసుకోగా,జాతీయ గీతాలాపనతో ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు.మా ్యచ్ 15ఓవర్లకు నిర్వహించగా తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన వల్లభనేని వెంకట్రావు యూత్ 10వికెట్లు కోల్పోయి 91పరుగులు చేసింది.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అన్‌స్టాపబుల ్ క్రికెటర్స్ జట్లు 8వికెట్లు కోల్పోయి 83పరుగులు చేసింది.ఎంపీఎల్ ఫైనల్స్ సందర్భంగా నారా లోకేష్ క్రీడా ప్రాంగణం ఆదివారం సందడిగా మారింది.అన్ని మ్యాచ్‌ల్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకరులకు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్‌చంద్ సహకారంతో రూ.2వేల నగదు బహుమతి,ట్రోఫి,క్రీడాకారులందరికి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో రూ.2లక్షలు,రూ.1లక్ష,రూ.50వేల ప్రైజ్‌మనీ తో అద్భుతంగా క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో శ్రీకాకుళం ఎంపి కింజరపు రామ్మోహననాయుడు,పొలిట్‌బ్యూరో సభ్యులు వంగలపూడి అనిత,రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్,ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ,జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్,మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు,నందం అబద్దయ్య,తమ్మిశెట్టి జానకీదేవి,పోతినేని శ్రీనివాస్,నియోజకవర్గ టిడిపి జనసేన నాయకులు,క్రీడాభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన కృష్ణయ్యపాలెం గ్రామ మాజీ ఎంపిటిసి


మంగళగిరి, జనవరి 28,ప్రభాతవార్త : కృష్ణాయపాలెం గ్రామమాజీ ఎంపిటిసీ టిడిపికి చెందిన రాచకొండ వెంకాయమ్మ ఆదివారం వైసీపీలో చేరారు.మంగళగిరి నగరంలోని ఆర్ ఆర్ కనె ్వన్షన్ హాల్లో ఆమెకు పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ గంజి చిరంజీవి పార్టీ కండువా కప్పి వైసీపీలోనికి ఆహ్వానించారు.అదే గ్రామంలోని టిడిపికి చెందిన 50కుటుంబాల వారు వైసీపీలో చేరినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు.అనంతరం రాచకొండ వెంకాయమ్మ మాట్లాడుతూ,రాష్ట్ర



ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టి అమలుచేస్తున్న నవరత్నాల సంక్షేమ పథకాలు నచ్చి గంజి చిరంజీవి నాయకత్వంపై నమ్మకంతో ఆపార్టీలో చేరినట్లు చెపా ్పరు.రానున్న ఎన్నికల్లో చిరంజీవి గెలుపుకు తనవంతు కృషిచేస్తానని ఆమె స్పష్టంచేశారు.రాచకొండ చిరంజీవి ,దేవరాజు,పద్మావతి,శ్రావణి,పూజిత,గజ్జలకొండ వెంకటేశ్వరరావు,కోటేశ్వరరావు, సురేష్, హేమంత్,తదితరులు వైసీపీలో చేరగా ఈపూరి ఆదాం,పార్టీ మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు వైసీపీ ఎర్రబాలెం అధ్యక్షులు గుండాల శ్రీను,సునీల్,తదితర పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

## సాంబశివరావు,సీనియర్ వైఎస్సార్ టెన్నిస్ విజేతలు

గుంటూరు స్పోర్ట్ ్స, జనవరి 28,ప్రభాతవార్త : స్థానిక నల్లపాడులోని కైలాసగిరి రోడ్డులో గల క్రిష్ణా టెన్నిస్ కోర్టుల్లో జరిగిన 40+పురుషుల డబుల్స్ పోటీల్లో గుంటూరు నార్త్‌క్లబ్‌కి చెందిన ఎన్.సాంబశివరావు సీనియర్ వైఎస్సా ర్ జట్టు డాక్టర్ అన్వర్ కె.చంద్రశేఖర్ జట్టుపై 9-4స్కోరుతో గెలుపొంది విన్నర్సు టైటిల్స్‌ను సాధించారు.అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత ్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కృష్ణా టెన్నిస్ కోర్ట్స్ అధినేత ఎన్.క్రిష్ణ విజేతలకు ట్రోఫిలను



బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తమ టెన్నిస్ కోర్టుల్లో టెన్నిస్ టోర్నమెంట్‌లను నిర్వహించి టెన్నిస్ క్రీఢాభివృద్ధికి తమ వంతు కృషిచేస్తామని తెలిపారు.కార్యక్రమంలో టెన్నిస్ శిక్షకులు కుమార్,నరసింహం,జయకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశానికి హాజరైన నారా లోకేష్, తెదేపా శ్రేణులు

గుంటూరు,జనవరి 28,ప్రభాతవార్త : గుంటూరు ఎంపిగా గల్లా జయదేవ్ అందించిన సేవలు మహోన్నతమైనవని,గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ కొనియాడారు.గడచిన పదేళ్ళుగా తెలుగుదేశంపార్టీ ఎంపిగా గుంటూరు పార్లమెంట్ సభ్యులుగా జయదేవ్ గల్లా ప్రత్యేక హోదా,పోలవరం మరియు రాష్ట్ర హక్కుల కోసం పోరాడిన తీరు నేటి



యువతకు ఎంతో స్ఫూర్తి దాయకమని అన్నారు. జయదేవ్ ప్రత్యక్ష రాజకీయాలనుండి తాత్కాలికంగా ని ష్క్రమిస్తూ "కృతజ్ఞతాభివందనం"పేరుతో గుంటూరులోని శ్రీ కన్వెన్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుచేసిన నేపథ్యంలో రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో జయదేవ్ గల్లా పార్లమెంట్‌లో ప్రత్యేకహోదా విభజన హామీల కోసం గళం విపి ్పన చిత్రాలు,అమరావతి రాజధానికోసం రైతుల పోరాటంలో ఎదుర్కొన్న విచారక సంఘటనలను గుంటూరు పార్లమెంట్ పరిధిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు భారీ సైకత శిల్పంలో పొందుపరిచి గల్లా జయదేవ్ భారీ సైకత శిల్పాన్ని ప్రత్యేకంగా అంతర్జాతీయ సైకత శిల్పి ఆకునూరు బాలాజీ వరప్రసాద్ చే రూపొందించి ప్రదర్శనలో ఉంచారు.గుంటూరు పార్లమెంట్ సభ్యులు జయదేవ్‌తో పాటు శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు,గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్,అర్బన్ టిడిపి అధ్యక్షులు డేగల ప్రభాకర్,గుంటూరు పశ్చిమ టిడిపి ఇన్‌చార్జీ కోవెలమూడి రవీంద్రలతో పాటు టిడిపినేతలు,అమరావతి రైతులు,సభకు హాజరైన వేలమంది ప్రజలు సందర్శించి హర్షం వ్యక్తంచేశారు.

# సస్పెన్స్‌డ్రామా థ్రిల్లర్ ‘బహుముఖం’

టాలీవుడ్‌లోన్యూ ఏజ్ ఫిల్మ్ మేకర్స్ డిఫరెంట్స్ జోనర్స్ ప్రయోగాలు చేస్తున్నారు. తెలుగు సినిమాలోతనదైనముద్ర వేయటానికి సిద్ధమవుతున్నారు. హర్షివ్ కార్తీక్ ప్రధాన పాత్ర పోషించటంతోపాటు రచన, నిర్మాణం, దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రానికి బహుముఖం అని టైటిల్ పెట్టారు. గుడ్, బ్యాడ్ అండ్ యాక్టర్ అనేది ట్యాగ్‌లైన్.. ఈసస్పెన్స్‌డ్రామా థ్రిల్లర్ అట్లాంటా. మాకాన్, కాంటన్, జార్జియా యుఎస్ఎ పరిసర ప్రాంతాల్లో చిత్రీక రిస్తున్నారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో హర్షివ్‌నన కార్తీక్ కాంప్లెక్స్ క్యారెక్టర్‌లో కన్పిస్తు న్నారు. ముఖంలో ఒకవైపు నుదుటిపై విభూదతో నీలం రంగు వేయబడి ఉండా, మరోవైపు అతన్ని స్టైలిష్ అవతార్‌లోచూపిస్తోంది. కంటినుంచి కన్నీరు కారుతుంటే, మరోవైపు ఆనందం కన్పిస్తోంది. అతని చేతులు లాక్ చేయబడి ఉన్నాయి. ఈపోస్టర్ పాత్ర విలక్షణ స్వభావాన్ని చూపిస్తోంది.. స్వర్ణిమా సింగ్, మరియా మార్టినోవా ఈచిత్రంలో హీరోయిన్లు.. క్రిస్టల్‌మౌంటైన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోంది.. అరవింద్‌రెడ్డి సహనిర్మాత.. శ్రీచరణ్ పాకాల బ్యాగ్రౌండ్‌స్కోర్, మణి కళ్యాణ్ సంగీతం అందిస్తున్నారు. త్వరలో ఈచిత్రం విడుదల కానుంది.




# గోపీచంద్, శ్రీను వైట్ల కాంబినేషన్‌లో..



దర్శకుడు శ్రీను వైట్ల ప్రస్తుతం మ్యాచోస్టార్ గోపీచంద్‌తో ఓ హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను రూపొందిస్తున్నారు. ఈసినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఇప్పటి వరకు ఇటలీలో ఒక షెడ్యూల్, మరో షెడ్యూల్ గోవాలోపూర్తిచేశారు. ఆదివారం గోపీచంద్, ఇతర తారాగణంతో హిమాలయాల్లోని కొన్ని అద్భుతమైన ప్రదేశాల్లో కీలకమైన, లెంగ్తీ షూటింగ్ షెడ్యూల్‌ను స్టార్ట్‌చేశారు.. ప్ర ముఖ డిస్ట్రిబ్యూటర్ ,ఎగ్జిబిటర్ వేణు దోనేపూడి ఈ ప్రాజెక్టుతో చిత్ర నిర్మాణంలోకి ఎంట్రీ ఇస్తునానరు. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై అత్యు న్నత సాంకేతిక ప్రమాణాలతో భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. శ్రీను వైట్ల పలు బ్లాక్‌బస్టర్స్‌తో అనుబంధం ఉన్న గోపీమోహన్ స్క్రిప్టును అందిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అంది స్తున్నారు.

# ‘ఉత్సవం’ సూపర్ డూపర్ హిట్ అవుతుంది: బ్రహ్మానందం

దిలీప్ ప్రకాష్, రెజీనాకసాంద్రప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ఉత్సవం.. అర్జున్ సాయి దర్శకత్వం వహిస్తునానరు. హార్న్ బిల్ పిక్చర్స్ పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది. ఆదివారం సినిమా టీజర్‌ను విడుదల చేఆరు. హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, ప్రముఖ నిర్మాత ఎఎం రత్నం ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. బ్రహ్మానందం మాట్లాడుతూ, నటులు, నట జీవితం అంటే నాకు ఒక ఎమోషనల్



ఎటాచ్‌మెంట్ అన్నారు. చివరి వరకు మిలిగేది కళ మాత్రమే అనానరు. కళాకారులందరినీ ఒక్కచోటికి చేర్చి వీరిపై ఒక సినిమాచేయాలనే ఆలోచన చేసేన దర్శకుడు అర్జున్‌సాయిని అభినం దిస్తున్నానని తెలిపారు. ఇలాంటి సినిమాలు ఎన్నుకోవాలంటే ధైర్యంతోపాటు సినిమాటిక్‌గా చెప్పే నేర్పుకావాలన్నారు.. ఇంత మంది నటీనటుల్ని ఒక్కచోటికి చేర్చి చాలా అద్భుతంగా ఈచిత్రాన్ని తీశారన్నారు.. అందరూ మంచి నటన కనబర్చారన్నారు. నిజంగా ఈసినిమా ఒక ఉత్సవంలా ఉంటుందన్నారు.. కచ్చితంగా సూపర్‌డూపర్ హిట్ అవుతుందన్నారు. విభిన్నమైన కథలను ప్రేక్షకులు ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో హీరో దిలీప్ , ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం, దర్శకుడు అర్జున్ సాయి, ప్రముఖ నటుడు ఎల్‌బి శ్రీరామ్, అనూప్ రూబెన్స్ తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటో లుక్: సన్నీలియోన్


# దక్షిణాది సూపర్‌స్టార్‌తో మూవీ



బాలీవుడ్ ప్రముఖ నిర్మాత, దర్శకుడు కరణ్‌జోహార్,,.తాజాగా నిర్మిస్తున్న చిత్రంగురించి ఆసక్తికరమైన సమాచారం అందించారు.. దీనికి సంబంధించి ఇండైరెక్ట్‌గా వెల్లడించారు. కొన్ని సూచనల ద్వారా వివరాలను అంచనా వేయండి అంటూ ప్రేక్షకులను, సినీ అభిమానులను కోరారు.. ఈచిత్రంలో సౌత్‌లోసూపర్‌స్టార్ ఇపుడు పాన్ ఇండియా జగ్గర్‌నాట్‌ను అందించారని తెలిపారు. నటి విషయాని కొస్తే ఆమె చాలా ఇష్టపడే హీరోయిన్ అని అనానరు. ఏడాదిగా ఈచిత్రాన్ని చిత్రీకరిస్తున్నట్టు చిత్ర నిర్మాత విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇందులో ఆసక్తికరమైన విషయం ఏంటంటే దర్శకుడు తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన కీలక అంశాలు యూనిట్‌కు కూడా తెలియకపోవటం విశేషం.. ఈచిత్రం త్వరలోతెరపైకి కానుందని తెలిసింది.. వివరాలను సరిగ్గా ఊహించినవారు యూనిట్‌తోపాటు సినిమా కు సంబంధించిన గ్లింప్స్‌నుచూసే అవకాశం ఉంటుందని తెలిపారు. కరణ్ జోహార్ విడుదల చేసిన ఈ ప్రకటన తో ఇందులో నటీనటులు ఎవరనేది ఆసక్తికరంగా మారింది.

# ‘కిస్మత్’ ఆకట్టుకునేలా ఉంటుంది

నరేష్ అగస్త్య, అభినవ్ గోమఠం, విశ్వదేవ్ ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం కిస్మత్.. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అధీరా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. శ్రీనాధ్ బాదనేని దర్శక త్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో అవసరాల శ్రీనివాస్ కీలకపాత్రలో నటిస్తున్నారు. రాజు నిర్మిస్తున్న ఈచిత్రానికి సిహెచ్ భాను ప్రసాద్ సహనిర్మాత.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచినచంది.. ఈచిత్రం ఫిబ్రవరి 2న విడుదల కానుంది ఈనేపథ్యం లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. అభినవ్ గోమఠం మాట్లాడుతూ, ఈచిత్రంలో భాగం



కావటం ఆనందంగాఉందన్నారు. దర్శకుడు చెప్పిన కథ చాలా నచ్చిందన్నారు. ఈసినిమాలో నటించటం ఆనందంగా ఉందన్నారు. ఈ క్రెడిట్ దర్శకుడిడే అని తెలిపారు. దర్శకుడు చాలా క్లారిటీతోరూపొందించినట్టు తెలిపారు.. ఇదొక క్రైమ్ కామెడీ మూవీ అన్నారు. ఇది కచ్చతంగా అలరిస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడుశ్రీనాధ్, అవసరాల శ్రీనివాస్, విశ్వదేవ్, సంగీత దర్శకుడు మార్క్ కే రాబిన్ తదితరులు మాట్లాడారు.

# ‘బాబూ జగజ్జీవన్‌రామ్’ బయోపిక్ ముచ్చట్లు

బాబూ జగజ్జీవన్‌రామ్ జీవితచరిత్ర ఆధారంగా దిలీప్‌రాజా దర్శకత్వంలోతాజాగా రూపొందుతున్న బయోపిక్ ‘బాబూజి’ షూటింగ్ శరగేంగా జరుగుతోంది.. ఈచిత్రం దేశ చలనచిత్ర చరిత్రలోచిరస్థాయిగా మిగిలిపోతుందని జగజ్జీవన్‌రామ్ కుమార్తె మీరాకుమార్ కుమారుడు డఆక్టర్ అన్షుపల్ అవిజిత్ అన్నారు. ఆదివారం తెనాలిలో షూటింగ్‌కు ఆయనక్లాప్ ఇచ్చారు. జగజ్జీవన్‌రామ్ పాత్రను చూస్తుంటే వాస్తంగా నిజమైన వ్యక్తినిచూసిన అనుభూతికలుగుతోందన్నారు.. సమర్ధుడైన దర్శకుడు దిలీప్‌రాజా కావటంతో ఈసినిమా పాన్‌ఇండియా సినిమాగా నిలిచిపోతుందన్నారు. దర్శకుడు దిలీజ్‌రాజా మాట్లాడుతూ, మాటలు చెప్పేకంటే చేతల్లో సినిమాను చూపిస్తామన్నారు. హిందీ,తెలుగు,తమిళ,కన్నడ,మలయాళీ భాషల్లో డబ్బింగ్ చేస్తామని తెలిపారు. ఏ జన్మలోచేసుకున్న పుణ్యమోఈ జన్మలో జగజ్జీవన్‌రామ్ పాత్ర దొరికిందని టైటిల్‌రోల్ పోషిస్తున్న మిలటరీ ప్రసాద్ అన్నారు. తాజా షెడ్యూల్‌లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన నటుడు అమీర్ చౌదరి, దేవిశెట్టి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సిఎంను కలిసిన టిఎఫ్‌ఐ ప్రతినిధులు

తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఆదివారం తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాదించిన సిఎం రేవంత్‌రెడ్డిని ఈసందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా పరిశ్రమకు చెందిన పలు కీలక



అంశాలపై చర్చించారు.. తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు దిల్ రాజు, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు కెఎల్ దామోదర ప్రసాద్, మండలి కార్యదర్శి వివైఎస్ చౌదరి, తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు సునీల్ నారాయణ, కార్యదర్శి కె.అనుపమారెడ్డి, ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, కార్యదర్శి దొర, ప్రొడ్యూసర్స్ గిల్డ్ అధ్యక్షుడు పివీరవి కిశోర్, కోశాధికారి బాపినీడు, సుప్రియ తదితరులు ఉన్నారు.

# ‘హను-మాన్’ అద్భుత విజయం ప్రేక్షకులదే: యూనిట్

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ. హను-మాన్.. యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా ప్రైమ్ షో ఎంటర్‌టైన మెంట్స్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈచిత్రం అద్భుత విజయం అందుకుంది. ఈనేపథ్యంలో యూనిట్ గ్రాటిట్యూడ్ మీట్ నిర్వహించింది.. దర్శకుడు ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, నిరంజన్‌గారి నిర్మాత దొరకటం మా అదృష్టం అన్నారు. చాలా గ్రాండ్‌గా అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని సపోర్ట్‌చేశారన్నారు. తాను తేజ చాలా కాలంగా జర్నీ చేస్తున్నామన్నారు. తేజ చాలా మంచి యాక్టర్ అనానరు. కష్టపడి పనిచేశాడన్నారు.




ప్రేక్షకుల నుంచి మంచిస్పందన రావటం ఆనందంగా ఉందనానరు. ఈసినిమాతోతను సూపర్ హీరో అయ్యాడన్నారు. ప్రేక్షకులందరి రుణం జై హనుమాన్‌తో తీర్చుకోబోతున్నానని అన్నారు.. ఈచిత్రం హనుమాన్‌కు వందరెట్లు ఉండబోతోందని తెలిపారు.. ఇంటర్నేషనల్ సినిమా చేయటానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు.. మంచి సినిమా తీసి పరిశ్రమ మేలుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. హీరో తేజ సజ్జ మాట్లాడుతూ, ఈసినిమా కోసం టీం కష్టపడి పనిచేసిందన్నారు. మంచి అవుట్‌పుట్ వచ్చిందన్నారు. వరలక్ష్మిగారు ఈచిత్రంలో భాగం కావటం ఆనందంగా ఉందన్నారు. అమృత అద్భుతంగా తన పాత్రను చేసిందన్నారు. ఈసినిమా కోసం పనిచేసిన వారికి ధన్యవాదాలు అన్నారు. హీరోయిన్ అమృత అయ్యర్ మాట్లాడుతూ, ఈచిత్రంలో భాగం కావటం ఆనందంగా ఉందన్నారు. అందరూ హనుమాన్ మీనాక్షి అంటున్నారని తెలిపారు. దర్శకుడు, మేకర్స్‌కు ధన్యవాదాలు అని తెలిపారు. కార్యక్రమంలో వరలక్ష్మీశరత్‌కుమార్, నిర్మాత నిరంజన్‌రెడ్డి, నిర్మాత చైతన్య తదితరులు మాట్లాడారు.


# ‘భామాకలాపం’2 టీజర్ రెడీ

హీరోయిన్ ప్రియమణి ప్రధాన పాత్రలో 2022లో ఆహా వీడియోలోప్రీమియర్‌గా వచ్చిన భామా కలాపం ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.. ఈచిత్రానికి సీక్వెల్‌గా భామాక లాపం 2 త్వరలో ఆహాలో విడుదల కానుంది.. ఫస్ట్‌పార్ట్‌కి దర్శకత్వం వహించిన అభిమన్యు దీనికి కూడ దర్శకత్వం వహిస్తు న్నారు.. కాగా ఈచిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను ఇటీవలే విడుదల చేశారు. జనవరి 30న సినిమా టీజర్‌ను విడుదల చేయనున్నట్టు ఓటిటి ఫ్లాట్‌ఫామ్ తాజాగా వెల్లడించింది.. అలాగే టీజర్‌తేదీని వెల్లడించేందుకు పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈచిత్రంవిడుదల తేదీ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు.. డ్రీమ్ ఫార్మర్స్ బ్యానర్‌పై బాపినీడు బి, సుధీర్ ఈదర ఆహాతో కలిసి నిర్మిస్తున్నారు. ప్రశాంత్ ఆర్.విహారీ సంగీతం అందిస్తున్నారు.



# విశ్వక్‌సేన్ ‘గామి’ ఫస్ట్‌లుక్

మాస్ క దాస్ విశ్వక్‌సేన్ ప్రేక్షకుల్లో తనదైన ముద్ర వేసుకున్నారు.. కమర్షియల్ ఎంటర్‌టైనర్ లు చేయటంతోపాటు యూనిక్ కాన్సెప్ట్ చిత్రాలతో ప్రయోగాలు చేస్తున్నారు. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో ఆయన నటిస్తునన ప్రతిష్టాత్మక చిత్రం గామి.. కారీనతక్ కూల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈ అడ్వెంచర్ డ్రామాను వి.సెల్యూలాయిడ్ సమర్పి స్తోంది. తాజాగా మేకర్స్ హైదరాబాద్ కామిక్ కాన్‌లోఫస్ట్‌లుక్‌ను విడుదలచేశారు.. అఘోరా గెటప్‌లో విశ్వక్‌సేన్ ఆశ్చర్యపరిచారు. చుట్టూ చాలా మంది అఘోరాలు అతన్ని తాకటానికి ప్రయత్నిస్తారు.. పోస్టర్ టెర్రిఫిక్‌గా ఉంది. డార్క్ మిస్టీరియస్ ఫీలింగ్‌ను కల్గిస్తోంది.. ఆడియెన్స్‌లో క్యూరియాసిటీని క్రియేట్ చేస్తోంది. ఈచిత్రంలో ఆయన శంకర్ అనే అఘోరాగా కన్పించనున్నారు.. దర్శకుడు మాట్లాడుతూ, ఈచిత్రంలో అఘోరా సెటప్‌తో పాటు, రెండు విభిన్నమైన సెటప్‌లు ఇతర పాత్రలు ఉన్నాయన్నారు. ప్రమోషన్స్‌లో వాటి గురించి రివీల్ చేస్తామని తెలిపారు.చాందిని చౌదరి హీరోయిన్‌గానటిస్తోంది.. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు.



## 'ఇండియా' కూటమి నుంచి

# నితీష్ నిష్క్రమణకు కారణం?



## కాంగ్రెస్ విధానాలపై జెడియు ఆరోపణలు

**పాట్నా, జనవరి 28:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఇండియా కూటమి నుంచి వైదొలుగుతున్నట్లు తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. అయితే, ఇండియా కూటమి నుంచి నితీష్‌కుమార్ నిష్క్రమించడానికి బలమైన కారణం ఉందని జనతాదళ్ (యునైటెడ్) జెడియు చెబుతోంది. దీనంతటికీ కారణం కాంగ్రెస్ పార్టీనే అని జెడియు నేతలు ఆరోపిస్తున్నారు. ప్రతిపక్ష కూటమి నాయకత్వాన్ని హైజాక్ చేయాలని కాంగ్రెస్ భావిస్తోందని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. ఈ కుట్రలో భాగంగానే.. మమతాబెనర్జీ సహాయంతో కూటమి తరఫున ప్రధానమంత్రిగా మల్లికార్జున ఖర్గే పేరు ప్రతిపాదించారని జెడియు ముఖ్య నేత కెసి త్యాగి ఆరోపించారు.

'ఇండియా కూటమి నాయకత్వాన్ని కాంగ్రెస్ హైజాక్ చేయాలనుకుంది. డిసెంబరు 19న జరిగిన సమావేశంలో.. ఇండియా కూటమికి నాయకత్వం వహించడానికి మల్లికార్జున పేరును ప్రధానమంత్రిగా ప్రతిపాదించారు. గతంలో జరిగిన సమావేశంలో ప్రధాని అభ్యర్థి ఎవరనేది ముందుగా ప్రకటించకుండానే ఇండియా కూటమి పనిచేస్తుందని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఇప్పుడు ఆ నిర్ణయాన్ని తుంగలోకి తొక్కారు.' అని జెడియు పార్టీ సీనియర్ నాయకుడు చెప్పారు.

**సీట్ల పంపకాలపై కాలయాపన..**

'సీట్ల పంపకాల విషయాన్ని ఎటూ తేల్చకుండా నాన్చుతూ వచ్చింది. ఈ విషయాన్ని లాగుతూనే వస్తోంది. సీట్ల పంపకాన్ని త్వరగా పూర్తి చేయాలని అనేక సందర్భాల్లో చెప్పినా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదు. ఇండియా కూటమి వద్ద బిజెపికి వ్యతిరేకంగా పోరాడే ప్రణాళికలు లేవు' అని ఆయన చెప్పుకొచ్చారు. ఇక, ఇండియా కూటమి ప్రధానమంత్రిగా మల్లికార్జునఖర్గే పేరును తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ప్రతిపాదించారని , నితీష్ కుమార్ కన్వీనర్ పదవిని తిరస్కరించడంతో ఖర్గేను ప్రతిపక్ష కూటమి చైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నారని జెడియు చెబుతున్నారు. మహాఘట్‌బంధన్ కూటమిలో నితీష్ కుమార్‌ను అగౌరవపరిచారని, నితీష్ తన ఉనికి కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారని నేతలు వెల్లడించారు.

**కాంగ్రెస్ ఫైర్..**

నితీష్‌కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడంతోపాటు.. ఇండియా కూటమి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాంరమేష్ మాట్లాడుతూ.. నితీష్‌కుమార్ నిష్క్రమణతో ఇండియా కూటమికి వచ్చే ముప్పు ఏమీ లేదన్నారు. నితీష్‌ను ఊసరవెల్లితో పోలుస్తూ తీవ్ర విమర్శలు చేశారు. నితీష్‌కుమార్ ఊసరవెల్లితో పోటీ పడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. ఇండియా కూటమి నిర్వహించిన అన్ని సమావేశాలకు ఆయన హాజరయ్యారని, ఆయనకు చాలా ప్రాధాన్యత ఇచ్చామని జైరాంరమేష్ చెప్పారు.

'ఎన్నికలు సమీపిస్తున్నాయి. భారతదేశ భవిష్యత్ ప్రమాదంలో ఉంది. కానీ, ఇండియా కూటమి భవిష్యత్‌కు వచ్చిన ఢోకా ఏమీలేదు. బిజెపి కొనసాగితే.. ఆ ప్రభుత్వం చాటున ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం కొనసాగితే ఒక సమాజంగా, ఒక దేశంగా భారతదేశం భవిష్యత్ ప్రమాదంలో పడిపోతుంది' అని జైరాంరమేష్ పేర్కొన్నారు. నితీష్ పోతే వచ్చే నష్టమేమీ లేదని, ఇండియా కూటమి మరింత బలోపేతమవుతుందన్నారు.

**మమత లేకుండా కూటమి లేదు..!**

ఇదే సమయంలో మమతాబెనర్జీపైనా జైరాం రమేష్ ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. ఇండియా కూటమి మరింత బలపడుతుందని మమతా బెనర్జీ స్వయంగా చెప్పారని పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి లేకుండా ఇందియా కూటమిని ఊహించుకోలేమని ఆయన అన్నారు. కాగా, భారత్ జోడో న్యాయ్ యాత్రపై నితీష్ అంశం ఏమాత్రం ప్రభావం చూపబోదని ఆయన అన్నారు. బీహార్ ప్రజలు నితీష్‌కు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. నితీష్‌కుమార్, బిజెపి మహాఅయితే ఒకటి రెండు రోజులు వార్త కథనాల్లో టాప్‌లో ఉంటారు. ఆ తర్వాత ప్రజలే వారికి బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు.



## శ్రీరాముడిపాలన రాజ్యాంగ నిర్మాతలకు స్ఫూర్తి

### మన్‌కీబాత్‌లో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, జనవరి 28:** అయోధ్యలో అత్యంత వైభవంగా ప్రారంభం అయిన రామమందిర అంశాన్ని ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం మన్‌కీబాత్‌లో ప్రస్తావించారు. మందిరం దేశప్రజలను ఎలా సమైక్యంచేసిందనే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. శ్రీరాముడి పాలన మన రాజ్యాంగ నిర్మాతలకు స్ఫూర్తిగా నిలిచిందని గుర్తుచేసారు. లోతైన చర్చలతో రూపొందించిన భారత రాజ్యాంగంలోని మూడవ అధ్యాయంలో భారత పౌరుల ప్రాథమిక హక్కులను వివరించడం జరిగిందని ప్రధానిచెప్పారు. ఈక్రమంలోనే మన రాజ్యాంగ నిర్మాతలు శ్రీరాముడు, సీత, లక్ష్మణులను వర్ణిస్తూ ఆయా చిత్రాలను అధ్యాయ ప్రారంభంలో ఉంచడం ఆసక్తికరమని అన్నారు. అయోధ్యలో రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం దేశ పౌరులను సమైక్య పరిచిందని అన్నారు.

దేశప్రజల మనోభావాలు ఒకేలా ఉన్నాయని ప్రతి ఒక్కరి హృదయంలో రాముడు ఉన్నాడని చాటిచెప్పారని పేర్కొన్నారు. ఈ సమయంలో దేశవ్యాప్తంగా వివిధప్రాంతాల్లోని ప్రజలు రామ భజనలు చేసారని, 22న సాయంత్రం దేశమంతటా రామ్‌జ్యోతి వెలిగించి దీపావళి జరుపుకున్నారని గుర్తుచేసారు. ఇక ఈనెలలో జరిగిన రామాలయ ప్రారంభం రిపబ్లిక్‌డే పరేడ్,ఖేలో ఇండియా, యూత్‌గేమ్స్, పద్మా అవార్డులు వంటి కీలక అంశాలను మోడీ తన మన్‌కీబాత్ ప్రసంగంలోప్రస్తావన తెచ్చారు.

## రాహుల్‌డూప్ వివరాలు త్వరలోనే తేలుస్తా

### అసోం సిఎం హిమంత బిశ్వశర్మ



**గువాహతి, జనవరి 28:** కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ మరోసారి మండిపడ్డారు. భారత్‌జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ డూప్ ఉన్నారని, ఆతడి వివరాలను త్వరలో బయట పెడతానని అన్నారు. సోనిత్‌పుర్‌జిల్లాలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలుచేసారు. అచ్చం రాహుల్‌లా కనిపించే వ్యక్తి ఈ యాత్రలో ఉన్నారంటూ మీడియా ప్రచురించిన కథనాలను ఆయన ప్రస్తావించారు. తాజాగా ఇదే విషయమై విలేకరులు ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి మాట్లాడుతూ నేను వాస్తవాలు మాత్రమే చెపుతా. రాహుల్‌గాంధీ డూప్ వివరాలతో సహా ఆతడిపేరునూ వెల్లడిస్తా. అయితే దీనికి కొంత సమయం పడుతుంది. ముఖ్యమైన పనిపై నేను దిబ్రూగఢ్ వెళ్లాల్సి ఉంది. గువాహటికి చేరుకున్న వెంటనే అందరికి తెలియజేస్తా అంతవరకూ వేచి చూడాలని కోరారు. గువాహతి సరిహద్దు వద్ద పోలీసులకు రాష్ట్రపోలీసులకు మధ్య వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. దీనితో రాహుల్ సహా మరికొందరిపై ఎఫ్ఐఆర్ నమోదయింది.

ఈ కేసులకు సంబంధించి లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన తర్వాత అరెస్టులు ఉంటాయని హిమంత వెల్లడించారు. జనవరి 14న మణిపూర్‌లోని తౌబాల్‌జిల్లానుంచి ప్రారంభించిన జోడోయాత్ర 110 జిల్లాలు 100 లోక్‌సభ స్థానాలమీదుగా 67 రోజులపాటు కొనసాగనున్నది. ప్రస్తుతం పశ్చిమబెంగాల్‌లో యాత్ర కొనసాగుతోంది.

## ఒకేసారి మూడు ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చిన ఇరాన్

**టెహ్రాన్, జనవరి 28:** ఇరాన్ ఆదివారం ఏకకాలంలో మూడు ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వ మీడియా పేర్కొంది. దేశీయంగా అభివృద్ధి చేసిన సిమోర్గ్ రాకెట్ వాటిని 450 కిలోమీటర్ల ఎత్తున ఉన్న కక్ష్యలోకి చేర్చింది. రోదసిలోకి పంపిన వాటిలో 35 కిలోల బరువున్న ఉపగ్రహం ఒకటి ఉండగా.. మిగిలిన రెండూ 10 కిలోల లోపు బరువున్న నానో శాటిలైట్లు. వీటితో జియో పొజిషనింగ్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లను పరీక్షించనున్నారు.

వీటిల్లో పెద్ద ఉపగ్రహాన్ని 'మహ్దా'గా.. మిగిలిన వాటిని కహ్యాన్-2, హాతెఫ్-1 అని వ్యవహరిస్తున్నారు. వీటిని ఇరాన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. వివిధ రకాల పేలోడ్‌లను అంతరిక్షంలోకి చేర్చడంలో సిమోర్గ్ రాకెట్ కచ్చితత్వాన్ని ఈ సందర్భంగా పరీక్షించారు. ఈ నెలలోనే ఇరాన్ సొరయా అనే 50 కిలోల బరువున్న ఉపగ్రహాన్ని 750 కిలోమీటర్ల ఎత్తున్న కక్ష్యలోకి పంపించారు. దీనిని ఆ దేశానికి చెందిన అత్యున్నత సైనిక విభాగమైన ఐఆర్‌జిసి తయారుచేసింది. అమెరికా, ఐరోపా దేశాల్లో ఈ ప్రయోగం ఆందోళనలు పెంచింది. ఇలాంటి సాంకేతికతనే దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణుల్లో కూడా వాడుతుందని అవి ఆరోపించాయి. ఈ నేపథ్యంలో పలు దేశాలు టెహ్రాన్ చర్యను ఖండించాయి.

కానీ, తాము శాంతియుతంగా అభివృద్ధి సాధించడానికే వీటిని వాడతామని ఇరాన్ సమర్థించుకుంది. రాత్రివేళ జరిగిన తాజా ప్రయోగానికి సంబంధించిన దృశ్యాలను ప్రభుత్వ టివి చానెళ్లలో ప్రసారం చేశారు. సెమ్నాన్ ప్రావిన్స్‌లోని ఇమామ్ ఖొమైని స్పేస్ పోర్టులో దీనిని నిర్వహించినట్లు ఓ ఆంగ్ల వార్తాసంస్థ పేర్కొంది. సిమోర్గ్ రాకెట్ ప్రాజెక్టులో గతంలో చేసిన ఐదు ప్రయోగాలు విఫలం అయ్యాయి.



## అయోధ్యలో దర్శనవేళలు పొడిగించిన ట్రస్టు

**అయోధ్య, జనవరి 28:** అయోధ్యలో బాల రాముడిని దర్శించుకునే వేళలను ముందుకు జరిపించారు. రామమందిర ప్రాణప్రతిష్ఠతర్వాత తండోపతండాలుగా భక్తులు తరలిరావడంతో అయోధ్యకు రద్దీ గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయింది. ఈనెల 25నుంచి కూడా రామ మందిరంలో దర్శన వేళలను ఉదయం ఆరు గంటలనుంచే ప్రారంభించాలని నిర్ణయించినట్లు అయోధ్య ట్రస్టువెల్లడించింది. 22వ తేదీతర్వాత నుంచి లక్షలాదిగాభక్తులు తరలి వస్తున్న సంగతి తెలిసిందే. ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ఆయోధ్య బందోబస్తుకు నియమితులయ్యారు. బస్తీ, గోండా, అంబేద్కర్‌నగర్, బారాబంకి, సుల్తాన్‌పూర్, అమేథి వంటి ప్రాంతాలకు వెళ్లే రోడ్లను సైతం భక్తుల రద్దీకి అనుగుణంగా బ్లాక్‌చేసారు.

అయోధ్యలో దేవాలయ ట్రస్ట్‌ప్రతి నిధులు ఉదయం ఆరునుంచి రాత్రిపదిగంటల వరకూ ప్రార్థనలు నిర్వహించుకునేందుకు అనుమతించింది. అలాగే 15 నిమిషాలు ఆరతి, భోగ్‌లకు మధ్యాహ్నం 12 గంటల సమయంలో సడలింపులు ఇచ్చింది. అంతకుముందు ఉదయం ఏడునుంచి సాయంత్రం ఆరుగంటలవరకే ఉన్నాయి. తాజాగా ఉదయం ఆరుగంటలనుంచి రాత్రి పదిగంటలవరకూ కూడా దర్శన వేళలను పొడిగించింది. దేశంలోని మారుమూల రాష్ట్రాల నుంచి కూడా అయోధ్య సందర్శనకు వస్తుండటంతో అయోధ్యపరిసరాల్లో భక్తుల తీవ్రత ఎక్కువగా ఉంది.

## విమానం ఆలస్యమైందని రెక్కపైకి ఎక్కి ప్రయాణికుడి డాన్సులు

**మెక్సికోసిటీ, జనవరి 28:** విమానం ఎంతకీ బయలుదేరడం లేదని చిరాకుపడిన ఒక ప్రయాణీకుడు ఎమర్జెన్సీ డోరు తెరుచుకుని రెక్కపైకి ఎక్కి హల్‌చల్ చేసాడు. మెక్సికో సిటీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఈఘటన జరిగింది. ఏరో మెక్సికోకు చెందిన ఎఎం 672 విమానం గురువారం ఉదయం 8.42 గంటలకు గ్వాటమాలాకు బయలుదేరాల్సి ఉంది. కొన్ని కారణాలవల్ల విమానం నాలుగు గంటలపాటు ఆలశ్యంగా బయలుదేరాల్సి వచ్చింది. ఈలోపు ప్రయాణీకుల్లో ఒకరు తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరకు విమానం ఎమర్జెన్సీ డోర్ తెరుచుకుని రెక్కపైకి ఎక్కేసాడు. ఇదిచూసి కంగు తిన్న సిబ్బంది వెంటనే తేరుకుని ఆతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత స్థానిక పోలీసులకు అప్పగించారు.

మరోవైపు విమానంలోని ఇతరప్రయాణీకులు ఎయిర్‌లైన్స్ పై మండిపడ్డారు. విమానం రెక్కపైకి ఎక్కిన వ్యక్తికి మద్దతు తెలిపారు. నాలుగు గంటలపాటు విమానంలోనే ఉండిపోవాల్సి వచ్చినా కనీసం మంచినీళ్లుకూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేసారు. అయితే ఎయిర్‌లైన్స్ మానరతం ఈఘటనపై ఇంకా స్పందించాల్సి ఉంది.

## వచ్చే 2నుంచి హైదరాబాద్‌లో సిపిఐ జాతీయ సమితి మహాసభలు

### రాముడి పేరుతో గెలిచేందుకు మోడీ యత్నం: నారాయణ

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ఓటమితోనే ఇండియా కూటమిని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బలహీన పర్చేందుకు ప్రయత్నిస్తోందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు.సిపిఐ జాతీయ సమితి సమావేశాలు వచ్చే నెల 2వ తేది నుంచి 4 వరకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను నారాయణ ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ, ఇటి నర్సింహతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ పదేళ్ల కాలంలో సాధించింది ఏమీలేదని నారాయణ విమర్శించారు. అందుకే శ్రీరాముని పేరుతో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కేంద్రంలోని బీజేపీది మోస్ట్ క్రిమినల్ గవర్నమెంట్ అని నారాయణ విమర్శించారు. ఒక న్యాయనిపుణుడు కూడా ఇది క్రిమినల్ గవర్నమెంట్ అని చెప్పారని నారాయణ గుర్తు చేశారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే లోక్‌సభ ఎన్నిలక నోటిఫికేషన్ కంటేముందే మోడీ ప్రభుత్వం అయోధ్య రామాలయాన్ని ప్రారంభించేందుకు ప్రణాళికను రూపొందించుకున్నదన్నారు. వాస్తవంగా ఆలయం పూర్తికాకపోయినా ప్రారంభించారని విమర్శించారు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌తోపాటు జార్ఖండ్ సిఎంకి నోటీసులు జారీ చేశారని.. ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 25 కోట్లు ఇచ్చేందేకు బిజెపి సిద్ధమవుతోందని నారాయణ మండిపడ్డారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు మోడీ ప్రతిజ్ఞ చేసినట్టుగా కనిపిస్తోందని విమర్శించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విశాల దృక్పథంతో ఉండాలన్నారు. దేశంలోని ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు సాగాలని నారాయణ సూచించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ఇద్దరూ కూడా బిజెపికి అనుకూలంగా ఉన్నారని నారాయణ విమర్శించారు. జగన్ కోడికత్తి కేసు, బాబుపై 17ఏ కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన సచివాలయం తరహా భవనాలను కెసిఆర్ అనుభవించలేక పోయారని నారాయణ అన్నారు. రాజకీయాల్లో అవినీతి, అహంకారం పెరిగితే మంచిది కాదని హితవు పలికారు. తానే ముఖ్యమంత్రి అవుతానని కెటిఆర్ అనుకున్నారని.. సిఎం పదవి రాకపోయే సరికి ఇబ్బంది పడుతున్నారని ఒక ప్రశ్నకు సమాధానంగా నారాయణ చెప్పారు.



ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న నారాయణ


## సిలిగురిమీదుగా భారత్‌జోడోయాత్ర ప్రారంభం

**కోల్‌కత్తా, జనవరి 28:** అసోం రాష్ట్రపర్యటన సందర్భంగా చెలరేగిన ఉద్రిక్తతలు, కార్యకర్తలపై లాఠీఛార్జి వంటి సంఘటనలతో నిలిచిన రాహుల్ జోడోయాత్ర మళ్లీ పునరుద్ధరించారు. పశ్చిమబెంగాల్‌లోని జల్పాయిగురి నుంచి రాహుల్ తిరిగి జోడో న్యాయ్ యాత్రను పునరు ద్ధరించారు. పశ్చిమబెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ అద్యక్షుడు అధిర్‌రంజన్‌చౌదరి యాత్రకు స్వాగతం చెప్పారు. అంతకుముందు సిలిగురిలోని బాగ్డోరా ఎయిర్‌పోర్టులో ఆయన రాహుల్ ఇతరప్రతినిధులకు స్వాగతం పలికారు. సిలిగురినుంచి జల్పాయిగురిజిల్లాకు నేరుగా వెళ్లిన రాహుల్ అక్కడినుంచే యాత్రను షురూచేసారు. బస్సుల్లోను, పాదయాత్రరూపంలో బయలుదేరిన యాత్ర రాత్రికి సిలిగురిలో బసచేస్తుంది. సోమవారం ఉత్తరప్రదేశ్‌లోని దినాజ్‌పూర్ జిల్లాలోని ఇస్లామ్‌పూర్‌కు చేరుతుంది. బీహార్‌లోకి ప్రవేశించేముందు యాత్ర యుపిలోని నియోజకవర్గాలు కూడా కవర్‌చేస్తుంది. తిరిగి ఈనెల 31వ తేదీ మళ్లీ బెంగాల్‌లోకి వస్తుంది. మాల్దామీదుగా ముర్షిదాబాద్‌నుంచి ప్రయాణించిన యాత్ర ఫిబ్రవరి ఒకటవ తేదీ రాష్ట్రంనుంచి పూర్తిగా వెళుతుంది.



ఈసందర్భంగా ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి లేఖరాస్తూ జోడోయాత్రను సజావుగా కొనసాగేందుకు అవసరమైన రక్షణ చర్యలు కలినపంచాలనికోరారు.జోడోన్యాయ్‌యాత్ర 6713 కిలోమీటర్లమేర కొనసాగుతుంది. 67 రోజులపాటు 110 జిల్లాల్లో 15 రాష్ట్రాల్లోప్రయాణించి చివరకు ముంబయిలో మార్చి 20 లేదా 21వ తేదీల్లో ముగుస్తుంది.

## తూర్పుతీరంవైపు ఉత్తర కొరియా క్రూయిజ్ క్షిపణులు



### సియోల్‌ను కవ్వించిన కిమ్

**సియోల్, జనవరి 28:** ఉభయ కొరియాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. క్షిపణి ప్రయోగాలతో ఉత్తరకొరియా కవ్వింపు చర్యలను కొనసాగిస్తోంది. ఆదివారం ఉదయం మరోసారి తూర్పుతీరం దిశగా పలు క్రూజ్ క్షిపణులు ప్రయోగించినట్లు దక్షిణ కొరియా సైన్యం తెలిపింది. ఇవి తమ దేశంలోని ప్రధాన సైనిక స్థావరాల మీదుగా వెళ్లినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. దీనిని యుఎస్ నిఘా విభాగం కూడా ధ్రువీకరించింది. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు, ఉత్తర కొరియా కదలికలు గమనించేలా తమ రక్షణ విభాగం అమెరికాతో కలిసి పనిచేస్తోందని సియోల్ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ప్యాంగ్‌యాంగ్ ఎన్ని క్షిపణులను ప్రయోగించిందనే సమాచారాన్ని మాత్రం వెల్లడించలేదు.

వారం రోజుల వ్యవధిలో ఇది రెండో కవ్వింపు చర్య. గతవారం కిమ్ జోంగ్ ఉన్ ప్రభుత్వం 'పుల్వాసల్-3-31' అనే వ్యూహాత్మక క్రూజ్ క్షిపణిని పరీక్షించింది. దానికి అణ్వాయుధ సామర్థ్యం ఉందని ప్రకటించింది. తమ సరిహద్దుల్లో అమెరికా, దక్షిణ కొరియా గత వారం ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహించడాన్ని ప్యాంగాంగ్ ఖండించింది. వాటికి ప్రతిచర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించినట్లు ఆదివారం ఉదయం ఆ దేశ మీడియా సంస్థ కెసిఎన్ఎ తెలిపింది.

ఈ ప్రకటన వెలువడిన కొద్ది నిమిషాల్లోకే క్షిపణి ప్రయోగాలు జరిగినట్లు వెల్లడించింది. కొంతకాలంగా అమెరికా సహా దాని మిత్ర దేశాలతో ఉత్తరకొరియా ఘర్షణలకు దిగుతోంది. భవిష్యత్తులో ప్యాంగ్‌యాంగ్ మరిన్ని కవ్వింపు చర్యలకు పాల్పడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు పొరుగు దేశాలతో కిమ్ యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు ఎలాంటి సంకేతాలు లేవని అమెరికా, దక్షిణ కొరియా చెబుతున్నాయి. రష్యా సహకారంతోనే ఉత్తర కొరియా క్షిపణి సామర్థ్యాన్ని పెంచుకుంటోందని ఆరోపించాయి.

## నితీశ్ ప్రభుత్వ జీవితకాలం తక్కువే

### ప్రశాంత్ కిశోర్



**పాట్నా, జనవరి 28:** బీహార్‌లో ఇండియాకు గుడ్‌బై చెప్పి ఎన్డీయే గూటికిచేరి తొమ్మిదోసారి సీఎంగాప్రమాణంచేసిన నితీష్‌కుమార్‌ప్రభుత్వం ఎంతోకాలం నిలవదని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ పేర్కొన్నారు. జెడియు బిజెపి కూటమి ఎక్కువకాలం నిలవదంటూ జోస్యం చెప్పారు. ఈ ప్రభుత్వం జీవితకాలం కొన్ని నెలలు మాత్రమేనన్నారు. వచ్చే ఏడాది రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలవరకూ కొనసాగే అవకాశాలు తక్కువేనని అన్నారు. సార్వత్రిక ఎన్నికలు జరిగిన ఆరునెలల్లో ఈ మార్పు వస్తుందని, ఈ విషయం లిఖిత పూర్వకంగా నిరూపిస్తానని అన్నారు. 2022లో ఎన్డీయే కూటమినుంచి తొలిగిన నితీశ్‌కుమార్ ఆర్జేడీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసారని ఇలాగే కొనసాగితే లోక్‌సభ ఎన్నికల్లో కేవలం ఐదు సీట్లుకూడా రావని గతంలో తనతో చెప్పారని ప్రశాంత్‌కిశోర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో నితీష్ ఏ పార్టీతోకలిసి పోటీచేసినా 20 సీట్లకంటే ఎక్కువ రాబట్టుకోలేరన్నారు. అంతకంటే ఎక్కువ సీట్లు వస్తే తాను రాజకీయాలనుంచి వైదొలుగుతానని చెప్పారు.

## దేశంలో కరోనా తాజాకేసులు-182

### ఒకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 182 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒక్కరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,25,076కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,90,106 మంది కోలుకోగా 1525మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,445కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్నవారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.

# బాబువి పసలేని మాటలు: మంత్రి పెద్దిరెడ్డి


పుంగనూరులో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

**పుంగనూరు,జనవరి 28 ప్రభాతవార్త :** అధికారం లోనికి రాలేమని తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పసలేని మాటలు మాట్లాడుతన్నాడని, తనను జిల్లాలో గెలవలేక దూషణపర్వాలకు దిగుతున్నారని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భగనులశాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. పుంగనూరులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు సభలో చంద్రబాబు తనను పాపాల పెద్దిరెడ్డి అని, తాను ఉదయం ఇసుక, మధ్యాహ్నం గ్రానైట్,రాత్రి ఇరిగేషన్ భోంచేస్తానని వాఖ్యానించడంపై మంత్రి తీవ్రంగా స్పందించారు. తాను చంద్రబాబు లాగా ఎటువంటి పాపాలూ చేయలేదని, చంద్రబాబే తన మామను వెన్నుపోటు పొడిచారని, తనను నమ్ముకున్న కుప్పం ప్రజలకు అభివృద్ధి చేయక పాపాలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. చంద్రబాబు 14యేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా చిత్తూరు జిల్లాలో ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో కుప్పంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చామన్నారు. ఇప్పటికే కుప్పం నియోజకవర్గంలో 14వేల మందికి ఇండ్లు నిర్మించి ఇచ్చామని, హంద్రీనీవా నీటిని కుప్పంకు తీసుకువచ్చామన్నారు. కుప్పంలో ఏమీ సాధించలేని చంద్రబాబుకు తనను విమర్శించే స్థాయిలేదన్నారు. చిత్తూరుజిల్లా వాసులు చంద్రబాబుకు గట్టిగా బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు సిఎం జగన్ సారధ్యంలో 31లక్షల పట్టాలు ఇవ్వగా అందులో 22లక్షల ఇండ్లు మంజూరుకాగా 16లక్షల ఇండ్లు నిర్మాణం పూర్తి అయ్యాయన్నారు. దేశ చరిత్రలోనే ఇంతపెద్ద ఎత్తున నిర్మాణాలు, పట్టాల పంపిణీ ఎక్కడా లేదన్నారు. పొరబాటున చంద్రబాబుకు అధికారం ఇస్తే రాష్ట్రం అధోగతిపాలు కాక తప్పదన్నారు. ఈసందర్భంగా మంత్రి పలు ప్రారంభోత్సవాలలో పాల్గొన్నారు. ఆయన వెంట రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి, రాష్ట్ర జానపద కళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి, పిఎంకే ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్, ఏఎంసి ఛైర్మన్ అమరనాధరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా, ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి,మదనపల్లి నియోజకవర్గ పరిశీలకుడు జింకా చలపతితో పాటు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబును విమర్శించే స్థాయి పెద్దిరెడ్డికి లేదు

## ఆస్తులపై విచారణకు మంత్రి సిద్ధమేనా?

## మీడియా సమావేశంలో వర్ల రామయ్య ధ్వజం



**అమరావతి, జనవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్రతో 14 సంవత్సరాలు సిఎంగా పనిచేసిన చంద్రబాబు గురించి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని, చంద్రాబాబును విమర్శించే హక్కు ఆయనకు ఉందా? అంటూ టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య నిలదీశారు. రెండు దశాబ్దాల క్రితం ఒక చిన్న సిక్లాస్ కాంట్రాక్టర్‌గా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేడు వేల కోట్లకు అధిపతి ఎలా కాగలిగారు? ఇది ఎలా సాధ్యం అంటూ నిలదీశారు. ఆదివారం రామయ్య ఇక్కడి పార్టీ కార్యాలయంలోమీడియాతో మాట్లాడారు. రామచంద్రారెడ్డి చరిత్ర రాష్ట్రప్రజలందరికీ తెలుసు అని అన్నారు. నేడు అవినీతి సొమ్ముతో ఒక పక్క మీ కుమారుడు ఎంపి, పెద్దిరెడ్డి మంత్రిగా చిత్తూరు జిల్లాలో మీ సొంత సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఈ సామ్రాజ్యంలోకి జగన్‌మోహన్‌రెడ్డికి కూడా ప్రవేశం లేదన్నారు. జగన్ రాష్ట్రానికి సిఎం కావచ్చునేమో కానీ, పెద్దిరెడ్డి ప్రత్యేక సామ్రాజ్యంలో జగన్‌రెడ్డికి ప్రవేశం లేదన్నారు. డిజిపి అక్కడి పోలీసులను డైరెక్షన్ ఇవ్వలేరన్నారు. పోలీసుల శాఖ మొత్తం వీరి ఎదుట చేతులు ముడుచుకు కూర్చుంటున్నారని అన్నారు. పెద్దిరెడ్డి , ఆయన కుమారుడు అక్కడ నియంతలు అని వర్ల రామయ్య విమర్శించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదుచేయాలన్నా పెద్దిరెడ్డి అనుమతి కావాల్సిందే అన్నారు. కాదని అక్కడి ఎస్పీ గానీ, పోలీసులు అధికారులు గానీ చెప్పగలిగే ధైర్యముందా? అని ప్రశ్నించారు.అక్కడి రెవెన్యూ అధికారులు ఒక చిన్న ఆర్డర్‌ను కూడా పాస్ చేయలేని పరిస్థితి అన్నారు. పెద్దిరెడ్డి ఇలాకాలో ఎవరికైనా ధైర్యంగా జగన్ ఎమ్మెల్యే సీటు ఇవ్వగలరా? అని సూటి ప్రశ్న వేశారు. ఇలాంటి వ్యక్తులు చంద్రబాబు గురించి మాట్లాడటమా? అంటూ ప్రశ్నించారు. 2004లో వీరప్పన్ చనిపోయాక స్మగ్లింగ్ ఎవరిచేతుల్లో ఉంది?నిజాయితీగా చెప్పగలరా?అని ప్రశ్నించారు. కొల్లం గంగిరెడ్డికి మీకు ఉన్న సంబంధం ఏంటి? సామన్య సి క్లాస్ కాంట్రాక్టర్ ఇన్ని వేలకోట్లకు ఎలా పడగలెత్తారు?మీలా కోట్లకు పడగలెత్తిన మరో కాంట్రాక్టర్ ఉంటే చూపండి అంటూ ప్రశ్నలు సంధించారు. పెద్దిరెడ్డి తన ఆస్తుల గురించి విచారణకు సిద్ధమేనా అని అన్నారు. చంద్రబాబుపై అవాకులు, చవాకులు పేలితే సూర్యుడిపై ఉమ్మేసినట్లే అవుతుందని వర్ల రామయ్య పేర్కొన్నారు.

# పేదల వైద్యాన్ని గాలికొదిలేసిన ప్రభుత్వం



## ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన సిఎం

## తెలుగు మహిళ అధికార ప్రతినిధి పాలడుగు వినీల ఆరోపణ

**అమరావతి, జనవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలకు ఆసరాగా ఉండాల్సిన ఆరోగ్యశ్రీని సిఎం జగన్‌రెడ్డి అనారోగ్యశ్రీగా మార్చారని తెలుగు మహిళ అధికార ప్రతినిధి పాలడుగు వినీల పేర్కొన్నారు. సకాలంలో వైద్యం అందక చాలా మంది పేదలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. సిఎం సొంత జిల్లాలోనే ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీని అమలు చేయకపోవటం దారణమన్నారు. విడుదల చేయాల్సిన నిధులను సకాలంలో విడుదల చేయకుండా లైసెన్సులు రద్దుచేస్తామని వైకాపా ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులపై బెదిరింపులకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. మాటల్లో మాత్రం వెయ్యిరూపాయలు దాటితే ప్రతిదీ ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తామని చెప్పి చివరకు ఓపి కూడా ప్రైవేటుగానే రాయించుకోవాల్సి వస్తోందన్నారు. నాలుగున్నర ఏళ్లలో ఒక కోటి నలభై లక్షల మందికి ఆరోగ్యశ్రీ విస్తరించామని అంటున్నారని, నిజంగానే ప్రభుత్వం ఆరోగ్యశ్రీకి అన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిఉంటే 12 వందల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ ఉన్నాయని చెప్పి నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ పదేపదే మీకు నోటిసులు ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. అంతేకాకుండా 3,225 జబ్బులు ఆరోగ్యశ్రీ కిందకి వస్తాయని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. ఆరోగ్యశ్రీకి కేంద్రం ఇస్తున్న నిధులను కూడ దారి మళ్లించారని విమర్శించారు.. అంబులెన్స్ సర్వీసుల్లో రూ.370 కోట్లు అవినీతి జరిగిందన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం పేదల కోసం 33 పథకలను అమలు చేసిందని, వాటిని జగన్ ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. ప్రభుత్వ వైద్యశాలల నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నీతిఅయోగ్ హెల్త్ ఇండెక్స్ గత చంద్రబాబు హయాంలో ఏపి4వ స్థానంలోఉండగా, నేడు జగన్ ప్రభుత్వం హయాంలో అది 10వ స్థానానికి పడిపోయిందని గుర్తుచేశారు. 15వ ఆర్థిక సంఘం 2023-24 సంవత్సరానికి 514 కోట్లు ఆరోగ్యశ్రీ కింద రిలీజ్ చేస్తే జగన్‌రెడ్డి మాత్రం రూ.25 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారన్నారు. కచ్చితంగా రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే అని, అపుడే ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందుతుందని వినీల అన్నారు.

# రాజన్నరాజ్యం షర్మిలతోనే సాధ్యం

## పిసిసి ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు



**తిరుపతి,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మళ్ళీ రాజన్నరాజ్యం తీసుకువచ్చేది ఆయన వారసురాలిగా వైఎస్ షర్మిలతోనే సాధ్యమవుతుందని పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల గుండెల్లో నేటికీ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిలిచిపోయారన్నారు. ప్రజాస్వామ్య, సంక్షేమ పాలన అందించిన ఘనత వైఎస్ఆర్‌దేనన్నారు. ఆయన పాలనను తిరిగి ఆంధ్రలో తీసుకురాగల సత్తా ఆ మహానేత ముద్దుబిడ్డ పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలదేనని గౌడపేర చిట్టిబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. తండ్రిఆశయాలను, ప్రజలకు అందించిన పాలనను మళ్లీ షర్మిల అందించేందుకు కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను చేపట్టారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే వైసిపికి ప్రత్యామ్నాయ పార్టీ అన్నారు. షర్మిల పగ్గాలు చేపట్టడంతో వైసిపికి కాలం చెల్లిందని, ఇందుకు ముహూర్తం 80రోజుల్లో ఖరారైందని అన్నారు. పిసిసి చీఫ్‌గా షర్మిల సందిస్తున్న ప్రశ్నలకు ఇప్పటివరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌గానీ, వైసిపి పార్టీ నేతలు గానీ సమాధానాలు ఇవ్వలేదన్నారు. ప్రజల్లో కాంగ్రెస్‌పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి వైసిపితో బాటు టిడిపి, బిజెపికి వణుకుపుడుతోందన్నారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం అనివార్యమని దీనిని ప్రజలంతా తెలుసుకుని, అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తు కాంగ్రెస్‌పార్టీదేనని విశ్వాసంతో ఉన్నారన్నారు. ఆదివారం తిరుపతిలో జరిగిన తిరుపతి, చిత్తూరు జిల్లాల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల సమావేశంలో హాజరయ్యేందుకు వచ్చిన పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలను పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు కలిసి దుశ్శాలువతో సన్మానించారు.

# పెద్దిరెడ్డి ఓ అరాచకవాది : సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం

## దోచుకొనేది మీరు-నిందలు మాకా


సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం(ఫైల్)

**నారాయణవనం(తిరుపతిజిల్లా), జనవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ఓ అరాచకవాది అని అధికార పార్టీకి చెందిన తిరుపతిజిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆదివారం విరుచు కుపడ్డారు. నియోజకవర్గపరిధిలోని పిచ్చాటూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి అరాచకాలు అంతా ఇంతా కాదని గుర్తుచేశారు. దళిత నియోజకవర్గంలో మీ రెడ్ల పెత్తనం ఏంటని ప్రశ్నల వర్షం కురిపించారు. మంత్రిపెద్దిరెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డిల పెత్తనంతో సత్యవేడు నియోజకర్గంలో ఇసుక, గ్రావెల్, కంకరను ఇష్టం వచ్చినట్టు దోచుకోవడంలో పెద్దిరెడ్డిని మించిన ఘనులు ఎవ్వరూవుండరన్నారు. దోచుకునేది మీరు నిందలు మాత్రంమాకా? ఇదేంటి న్యాయమని ప్రశ్నించారు. తాను 1977లోనే స్టూడెంట్ లీడర్‌గా వుంటూ ఎన్నో ఉద్యమాలను చేసి రాజకీయాల్లో ప్రజాసేవ చేయడానికి వచ్చానని, మీ తండ్రి కొడులులా దోపిడీ ద్వారా సంపాదించుకోవడానికి రాలేదన్నారు. ఒకదళిత ఎమ్మెల్యే వున్న నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు తెలియకుండా నే అంతా దోచుకుంటూవుంటే చూస్తు ఊరుకోడానికి తానేమి వేలిముద్ర ఎమ్మెల్యే కానన్నారు. తానకంటూ చదువు, సంస్కారం వుండడం వల్లే ఇన్ని సంవత్స రాలుచూస్తూవుండిపోయామన్నారు.ఇక మీ ఆగడాలను భరించలేమన్నారు. 14 ఏళ్లు వైకాపా వుంటూఎంతో సేవ చేశానని,దీంతో 2019లో అత్యధికంగా 44 వేల ఓట్ల భారీ మెజారిటీతో ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. మీ వల్ల వైకాపాపార్టీ సర్వనాశనం అయ్యేలా వుందన్నారు. ఇప్పటికైనా సిఎం జగనన్న మేల్కొనాలన్నారు. మంత్రి పెద్దిరెడ్డి తన ప్రతాపాన్ని దళిత ఎమ్మెల్యేలపై చూపడం కాదని,రెడ్లువున్న నియోజకవర్గాల్లో చూపాలన్నారు. దళితులను అణచివేస్తూ పెత్తాందారీ వ్యవస్థను తీసుకొచ్చారని మండిపడ్డారు. నీతి నిజాయితీగా పని చేస్తున్నతనలాంటి వ్యక్తినే ఇలా ఇబ్బందులకు గురి చేస్తారా? తేల్చుకుందామన్నారు. తనకు సత్యవేడు ఎమ్మెల్యే సీటు కాదంటూ తిరుపతి ఎంపి సీటు ఇస్తామని చెప్పడంఎందుకన్నారు.నియోజకవర్గంలో 24గంటలువుంటూ ప్రజా సేవచేసేవ్యక్తినికాదని తప్పించడానికి కుట్రపన్నడం న్యాయమేనా అని ప్రశ్నించారు. సత్యవేడులో ఇసుక, గ్రావెల్,కంకర తరలించి దోచుకుంది ఎవరని ప్రశ్నించారు. కోట్ల రూపాయాలను దోచుకొని తమపై నిందలు వేస్తారా అని మండిపడ్డారు. వైకాపా పార్టీని నాశనంచేస్తున్న పెద్దిరెడ్డి అరాచకాలను గుర్తించాలని జగనన్నను కోరుకుంటున్నా త్వరలో ఓ నిర్ణయానికి వస్తానని తెలిపారు.

# కోనసీమ కేసుల ఎత్తివేతపై హైకోర్టులో పిల్

**విజయవాడ,జనవరి 28,ప్రభాతవార్త ప్రతినిధి:** కోనసీమ జిల్లా పేరును డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ అమలాపురంలో చెలరేగిన హింసాత్మక సంఘటనల్లో నిందితులపై నమోదు చేసిన కేసులను ఎత్తివేస్తూ రాష్ట్రప్రభుత్వం జారీ చేసిన జిఒను సవాలు చేస్తూ సోమవారం రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానంలో పిల్ దాఖలైంది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సాధన సమితి కన్వీనర్ జంగా బాబూరావు ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. మొత్తం ఆరు ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం 2023 డిసెంబరు 20న జారీ చేసిన జిఓ 1566 అమలును నిలిపివేయాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉన్న జిఓను కొట్టివేయాలని కోరారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శి రాష్ట్ర డిజిపి,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ, డిఎస్పీలను వ్యాజ్యంలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. 2022 మే నెలలో చోటు చేసుకున్న ఈ హింసాత్మక ఘటనలకు బాధ్యులుగా పేర్కొంటూ వందల మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారని పిటీషనర్ పేర్కొన్నారు. పోలీసులపై రాళ్ళదాడి చేశారన్నారు. మంత్రి,అధికార పార్టీ నేతల ఇళ్ళకు నిప్పు పెట్టారన్నారు. పోలీసులు నమోదు చేసిన కేసుల్లో ఐపీసి 307(హత్యాయత్నం) వంటి కీలక సెక్షన్లు ఉన్నాయని తెలిపారు. తీవ్ర నేరాల్లో నిందితులపై కేసులను ఉపసంహరించడానికి చట్టం అనుమతించదన్నారు. కేసుల ఉపసంహరణకు కారణాలేమిటీ జిఓలో పేర్కొనలేదని తెలిపారు.కేసుల ఉపసంహరణకు సంబంధిత కోర్టులో పిటీషన్లు వేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్లను కోరాలంటూ రాష్ట్ర ప్రభుత్వ డిజిపిని ఆదేశించిందని గుర్తు చేశారు.

# ఆడుదాం ఆంధ్రా పోటీల్లో ఘర్షణ

**విజయవాడ జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** కొల్లూరు, న్యూస్‌టుడే బాపట్ల జిల్లా కొల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం జరిగిన ఆడుదాం ఆంధ్రా పోటీల్లో కబడ్డీ జట్ల మధ్య ఏర్పడిన వివాదం ఘర్షణకు దారితీసింది. ఓ క్రీడాకారుడి తలకు గాయమైంది. వేమూరు నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో భట్టిప్రోలు వేమూరు మండలాలకు చెందిన క్రీడాకారుల మధ్య వివాదం నెలకొంది. కూతకు వెళ్లిన భట్టిప్రోలుకు చెందిన క్రీడాకారుడిని వేమూరు జట్టులోని క్రీడాకారులు నిబంధనలకు విరుద్ధంగా కింద పడేయడం వివాదానికి దారితీసింది. దీంతో క్రీడాకారులు పరస్పరం దాడులకు తెగబడ్డారు. ఘర్షణలో ఒకరి తలకుగాయమైంది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై రాజ్యలక్ష్మి తన సిబ్బందితో వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ వివాదం పోలీసు స్టేషన్‌కు చేరింది. సీఐ, ఎస్సైలు సర్దిచెప్పడంతో చివరకు సద్దుమణిగింది.

# విజయవాడ వేదికగా టెక్నికల్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్

## చేనేత, జౌళి శాఖ ప్రతిష్టాత్మక నిర్వహణ

**విజయవాడ జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ప్రభుత్వ నేషనల్ టెక్నికల్ టెక్స్‌టైల్స్ మిషన్‌లో భాగంగా చేనేత జౌళి శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే టెక్నికల్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌కు ఆంధ్రప్రదేశ్ వేదిక కానుంది. జనవరి 29వ తేదీన విజయవాడలో ఈ సదస్సు జరగనుండగా, ఇండియన్ టెక్నికల్ టెక్స్‌టైల్స్ అసోసియేషన్‌కు ఆంధ్రప్రదేశ్ చేనేత జౌళిశాఖ నిరంతర సహకారం అందిస్తూ కార్యక్రమ నిర్వహణలో ప్రత్యేక చొరవ చూపుతోంది. నిశిత పరిశీలనతో కూడిన ప్యానెల్ చర్చలు, ప్రత్యేక వస్త్ర ప్రదర్శనతో కూడిన ఈ ఒకరోజు సదస్సు సాంకేతిక వస్త్రాలలో స్థిరమైన ఆవిష్కరణలకు కేంద్ర బిందువుగా మారనుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి (చేనేత జౌళి) కె సునీత తెలిపారు. ప్యానల్ స్పీకర్లుగా దేశవ్యాప్తంగా ఉన్న పరిశ్రమ ప్రముఖులు వ్యవహరిస్తున్నారన్నారు. వృత్తాకార ఆర్థిక వ్యవస్థ వ్యూహాలు, జియోటెక్ టెక్స్‌టైల్స్‌ద్వారా ఆంధ్రప్రదేశ్ వాతావరణాన్ని తట్టుకోగల మౌలిక సదుపాయాలను నిర్మించడం, అగ్రోటెక్ సొల్యూషన్‌లను పెంచడం, సాంకేతిక టెక్స్‌టైల్స్ రంగంలో భవిష్యత్తు పోకడలు, అవకాశాలను గుర్తించడం వంటి కీలకమైన అంశాలను ఈ సమావేశంలో ప్రస్తావించనున్నారని సునీత వివరించారు. ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, వాణిజ్యం, సమాచార సాంకేతికశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సహా పలువురు ప్రముఖులు ఈ సదస్సుకు హాజరవుతున్నారని చేనేత, జౌళి శాఖ కమిషనర్ ఎంఎం నాయక్ తెలిపారు. జౌళి రంగంలో నూతన ఆవిష్కరణలు, సుస్థిరతను నొక్కిచెప్పే ఈ కార్యక్రమం రూపకల్పన చేస్తామన్నారు. వివిధ సంస్థల సిఇఓలు, వస్త్ర తయారీదారులు, ఇంజనీర్లు, డిజైనర్లు, విధాన రూపకర్తలు, ప్రభుత్వ ప్రతినిధుల కోసం రూపొందించబడిన ఈ సదస్సు పరస్పర జ్ఞాన మార్పిడికి ఉపకరిస్తుందని నాయక్ వివరించారు. ఇక్కడి ప్రదర్శనలో అత్యాధునిక సాంకేతిక వస్త్ర పురోగతిని అన్వేషించవచ్చని పరిశ్రమను మరింత స్థిరమైన భవిష్యత్తు వైపు నడిపించే ఆవిష్కరణలను ప్రదర్శిస్తారని సునీత పేర్కొన్నారు. వినూత్న ప్రదర్శనలో అరటి ఫైబర్, జూట్, ఉన్ని, ఇతర వ్యవసాయ వ్యర్థాలతో తయారుచే యబడిన ఉపయోగకర ఉత్పత్తులను కూడా ప్రదర్శిస్తారు.ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయ ఆధారితమైనది కాబట్టివ్యవసాయ వ్యర్థాలను నూలు, ఫాబ్రిక్ కార్డ్‌బోర్డ్ మొదలైన ఉపయోగకరమైన ఉత్పత్తులకు మార్చడంపై ఈ సదస్సు ఉపయుక్తమైన సమాచారానికి వేదికగా నిలవనుంది.

# తిరుమల సమాచారం




## వెంకన్న ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో జస్టిస్ డివి రమణ, ఎంఎల్‌సి శివరామిరెడ్డి తదితరులు తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# శివయ్య సేవకు తరలి వస్తున్న భక్త జనం

## దర్శనాల గందరగోళం

**శ్రీకాళహస్తి,జనవరి 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్త జనులతో కిట కిట లాడింది. సాధారణంగా తమిళనాడు, కర్ణాటకల నుంచి భక్తులు తండోపతండాలుగా శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకోవటం ఆనవాయితి. ఆదివారం ఆలయంలో ఎటు చూసినా శివనామ శ్మరణతో మార్మోగింది. ప్రభుత్వాలు మారుతున్నా పాలకమండళ్ళు వస్తున్నా సాక్షాత్తు ఈ నియోజకవర్గానికి మంత్రి ప్రాతినిద్యం వహిస్తున్నా బడింది. భక్తుల సౌకర్యార్థం చక్కటి ఏర్పాట్లు చేసారు. గతంలో నిలువ నీడ ఉండేది కాదు.కానీ నేడు ఆలయం చుట్టు చక్కగా నీడతో ఆపటు మంచినీటి సదుపాయం కల్పించటంతో సెదతీర్చుకున్నారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన పథకంలో వేలది మందికి భోజన వసతి కల్పించారు.

**క్యూలైన్లలో భక్తుల తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజుల నుంచి విశేష సంఖ్యలో తమిళనాడు,కర్నాటక నుంచి భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. దక్షిణ గోపురం నుంచి వచ్చే భక్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరు


శివయ్య దర్శనం కోసం భక్తుల కిట కిట


కోట్లు ఆదాయాలు కుమ్మరిస్తున్న భక్తులకు బస సదుపాయం, పార్కింగ్ సదుపాయం లేక తల్లడిల్లుతున్నారు.కొత్తగా నిర్మించిన 125గదుల సత్రాల సమాచారం ఇవ్వటంలో అధికారుల వైఫల్యం స్పష్టంగా కనబడుతుంది.

**25వేల మంది దర్శనం:** ఓ వైపు వాతావరణం చలిపులి మంచు కురిపిస్తున్నా తమిళనాడు నుంచి భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. అధికారులు అందించిన సమాచారం మేరకు పాతిక వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు ప్రకటించారు. సువర్ణముఖి నదిలో నీరు నిల్వ ఉండటంతో ఎంచక్కా స్నానమాచరించి జలవినాయకుని దర్శించుకొని మోక్షగోపురం గుండా వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చారు. సాయంత్రం రాహుకాలంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు తండోపతండాలుగా భక్తులు బారులు తీరారు. రూ 500 వద్ద రద్దీ అధికంగా కనబడింది. అలాగే రూ.750 పూజల వద్ద నుంచి టిక్కెట్లు జారి చేసే కౌంటర్ వరకు భక్తులు రాహుకాల సమయంలో పూజలు జరిపించుకొనుటకు నిరీక్షించటం కనబడింది.ఆలయ ఆవరణలో ఎక్కడ చూసినా భక్త జన సందోహం కనగుతుంది. కొత్తగా ఆలయంలో ఏర్పాటు చేస్తున్న క్యూలైన్ల పద్దతి చక్కగా నడుస్తుంది. భక్తులు అభిషేకాల సమయాల్లో తప్ప మిగిలిన సమయాల్లో ఎంతో చక్కగా దర్శనం చేసుకుంటున్నారు.

**కాలభైరవ ఆలయంలో భక్తుల సందడి:** శ్రీకాళహస్తి ఆలయానికి వచ్చే భక్తుల్లో అధిక శాతం మంది పరిసరాల్లోని అనుబంధ ఆలయాలకు వెళ్ళి దరి ్శంచుకుంటున్నారు.

ఈ నేపధ్యంలో దక్షిణ భాగాన ఉన్న శుకబ్రహ్మాశ్రమం, మణికంఠేశ్వరాలయం, దక్షిణ కాళిమాత ఆలయం, కాలభైరవ ఆలయం, వేయి లింగాల కొనలకు విశేష సంఖ్యలో వెళు తున్నారు.అధికారులు అందించిన సమాచారం మేరకు సాధారణ దర్శనం చేసుకున్న వారి సంఖ్య పాతిక వేలు కాగా రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలు అభిషేకాలు 87, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 24 జరిగినట్లు తెలిపారు. వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య,ఎఇఓలు ధనపాల్, సతీష్‌మాలిక్, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుదర్శనం నాయుడు, హరి నాయుడు, నాగభూషణం యాదవ్, నాగభూషనం నాయక్‌లు పర్యవేక్షించారు.

# శివరాత్రికి ముస్తాబవుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయం


బిక్షాల గోపురానికి రంగులు అద్దుతున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మార్చి 3 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాటును యుద్ధ ప్రాతిపదిక మీద నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయానికి చుట్టు ఉన్న గోపురాలకు రంగులు దిద్దుతున్నారు. శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆదేశాల మేరకు పనులు యుద్ధ ప్రాతిపదికపై నిర్వహించుటకు పరిశీలిస్తున్నారు. ఎప్పటి కప్పుడు ఓ వైపు ఇఓ కె.యస్. రామారావు ఆదేశాలతో సిబ్బందిని సమన్వయ పరచుకొని పనుల్లో వేగం పెంచారు. ఆయన ఇక్కడి ఏర్పాట్లు పరిశీలించుకుంటూ విజయవాడ ఆలయంను పర్యవేక్షణలో పరుగులు తీస్తూ పనులు నిర్వహిస్తున్నారు. శివయ్యనటరాజు అంటారు. నాట్యం అంటే శివయ్యకు ఎంతో ఇష్టమని చెబుతారు. అందుకే ఆయన్ను నటరాజు అంటారని ప్రతీతి. ఈ నేపధ్యంలో ప్రతి ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ నృత్యాలు, రంగస్థల నాటకాలు, నృత్యాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈనేపధ్యంలో ఇప్పటికే కళాకారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించారు.ఈ ఏడాది ధూర్జటి కళాప్రాంగణాన్ని ప్రత్యేక కళాకారులు రూపకల్పన చేయనున్నట్లు ఇఓ వివరించారు. ఆలయాధికారులు,సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు పరుగులు తీస్తున్నారు. ఆర్‌డిఓగా ఇక్కడి శివరాత్రిని గమనించిన ఇఓ రామారావు ఎప్పటికప్పుడు పనుల్ని సమీక్షించుకుంటున్నారు. ఈ ఏడాది సాంస్కృతిక కార్యక్రమాల్లో హుందా తనం ఉండాలని ఇఓ భావిస్తున్నారు. రాష్ట్ర నలుమూ లల కళాకారులకు ధూర్జటి కళాప్రాంగణంలో అవకాశం కల్పించుటకు ఇఓ ఆదేశించారు.

**ధూర్జటి కళాప్రాంగణం ఓ ప్రత్యేక ఆకర్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్ని ఈ ఏడాది ఘనంగా నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు.ధార్మిక కార్యక్రమాల పట్ల ఎంతో అవగాహన ఉన్న ఇఓ రామారావు ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించే అవకాశం రావటంతో గతంలో ఎన్నడూ నిర్వహించిన రీతిలో నిర్వహించుటకు సన్నాహాలు చేపట్టారు. భోళాశంకరుడు నాట్యప్రియుడు కాబట్టి ఇక్కడ సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రతి ఏడాది కొత్తదనాన్ని కోరుకునే ప్రజలకు, శివభక్తులకు ధూర్జటి కళాప్రాంగణంలో ఈ సారి వేదిక బ్యాక్ గ్రౌండ్‌ను రూపకల్పన చేయటానికి నిర్ణయించారు. వేదిక ఈ సారి భక్తుల్ని ఆకట్టుకుంటుందని ప్రత్యేకాకర్షణగా ఉండాలని సూచించారు. 13రోజుల పాటు సంప్రదాయ నృత్యాలు, రంగస్థల నాటకాలు, హరికథలు, ధార్మిక ప్రసంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

# కలియుగ భస్మాసురుడు సిఎం జగన్

### ప్రజలు ఓటుతో బుద్ధిచెప్పాలి
### 2024ఎన్నికల్లో టిడిపి-జనసేన గెలుపును ఎవ్వరూ ఆపలేరు
### పత్తికొండ బహిరంగ సభలో మాజీ సిఎం చంద్రబాబునాయుడు



**పత్తికొండ,జనవరి 28,ప్రభాతవార్త:** కలియుగ భస్మాసురుడు జగన్‌మోహన్‌రెడ్డి అని ఈ భస్మాసురుడికి ప్రజలు ఓటుతో బుద్ధిచెప్పాలని తెదేపా అధినేత,మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఆదివారం రా..కదలిరా..కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పత్తికొండలో పర్యటించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపముఖ్యమంత్రి కెఈ క్రిష్ణమూర్తి,మాజీ కేంద్ర సహాయ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి,మాజీ మంత్రి కెఈ ప్రభాకర్, టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబులు పాల్గొన్నారు. స్థానిక ఆదోని రోడ్డులో ప్రమోద్‌కుమార్ వెంచర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పీడిస్తున్న కలియుగ భస్మాసురుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆ రోజు శివుడు భస్మాసురుడుకి వరం ఇస్తే శివుడి తలమీదే చేయి పెట్టాలని చూశాడని..ఈ భస్మాసురుడు ఒక్కచాన్స్ అంటూ మీ తలల మీద చేయిపెట్టాడన్నారు. రానున్న ఎన్నికల్లో మీ ఓటుతో ఆ భస్మాసురుడికి ఓడించే భాద్యత మీదేనని ప్రజలనుద్దేశించి అన్నారు. రా..కదలిరా..అని తాను పిలుపునిస్తే లక్షలమంది తరలిరావడం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వంపైన ఇంత వ్యతిరేకత చూడలేదని ప్రస్తుత వైసిపి ప్రభుత్వంపై ఎన్నడూ లేనంతగా వ్యతిరేకత పెరిగిపోయిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్నివర్గాల వారికి సమ న్యాయం చేశామన్నారు. తెలుగువారు ఎక్కడున్నా వారిని అభివృద్ధి చేసేందుకు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానన్నారు. వైసిపి నాయకులు నాకు వయసు గురించి మాట్లాడుతున్నారని అది నా నంబర్ మాత్రమేనని కొబ్బరికాయ కొట్టడానికి కూడా చేతకాని వారు,నడుమును కూడా వంచని వారు నా గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన ట్రాక్ రికార్డు నాకు ఉందన్నారు. నాకు ఒక భాద్యత ఉందని నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయడమే నా ధ్యేయమన్నారు. మిషన్ 2029కి భారతదేశంలో ఏపిని నంబర్‌వన్‌గా తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. అభివృద్ధిలో భాగమే అమరావతి,పోలవరం, పరిశ్రమలు, ఇండస్ట్రీలు తేవడం జరిగిందని కానీ అవన్నీ కూడా దుర్మార్గుడు వచ్చి ధ్వంసం చేశాడన్నారు. నేడు నా సంకల్పం ఇవన్నీ బాగు చేసి రాష్ట్రాన్ని ట్రాక్‌లో పెట్టడం నా భాద్యత అన్నారు. నేను పదవుల కోసం ఆరాటపడడం లేదని రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమన్నారు. అందుకు ఐదుకోట్ల మంది స్టార్ కా ్యంపెనర్ కావాలన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరు తనకు సహకరించి తెదేపా-జనసేన కూటమిని ఆశీర్వదించాలన్నారు. కర్నూలు జిల్లాకు ఎయిర్‌పోర్టు తీసుకొచ్చిన ఘనత తమదేనన్నారు. ఒక టీకొట్టులో లేదా ఒక బస్సులో లేదా ఒక రచ్చబండలో చర్చపెట్టి నేను ఏమి చేశాను..జగన్ ఏమి చేశాడో..బేరేజు చేసుకోవాలన్నారు. జగన్ పాలనలో యువతకు ఉద్యోగాలు వచ్చాయా జాబ్‌క్యాలెండర్ వదిలాడా..మద్యపాన నిషేదం చేశాడా..అని ప్రశ్నించారు. రాయలసీమకు నీరు రావాలంటే శ్రీశైలం,తుంగభద్ర నుండి రావాలన్నారు. గోదావరి నీరు రాయలసీమకు తీసుకురావడమే నా సంకల్పమన్నారు. పట్టిసీమ ద్వారా 128టిఎంసిల నీరు తీసుకొస్తానన్నారు. 2024ఎన్నికల్లో తెదేపా-జనసేన కూటమి అధికారంలోకి వస్తే యువగళం కింద ఏడాదికి 4లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. డిఎస్‌సిని వదిలి జాబ్‌క్యాలెండర్ ఇస్తామన్నారు. వలసలు వెళ్లకుండ వర్క్ ఫ్రమ్ హోం ఇస్తామన్నారు. ప్రతి ఆడబిడ్డకు రూ.1500లు, తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు రూ.15వేలు అందిస్తామన్నారు. అలాగే మహిళ లందరికి ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. ఏపిని అభివృద్ధి చేసే భాద్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్‌లోని 7నియోజకవర్గాల ఇంచార్ జ్‌లు కోట్లసుజాతమ్మ, మీనాక్షినాయుడు,తిక్కారెడ్డి,జయనాగేశ్వరరెడ్డి,టిజి భరత్,గుడిసె కృష్ణమ్మ,సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లాలోని అన్ని మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రం అతలాకుతలం

### రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా టీడీపీదే

**నెల్లూరు జనవరి 28, ప్రభాతవార్త-వైద్యం:** ముద్దులుపెడుతూ, తలలు నిమురుతూ రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన జగన్ మీబిడ్డ కాదని, రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డని జగన్ ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్వజమెత్తాడు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని ఎస్‌వీజీఎస్ కాలేజీ గ్రౌండులో ఆదివారం టీడీపీ నేతలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రా కదలి రా బహిరంగసభకు చంద్రబాబునాయుడు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఎవరూ బాగుపడలేదన్నారు. ప్రతిరంగం జగన్ బాధితులేనని ఆక్రోశం వ్యక్తంచేశాడు. రాష్ట్రం నుంచి ప్రజలు పారిపోయేలా చేశాడని, అంతటితో ఆపకుండా పోలీసు వేధింపులతో ప్రజలు ఆత్మహత్యలు చేసుకునేస్థాయికి పరిస్థితులను తీసుకొచ్చాడన్నాడు. అమర్‌రాజా సంస్థపై దాడిచేసి, ఆ సంస్థ ఇతర రాష్ట్రాలకు పారిపోయేలా చేసి, గల్లా జయదేవ్ రాజకీయాల నుండి తప్పుకునేలా చేశాడన్నాడు. మాచర్ల నియోజకవర్గంలో మత్స్యకార్మికుడు పోలీసుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకునేలా చేయడం, రాష్ట్రంలో ఉన్నపరిస్థితులకు ఉదాహరణగా చెప్పుకోవచ్చన్నారు. టీడీపీ జనసేన కూటమి అధికారంలోకి రాగానే యువతకు ఉపాధి కల్పిస్తామన్నాడు. యువతకు ఉద్యోగాలు వచ్చేంతవరకు రూ.3వేలు చొప్పన నిరుద్యోగభృతి అందిస్తామన్నాడు. రైతులకు గోనుసంచులు కూడా ఇవ్వలేని వారు, రైతు భరోసా గురించి మాట్లాడుతున్నారన్నాడు. టీడీపీ హయాంలో రూ.60క్వాటర్ బాటిల్‌ను ఇప్పుడు రూ.200పెరిగిందని, అది కూడా నాశిరకమేనని, మద్యపాన నిషేదం అమలు చేసేదాకా, ఓటు అడగనని చెప్పిన జగన్ ఇప్పుడు ఏమిచేస్తున్నాడని ప్రశ్నించాడు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీమంత్రులు సోమిరెడ్డి, పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, అబ్దుల్‌అజీజ్, కంభం విజయరామిరెడ్డి, పాశం సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిరంతర ప్రజా ఆందోళన కారుడు కామ్రేడ్ పెద్దన్న

### పెద్దన్న సంస్మరణ సభలో వక్తలు వెల్లడి

**అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో:** పీడిత ప్రజల నాయకుడు, సిపిఐ (ఎంఎల్)రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎ ఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ సి.పెద్దన్న సంస్మరణ సభ సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురంలోని రజక నగర్‌లో జరిగింది. సభకు ముందు రజక నగర్‌లో తాత్కాలికంగా నిర్మించిన స్తూపం దగ్గర వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సిపిఐ(ఎంఎల్) పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు, నాయకులు, ప్రజలు నివాళులు అర్పించారు. అనంతరం కమ్యునిటీ హాలులో జరిగిన సభలో సిపిఐ (ఎంఎల్) కేంద్ర నాయకులు, రాష్ట్ర నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, వివిధ కాలనీల ప్రజలు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు నివాళులు అర్పించారు. సభకు అధ్యక్షత వహించిన సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర నాయకులు ఎస్.ఝాన్సీ ప్రసంగిస్తూ మార్క్సిజాన్ని తాత్విక దృక్పథంగా స్వీకరించిన కామ్రేడ్ పెద్దన్న పార్టీ చైతన్యంతో పిడిత ప్రజా ఉద్యమ నాయకుడుగా ఎదిగిన తీరును వివరించారు. సిపిఐ (ఎంఎల్) కేంద్ర నాయకులు గుర్రం విజయ్‌కుమార్ మాట్లాడుతూ పెద్దన్న వదిలిపెట్టి పోయిన సామాజిక సమానత్వం, వర్గ విప్లవం కోసం కృషి సాగించినప్పుడే ఆయనకు మనం నిజమైన నివాళి అర్పించిన వారమవుతామన్నారు. మానవ హక్కుల వేదిక నాయకులు ఎ స్‌ఎం బాషా, సిపిఐ (ఎంఎల్) కేంద్ర కమిటీ సభ్యులు కా.ప్రసాదన్న, ఎఐఎఫ్‌టియు (న్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.కిషోర్ బాబు మాట్లాడారు. ఇంకా ఈ సభలో డాక్టర్ గేయానంద్ (ఎక్స్ ఎమ్మెల్సీ), తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, రంగన్న, మానవ హక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్, చాగనూరు మల్లికార్జున రెడ్డి, అడ్వకేట్, ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర నాయకులు గణేష్ పండా, స్త్రీ విముక్తి సంఘటన ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, సిపిఐ (ఎం) నాయకులు జి.ఓబులు, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, అనంతపురం నగర డిప్యూటీ మేయర్ కొగటం భాస్కర్‌రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు నారాయణస్వామి, పిడిఎస్‌ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్, తెలుగు గంగ హెచ్‌ఆర్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురేష్, పెద్దన్నకుమారుడు ప్రమోద్‌కుమార్, కుమార్తె శశి తదితరులు ప్రసంగించారు.



## జెసి కుటుంబానికి రెండు సీట్లు ఇస్తాడు..

### చంద్రబాబు తమను విశ్వసిస్తాడని నమ్మకం ఉంది:ప్రభాకర్ రెడ్డి

**అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లాలో జెసి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ రెండు టికెట్లు ఇస్తుందని నమ్ముతున్నా. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఈ విషయంలో జెసి కుటుంబాన్ని నమ్ముతారని విశ్వసిస్తున్నాను, అనంతపురం ఎంపి సీటు జెసి పవన్‌రెడ్డికి వస్తుందని మాజీ ఎమ్మెల్యే తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి అభిప్రాయ పడ్డారు. తాడిపత్రి నియోజకవర్గ పెద్దవడుగూరు మండలంలో ఆరు రోజులపాటు యువ చైతన్య బస్సు యాత్రను జెసి ప్రభాకర్‌రెడ్డి చేపట్టారు. ఆదివారం చైతన్య యాత్ర ముగింపు సందర్భంగాపెద్దవడుగూరు మండల కేంద్రంలో ప్రభాకర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. 2019 ఎన్నికల్లో 6,200 ఓట్లు తమకు తక్కువ రావడంతో ఎందుకు తక్కువ వచ్చాయో తెలుసుకోవడానికి తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దవడుగూరు మండలం నుంచి యువ చైతన్య యాత్ర పేరుతో బస్సు యాత్ర చేపట్టామని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో అందరూ మాదిరి కాకుండా చంద్రబాబునాయుడు మా కుటుంబాన్ని అదరించి రెండు స్థానాలు ఇస్తారని భావిస్తున్నామన్నారు. కాగా తాడిపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండలంలో జెసి ప్రభాకర్‌రెడ్డి యువ చైతన్య యాత్ర పేరుతో చేపట్టిన బస్సు యాత్ర ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో జెసి ప్రభాకర్‌రెడ్డితోపాటు జెసి అస్మిత్‌రెడ్డి, ఇతర మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చారు. ఆదివారం పెద్ద వడుగూరులో సాయిబాబా ఆలయం వద్ద నుంచి టిడిపి జనసేన నాయకులతో కలిసి సుమారు 1500 మందితో ర్యాలీ చేసి యాత్ర ముగింపు చేశారు. ఈ కార్యక్రమంలో జెసి ప్రభాకర్‌రెడ్డితోపాటు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అస్మిత్‌రెడ్డి జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ టిడిపి కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్‌ఆర్ కట్టిన ప్రాజెక్టులు పూర్తిచేయని జగన్ వారసుడా!?

### రాజధాని లేని పాపం వైసిపిదే
### కాంగ్రెస్ పార్టీ గెలుపునకు నేను రెడీ
### అంటూ తిరుపతిలో షర్మిల ప్రతిన

**తిరుపతి,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నగరంలో పదిసంవత్సరాల క్రిందట ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన ప్రత్యేక హోదా ఇచ్చిందేమిటని స్పందించారు. హోదా కోసం తిరుపతిలో కోటి ఆత్మహత్య చేసుకున్నారని ఆమె గుర్తుచేశారు. హోదా వస్తే రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు వచ్చేవని, లక్షల్లో ఉద్యోగాలు వచ్చేవన్నారు. పోలవరానికి కాంగ్రెస్ జాతీయ హోదా ఇస్తే, మోదీ నిధులు కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్రప్రజలకు మంచి చేయలేని చంద్రబాబు, వైఎస్ జగన్ కూడా మోదీకి బానిసలైన కేడీలేనని విమర్శించారు. ఆంధ్రరాష్ట్ర ప్రజలకు అన్యాయం



హామీ నెరవేరలేదని, పోలవరం పూర్తికాలేదని, రాజధాని లేదని ఇంకా మొత్తం దోచుకుంటే మీరు కేడీగాక మోడీ ఎలా అవుతారని ఆంధ్రప్రదేశ్ పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ప్రధానిగా మీరు ఇచ్చిన హామీల మాట నిలబెట్టుకోలేకపోవడం సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. అప్పటి కాంగ్రెస్ ప్రత్యేక హోదా ఐదేళ్ళు సరిపోదు 10 సంవత్సరాలు కావాలని చెప్పారన్నారు. 10ఏళ్లు కాదు 15ఏళ్ళు హోదా కావాలని చంద్రబాబు ఇదే ప్రదేశంలో నిలబడి అడిగినా మోదీ జరుగుతోందని ఆవేదనతో నాపుట్టింటికి వచ్చానని అన్నారు. రాజధాని రావాలని, ప్రజలకు మేలుజరగాలని వచ్చానని, ఇందుకు ఎంతటి త్యాగానికైనా నేను సిద్ధమని, ఎంతటి పోరాటినికైనా నేను సిద్ధం..నేను రెఢీ..మీరు రెఢీనా అంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌రాష్ట్రనేతలు జెడి శీలం, రఘువీరారెడ్డి, పల్లంరాజు, కొప్పులరాజు, గిడుగురుద్రరాజు,డాక్టర్ చింతామోహన్, ప్రమీలమ్మ, గౌడపేరచిట్టిబాబు,పిసిసినాయకులు పాల్గొన్నారు.

## బహిరంగసభ వేదికపై రాళ్లదాడి

### తృటిలో తప్పిన ప్రమాదం: పలువురుకార్యకర్తలకు గాయాలు
### ఇది పిరికిపందల చర్య.. భయపడేది లేదు: కన్నా

**సత్తెనపల్లి, జనవరి 28, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా సత్తెనపల్లి తెదేపా ఇన్‌చార్జి, మాజీమంత్రికన్నా లక్ష్మీనారాయణ ఆదివారం తొండపి సెంటర్‌లో జరిగిన సభలో ప్రసంగిస్తుండగా వేదికపైకి రాళ్లదాడి





జరిగింది. ఆయితే ఆయనతృటిల్లో తప్పింకున్నారు. వివరాలిలా ఉన్నాయి.. ముప్పాల మండలంలోని తొండపి గ్రామంలోటిడిపి ఇన్‌చార్జి కన్నాలక్ష్మీనారాయణ బహిరంగ సభలో ప్రసంగిస్తుండగా ఆయనపై రాళ్లదాడి చోటుచేసుకుంది. ఈ దాడికి పాల్పడింది ఎవరనేది తెలియాల్సి ఉంది. అయితే ఈ ఘటనలో కొందరుకార్యర్తలకు గాయాలయ్యాయి. వీరిని ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు.. ఈ ఘటనపై కన్నా స్పందించారు. ఈసందర్భంగా కార్యకర్తల నుద్దేశించి మాట్లాడుతూ,ఇది పిరికి పందల చర్య అని ఎక్కడా భయపడే ప్రసక్తే లేదన్నార. దాడులుచేస్తే వెనుకంజ వేయనని, రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానన్నారు. కార్యకర్తలు ఎక్కడా అధైర్యపడొద్దని విజ్ఞప్తి చేశారు. 1980లోనే ఇలాంటి రాజకీయాలు తాను చూశానని, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో రాజకీయాలు చేశానని కన్నా పేర్కొన్నారు. భయం అనేది నా రక్తంలోనే లేదన్నారు. అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుందని, ఏ ఒక్క కార్యకర్తకు ఇబ్బంది ఎదురైనా తాను ఇబ్బందిపడినట్టే అని అన్నారు. కార్యకర్తలు, ప్రజలు ధైర్యంగాఉండాలని రానున్నది టిడిపి-జనసేన ప్రభుత్వమే అని అన్నారు.

## దుర్గమ్మకు బంగారు కాసులపేరు



### 30న హుండీల లెక్కింపు

**ఇంద్రకీలాద్రి, జనవరి 28, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన దుర్గమ్మకు రాజమండ్రికి చెందిన జె హైమవతి, జెవికెటి ప్రభాకరరావు మరియు కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారికి అలంకారార్ధం 23.5 గ్రాముల బంగారు కాసులపేరును ఆలయ సహాయ ఈవో ఎన్ రమేష్‌బాబుకు విరాళముగా అందచేశారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మ ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రాలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. మంగళవారం ఆలయాధికారులు, బ్యాంకు అధికారులు పోలీసులు తదితరుల సమక్షములో ఆలయ హుండీలు లెక్కించనున్నారు. **సూర్యోపాసన :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఆదివారం ఆలయ అర్చకులు సూర్యోపాసన నిర్వహించడమైనది. వరుస శలవులు కారణముగా భక్తుల రద్దీ ఎక్కువ వుండడంతో ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలుగకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.

## ఆర్య వైశ్యులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన వారికే మద్దతు

### మాజీ రాజ్య సభ సభ్యులు టి.జి.వెంకటేష్



**అనంతపురం సిటీ, జనవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆర్య వైశ్యులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీలకు ఆరర్య వైశ్యులంతా మద్దతుగా నిలుస్తారని ఆర్య వైశ్య సంఘం నేత, మాజీ రాజ్య సభ సభ్యులు టి.వి.వెంకటేష్ స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా ఆర్య వైశ్య సంఘం ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికిముఖ్య అతిథులుగా మాజీ రాజ్య సభ సభ్యులు టి.జి.వెంకటేష్ సీనియర్ నాయకులు పోతుల సురేష్, ఆర్యవైశ్య మహా సభ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య మహా సభ పొలిటికల్ చైర్మన్ కోటా సత్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కమిటీతో వారు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాజీ రాజ్య సభ సభ్యులు టిజి.వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సేవా తత్పరులు అన్నారు. ఏ కార్యక్రమానికైనా తమవంతు సాయం చేసి ఉదారంగా నిలుస్తారన్నారు. ఆర్యవైశ్య సభ్యుల అభ్యున్నతి కోసం గతంలో ప్రభుత్వాలతోపోరాడి రూ.100 కోట్ల నిధులను విడుదల చేయించుకున్నామన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ఆర్య వైశ్యులకు ఆర్థిక చేయూతగా నిలిచేందుకై ఆ నిధులను వెచ్చించామన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం 1000 కోట్లు ఇస్తామని చెప్పి వాటిని విస్మరించిందని, కనీసం గతంలో మాదిరి 100 కోట్లు అయినా కేటాయించాలన్నారు. అంతేకాకుండా స్వాతంత్ర్య అనంతరం రాష్ట్రంలో 45 మందికిపైగా ఎమ్మెల్యేలుగా ఆర్యవైశ్యులు ఉండేవారని, ప్రస్తుతం నలుగురు ఐదుగురు కూడా ఉండటం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలు ఆర్య వైశ్యులకు ఎమ్మెల్యేలుగా, ఎంపిలుగా అవకాశం కల్పించాలని టికెట్లు ఇచ్చిన వారిని గెలిపించుకునే బాధ్యత తాము తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## ఏపి ప్రజల హక్కుల కోసం పోరాడడానికి వచ్చా

### బాబు, జగన్, పవన్ ఒక్కటే అని ప్రజలు గుర్తించాలి
### కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి

**అనంతపురం ఓల్డ్‌టౌన్, జనవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్ర విభజన జరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హక్కుల కోసం పోరాడడానికి కాంగ్రెస్ పార్టీలో చేరి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చానని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి పునరుద్ఘాటించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఏపి పర్యటనలో భాగంగా కార్యకర్తల సమావేశం నిర్వహిస్తూ ఆదివారం అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసి కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘువీరారెడ్డి, జెడి శీలం, గిడుగు రుద్రరాజు, సాకే శైలజనాథ్‌లతో కలిసి సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం లలిత కళాపరిషత్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉన్నప్పటికి ఆ ప్రభుత్వం భారతీయ జనతాపార్టీ కనుసన్నల్లో నడుస్తోందన్నారు. బిజెపి అంటే బాబు, జగన్, పవన్‌కళ్యాణ్ అని ఎద్దేవా చేశారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గుర్తించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించిన బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి గాని, టిడిపికి గాని ఓటు వేస్తే అది బిజెపికి ఓటు వేసినట్లేనన్నారు. అనంతపురం జిల్లా దేశంలోనే అత్యంత తక్కువ వర్షపాతం కలిగిన రెండవ జిల్లాగా వుందని ఇలాంటి కరువు జిల్లాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు విస్మరించి చోద్యం చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు అనంతపురం జిల్లాపై ప్రత్యేక చొరవ చూపి హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్ట్‌ను తీసుకొచ్చారని ఆ ప్రాజెక్ట్‌ను కాంగ్రెస్ హయాంలో 90 శాతం పూర్తి చేశారని ఆ తరువాత ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన టిడిపి కానీ, వైసిపి కానీ ఆ ప్రాజెక్ట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం అనంతపురం జిల్లా కేంద్రంగా ప్రారంభించబడినప్పటికి నేడు అదే పథకం పూర్తిస్థాయి నిర్వీర్యం చేసే దిశగా సాగుతోందన్నారు. కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాలో పనులు లేక ప్రజలు వలస వెళుతున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడం మానేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వున్న తరుణంలో అనంతపురం జిల్లాలో 20 లక్షల ఎకరాలకుపైగా వేరుశనగ పంట వేసే వారని గుర్తు చేశారు. వేరుశనగ పంట రాణి పక్షంలో మీకు డబ్బు పంట పండిస్తామని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ రుణమాఫీ ప్రకటించారని ఇన్‌పుట్ సబ్సిడీ పంటల బీమా అందచేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ప్రభుత్వాలు క్రాప్ ఇన్సూరెన్స్ ఇన్‌పుట్ సబ్సిడీ పూర్తిగా విస్మరించాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ, వైకాపా పార్టీలు బిజెపి పార్టీకి పొత్తులుగా మారాయని విమర్శించారు. ఈ రెండు పార్టీలు రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేస్తున్నాయని ఈ పరిస్థితిని అడ్డుకోవాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు.

## రైల్వేలోకో రన్నింగ్ సిబ్బందికి మానసిక ప్రశాంతతే కీలకం

### కుటుంబ సభ్యులకు డిఆర్‌ఎం వినీత్ సింగ్ ఉద్బోధ

**గుంతకల్లు రైల్వే, జనవరి 28 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే పని చేస్తున్న లోకో రన్నింగ్ సిబ్బందికి ఎలాంటి మానసిక ఒత్తిళ్లులేని జీవన విధానం, ప్రశాంతతలే అత్యంత ముఖ్యమని, గుంతకల్లు డిఆర్‌ఎం వినీత్ సింగ్ తెలిపారు. దేశ వ్యాప్తంగా నిత్యం 21వేల రైళ్ల రాకపోకలు సాగిస్తున్నాయని, వీటి నిర్వాహణలో రైల్వేలోని అన్ని విభాగాల కంటే భద్రతాపరంగా రైల్వే లోకో రన్నింగ్ సిబ్బంది పాత్ర అత్యంత సున్నితమైనదని, ప్రధానమైనదన్నారు. డివిజన్ పరిధిలో డబ్లింగ్, విద్యుత్‌రైలు మార్గాలు దాదాపుగా పూర్తి కావడంతో గంటకు 130 కిలోమీటర్ల వేగంతో రైళ్లను నడుపుతున్నామని, రైల్వేలో భద్రతా అత్యంత ప్రాధాన్యతాంశంగా కొనసాగుతోందని, భద్రతా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్షణాల్లో వేలాది ప్రాణాలు గాలిలో కలిసి పోవడంతోపాటు, తక్షణం ఉద్యోగం ఊడిపోయి కష్టాల భారిన పడాల్సి వస్తుందనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని లోకో రన్నింగ్ సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉంటూ రైళ్లను నడపాలని కోరారు. రాబోయే రోజుల్లో




రైల్వే లోకో రన్నింగ్ సిబ్బంది కుటుంబాలతో డిఆర్‌ఎం వినీత్ సింగ్ ఆత్మీయ సమావేశం

రాయలసీమలోని గుంతకల్లు డివిజన్ పరిధిలో గుంతకల్లు, గుత్తి, రాయచూరు, ద్రోణాచలం, రేణిగుంట, తిరుపతి, ధర్మవరం, నందలూరు ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్‌లలో కూడా లోకో రన్నింగ్ సిబ్బంది కుటుంబాలకు ప్రత్యేక సెమినార్‌లను, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ తరహా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి, రైళ్ల నిర్వహణకై గుంతకల్లు డివిజన్ లోకో రన్నింగ్ సిబ్బంది నిత్యం అప్రమత్తంగా, నిబద్ధతలతో భద్రతా ప్రమాణాలకు అణుగుణంగా, సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తాజాగా గుత్తి రన్నింగ్ రూంలో లోకో రన్నింగ్ సిబ్బంది, కుటుంబాలతో సహా డిఆర్‌ఎం వినీత్ సింగ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ ఇష్టాగోష్టి సమావేశాన్ని నిర్వహించి హోదాలను ప్రక్కకు పెట్టి, లోకో పైలెట్లు, ఎఎల్‌పిల, కుటుంబ సభ్యుల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రేయింబవళ్లు విధులు నిర్వహించి ఇంటికి చేరుకున్నా అనంతరం వారు మానిసకంగా ఎలాంటి ఒత్తిళ్లకు గురి అయ్యే విషయాలను చెప్పి వారికి మానిసక ప్రశాంతత లేకుండా ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు.

ఈ సందర్భంగా లోకో రన్నింగ్ సిబ్బంది కుటుంబాలు తమ మనోభావాలను వ్యక్త పరిచారు. సమావేశంలో అదనపు డిఆర్‌ఎం సుధాకర్, సీనియర్ డిఇఇ(టిఆర్‌ఎస్‌ఓ) వీరయ్య, సీనియర్ డిపిఓ జయశంకర్‌చౌహాన్, సీనియర్ డిఎంఇ రమేష్, సీనియర్ డిఇఎన్ సెంట్రల్ సంజీవకుమార్, సీనియర్ డిఎస్‌ఓ చంద్రశేఖర్, డిఎంఓ డాక్టర్, పి.విజయలక్ష్మి, సిఎల్‌ఐలు మనీష్, బాలస్వామి, రాజు, అధిక సంఖ్యలో లోకో రన్నింగ్ సిబ్బంది, వారి కుటుంబాలు పాల్గొన్నాయి.

# చేజేతులా వదులుకున్న తొలిటెస్ట్



## బ్యాటింగ్ వైఫల్యంతోనే భారత్ ఓటమి

## 28 పరుగుల తేడాతో ఇంగ్లండ్ విజయం

**హైదరాబాద్(ఉప్పల్):** ఇంగ్లండ్ భారత్‌జట్లమధ్య హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా ముగిసిన తొలిటెస్ట్‌లోభారత్ ఓటమి చవిచూసింది. ఇరుజట్లు విజయం కోసం హోరాహోరీ పోరాడినా ఇంగ్లండ్ అద్భుత బౌలింగ్‌తోభారత్‌కు షాకిచ్చింది. నాలుగోరోజు ఇంగ్లండ్‌రెండో ఇన్నింగ్స్‌లో 420 పరుగుల భారీ స్కోరుచేయడంతో భారత్‌ముందు 231 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. ఛేదనలో భారత టాపార్డర్, మిడిలార్డర్ తడబడింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 69.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌట్ అయింది. ఫలితంగా ఇంగ్లండ్ 28 పరుగుల తేడాతో గెలిచింది. ఛేదనలో 119 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన భారత్‌ను అశ్విన్ 84 బంతుల్లో 28 పరుగులు సాధించాడు. కోనశ్రీకర్‌భరత్ 59 బంతుల్లో 28 పరుగులుచేసి ఆదుకున్నారు. భారత్ విజయానికి చేరువగా వచ్చినాతొలిటెస్ట్ ఆడుతున్న ఇంగ్లండ్ స్పిన్నర్ టామ్ హార్ట్లీ తన స్పిన్‌తో భారత్‌ను చుట్టేసి ఇంగ్లండ్‌కు విజయాన్ని అందించాడు. రెండో ఇన్నింగ్స్‌లో అతడు ఏడు వికెట్లు తీసి భారత్‌ను దెబ్బతీసాడు. ఆదివారంఓవర్‌నైట్ స్కోరు 316-6తో ప్రారంభించిన ఇంగ్లండ్ మరో 104 పరుగులుజోడించింది. ఓలిపోప్ 196 పరుగులుచేసి త్రుటిలో డబుల్‌సెంచరీ కోల్పోయాడు. రిహాన్ అహ్మద్ 28, టామ్ హార్ట్లీ 34 పరుగులతో రాణించడంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 420 పరుగుల భారీ స్కోరుచేసింది. టీమిండియా ముందు 231 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. లక్ష్యఛేదనలో భారత్‌కు ఓపెనర్లు తొలి వికెట్‌కు 42 పరుగులుజోడించారు. తొలి ఇన్నింగ్స్‌లో ధాటిగా ఆడిన జైస్వాల్ రెండో ఇన్నింగ్స్‌లో 35 బంతులాడి 15 పరుగులే చేసాడు. టామ్ హార్ట్లీవేసిన 12వ ఓవర్‌లో భారత్‌కు డబుల్‌షాకులు తాకాయి. జైస్వాల్‌తోపాటు శుభ్‌మన్‌గిల్‌కూడా ఔట్ అయ్యాడు. 58 బంతులాడి 39 పరుగులుచేసిన రోహిత్‌శర్మను కూడా హార్ట్లీనే ఔట్‌చేసాడు. 63 పరుగులకే భారత్‌మూడు వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలో కెఎల్‌రాహుల్ 22 పరుగులుచేసి ఆతిథ్య జట్టు అక్షర్‌పటేల్ 17పరుగులుచేసాడు. ఈ దశదరా నాలుగో వికెట్‌కు 32 పరుగులుజోడించారు. కానీ టీ విరామం తర్వాత భారత్‌ను హార్ట్లీమళ్లీ దెబ్బకొట్టాడు. అక్షర్‌పటేల్‌ను బౌల్డ్‌చేసి టీమిండియాను కష్టాల్లోకి నెట్టాడు. ఆదుకుంటాడనుకున్న రాహుల్‌శ్రేయస్ అయ్యర్(13)లు నిరాశపరిచారు. తొలి ఇన్నింగ్స్‌లో 87 పరుగులుచేసిన రవీంద్రజడేజా రెండు పరుగులేచేసాడు. స్టోక్స్ అద్భుతమైన త్రోకు రనౌట్ అయ్యాడు. అయ్యర్‌ను జాక్‌లీచ్ ఔట్‌చేయడంతో భారత్ ఏడు వికెట్లు నష్టపోయి కష్టాల్లోపడింది. క్రమం తప్పకుండా వికెట్లు నష్టపోతున్న భారత్‌ను సీనియర్ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్‌తోపాటు కీపర్ శ్రీకర్‌భరత్ ఆదుకున్నారు. స్పిన్‌తో విజృంభిస్తున్న ఇంగ్లండ్ బౌలర్లను ఈజంట అద్భుతంగా అడ్డుకుంది. అనవసర షాట్లకు పోకుండా మంచి బంతులను గౌరవిస్తూనే గతితప్పిన బంతులకే పరుగులను రాబట్టారు. 8 వికెట్‌కు ఈ ద్వయం 8వ వికెట్‌కు 57 పరుగులుజోడించింది. ఇంగ్లండ్ బౌలర్లను 21 ఓవర్లపాటు నిలువరించారు. చివరిరోజుకు ఫలితం వస్తుందని, సోమవారం వరకూ లాగుతారని అంతాభావించారు. ఆతమరో రెండు ఓవర్లలో ముగుస్తుందనగా భరత్‌ను హార్ట్లీ బౌల్డ్‌చేసాడు. ఆతర్వాతి ఓవర్‌లోకూడా అశ్విన్‌ముందుకొచ్చి ఆడబోయి స్టంపౌట్ అయ్యాడు. చివరి బ్యాటర్‌గా వచ్చిన సిరాజ్ 12 బుమ్రా ఆరు పరుగులు పదో వికెట్‌కు 25 పరుగులుజోడించారు. అయితే మళ్లీ హార్ట్లీయే వేసిన చివరి ఓవర్‌లో సిరాజ్ స్టంపౌట్ కావడంతో ఇంగ్లండ్ ఘనవిజయం సాధించింది.



# బ్యాటింగ్ వైఫల్యమే కొంపముంచింది

## తొలి టెస్ట్ ఓటమిపై రోహిత్

**హైదరాబాద్:** ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో భారత్ ఓటమి తర్వాత కెప్టెన్ రోహిత్‌శర్మ మాట్లాడుతూ బ్యాటింగ్ వైఫల్యంతోనే ఓడిపోయామని చెప్పాడు. తొలతి ఇన్నింగ్స్‌లో 190 పరుగుల ఆధిక్యం లభించడంతో మేం గెలుస్తామన్న నమ్మకం ఉండేదని, కానీ ఓలీపోప్ మాత్రం అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను మలుపు తిప్పాడని అన్నాడు. భారత పరిస్థితుల్లో నేనుచూసిన ఉత్తమ ఇన్నింగ్స్ పోప్‌దే. ఆతడి ఆటతీరుకోసం ఎంత చెప్పుకున్నా తక్కువే. అయితే 230 పరుగులేమీ పెద్ద లక్ష్యం కాదని రోహిత్ అన్నాడు. ఏది ఏమైనా మేం ఒక టీమ్‌గా విఫలం అయ్యాం. మ్యాచ్‌ను ఐదోరోజువరకూ తీసుకెళ్లాలని భావించాను. కానీ వెంటవెంటనే వికెట్లు నష్టపోవడంతో మ్యాచ్ నాలుగురోజుల్లోనే ముగిసిపోయింది. అయితే మా లోయర్ ఆర్డర్ బ్యాటర్లుమాత్రం చివరివరకూ పోరాడారని మ్యాచ్ తర్వాత రోహిత్‌శర్మ అన్నాడు.

# అండర్19 యుఎస్‌ఎపై భారత్ గెలుపు!



**బ్లోంఫోంటీన్:** ఐసిసి అండర్19 ప్రపంచకప్‌లో భారత్ హ్యాట్రిక్ నమోదుచేసింది. గ్రూప్‌స్టేజిలో యుఎస్‌పై 201 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 326 పరుగులుచేసింది. అర్షిన్ కులకర్ణి 108 సెంచరీ సాధించగా ముషీర్‌ఖాన్ 73 పరుగులతో అర్థసెంచరీ పూర్తిచేసాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన యుఎస్‌ఎ 8 వికెట్లు నష్టపోయి 125 పరుగులకే పరిమితమైంది. ఉత్కర్ష్‌శ్రీవాత్సవ 40 పర్వాలేదనిపించాడు. అమోఘ్ ఆరేపల్లి 27 పరుగులుచేయగా ఆరిన్ నడక్కర్ణి 20 పరుగులతో పోరాడినా ఓటమి అంతరం మాత్రం తగ్గింది. భారత బౌలర్లు నమన్ తివారినాలుగు, రాజ్ లింబాని, మురుగన్ అభిషేక్‌ప్రియాంషమోలియా, సౌమీ పాండే తలొక వికెట్‌తీసారు. మంగళవారం నుంచి సూపర్‌సిక్స్ మ్యాచ్‌లు ప్రారంభం అవుతాయి. యుఎస్‌ఎ పై భారత్ బ్యాటర్లు చెలరేగారు. ఓపెనర్ ఆదర్శ్‌సింగ్ 25తో అర్షిన్‌కులకర్ణి తొలి వికెట్‌కు 46 పరుగులుజోడించాడు. ఆదర్శ్ ఔట్ అయిన తర్వాత క్రీజులోకి వచ్చిన ముషీర్‌ఖాన్‌తోకలిసి అర్షిన్ రెండో వికెట్‌కు 155పరుగుల భాగస్వామ్యం నిరినమంచాడు. ముషీర్ ఔట్ అయినప్పటికీ కెప్టెన్ ఉదయ్ సహారన్ 35తో అర్షిన్‌మరో 56 పరుగులుజోడించాడు. ఈ క్రమంలో అర్షిన్ సెంచరీ పూరినతచేసుకున్నాడు. యుఎస్‌ఎ బౌలర్లు పుంజుకోవడంతో స్వల్ప వ్యవదిలో భారత్ వికెట్లను చేజార్చుకుంది. ప్రియాన్షు మోలియా 27, సచిన్‌దాస్ 20, అరవెల్లి అవనీశ్ 12పరుగులుచేసారు. యుఎస్‌ఎ బౌలర్లు అతీంద్ర సుబ్రమణియన్ రెండు, ఆరిన్ నడక్కరి,ఆర్యగార్గ్, రిషిరమేష్ తలో వికెట్ పడగొట్టారు.

# శ్రీలంకబోర్డుపై నిషేధం ఎత్తేసిన ఐసిసి




**కొలంబో:** శ్రీలంక క్రికెట్‌కు అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి గుడ్‌న్యూస్ చెప్పింది. గత ఏడాది నవంబరులో శ్రీలంకక్రికెట్‌పై విధించిననిషేధాన్ని తాజాగా ఎత్తివేసింది. కొంతకాలంగా లంక క్రికెట్‌బోర్డుపై ఓ కన్నేసి ఉంచిన ఐసిసి బోర్డు తీసుకుంటున్న చర్యలపై సంతృప్తిని వ్యక్తంచేసింది. శ్రీలంక క్రీడామంత్రి హరిన్ ఫెర్నాండో ట్వీట్‌చేస్తూ ఎస్సెల్సీపై నిషేధం ఎత్తివేసిందని ప్రకటించారు. గత ఏడాది వన్డే వరల్డ్‌కప్‌లో లంక దారుణ వైఫల్యం నేపథ్యంలో శ్రీలంక ప్రభుత్వం ఎస్సెల్సీ బోర్డుసభ్యులపై వేటువేసింది. క్రికెట్‌బోర్డులోప్రభుత్వ జోక్యాన్ని ఒప్పుకునేదిలేదని, ఐసిసి ఎస్సెల్సీపై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. నిషేధంతో లంక ఈ ఏడాది ఐసిసి అండర్19 ప్రపంచకప్ ఆతిథ్య హక్కులను కోల్పోయింది. ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో జరుగుతున్న ఈ టోర్నీ వాస్తవానికి లంకలో జరగాలి.ఐసిసి నిషేధానికి వ్యతిరేకంగా లంకబోర్డు నవంబరు 21న అప్పీల్‌చేసింది. ఈ క్రమంలో ఐసిసి సిఇఒ జెఫ్ అల్లార్డిస్ లంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేతోపాటు హరిన్ ఫెర్నాండోతో చర్చలుజరిపారు. చర్చలతో సంతృప్తిచెందిన ఐసిసి తాజాగా నిషేధాన్ని ఎత్తివేసింది.

# సింగిల్స్‌లోనూ షాకిచ్చిన ఇటలీ స్టార్ జన్నిక్ సిన్నర్



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి మరో టైటిల్ నెగ్గాలనిచూసిన వరల్డ్ నంబర్‌వన్ నొవాక్ జకోవిచ్‌కు సెమీస్ లో షాకిచ్చిన ఇటలీ కుర్రాడు జన్నిక్ సిన్నర్ మరో సంచలనప్రదర్శనతో ఈ టోర్నీ విజేతగా నిలిచాడు. ఈ 24 ఏండ్ల సంచలనం ఆదివారంమెల్‌బోర్న్‌లోని రాడ్‌లీవర్ ఎరీనా వేదికగా ముగిసిన పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో 3-6, 3-6,6-4,6-4, 6-3 తేడాతో డానిల్ మెద్వదేవ్‌ను ఓడించాడు. తాజా ఓటమితో ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్ దక్కించుకోవాలన్న మూడో సీడ్ మెద్వెదేవ్ కలకలగానే ఉండిపోయింది. 2021, 2022లలో కూడా మెద్వెదేవ్ ఫైనల్‌చేరి పరాజయం పాలయ్యాడు. సెమీస్ జొకోవిచ్‌ను ఓడించి ఫైనల్‌కు దూసుకొచ్చిన నాలుగోసీడ్ సిన్నర్ తుదిపోరులో తొలిరెండు సెట్లు ఓడిపోయినా పుంజుకున్నాడు. వరుసగా మూడు సెట్లు గెలిచి తన కెరీర్‌లో తొలిగ్రాండ్ స్లామ్ టోర్నీని దక్కించుకున్నాడు. ఈ విజయం ద్వారా ఆస్ట్రేలియా ఓపెన్ గెలిచిన తొలి ఇటలీ ప్లేయర్‌గా సిన్నర్ నిలిచాడు. 2014 తర్వాత జొకోవిచ్, ఫెదరర్, నాదల్‌కాకుండా ఆసీస్ ఓపెన్ టోర్నీ గెలిచిన తొలిప్లేయర్ అతడే కావడం విశేషం. 2014లో స్విట్జర్లాండ్‌కు చెందిన స్టాన్ వావ్రింకా గెలిచాడు.

# 27 యేళ్ల తర్వాత ఆసీస్‌పై విండీస్ గెలుపు



**బ్రిస్బేన్:** దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత ఆస్ట్రేలియాపై వెస్టిండీస్ అద్భుత విజయం సాధించింది. ఆసీస్ గడ్డపై 27 ఏళ్ల తర్వాత ఓ టెస్టు గెలిచింది. ఈ సూపర్ గెలుపుతో సిరీస్‌ను సమంచేసుకుంది విండీస్. వెస్టిండీస్ చరిత్రాత్మక విజయంతో సత్తాచాటింది. ఆస్ట్రేలియాకు కంచుకోటగా భావించే బ్రిస్బేన్‌లో ఆజట్టును విండీస్ ఓడించింది. బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానం వేదికగాజరిగిన రెండు టెస్టుల్లో ఆదివారం వెస్టిండీస్ ఎనిమిది పరుగుల తేడాతో ఆసీస్‌పై ఉత్కంఠ విజయం సాధించినాలుగోరోజే గెలిచింది. వెస్టిండీస్ యువబౌలర్ షామర్ జోసఫ్ ఏడు వికెట్లతో అద్భుతప్రదర్శనచేసాడు. బ్యాటింగ్‌చేస్తున్న సమయంలో కాలివేలికి తీవ్ర గాయమైనా నొప్పిని భరిస్తూ బౌలింగ్‌చేసిన 24 ఏళ్లకుర్రాడు ఏకంగా ఏడు వికెట్లు తీసి ఆసీస్‌ను కూప్పకూల్చాడు. విండీస్‌కు చరిత్రలో నిలిచే విజయం అందించాడు. 2016 పరుగుల లక్ష్యఛేదనలో రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ జట్టు 207 పరుగులకు ఆలౌట్ అయింది. సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ 146 బంతుల్లో 91 పరుగులు చేసాడు. చివరివరకూ అజేయంగా నిలిచి ఒంటరిపోరాటం చేసాడు. కామెరూన్‌గ్రీన్ 42 మినహా ఇతర బ్యాటర్లు విఫలం అయ్యాడు. వెస్టిండీస్‌యువ పేసర్ షామర్ జోసెఫ్ 11.5 ఓవర్లలో ఏడు వికెట్లుతీసి విజృంభించడంతో ఆసీస్ బ్యాటింగ్ లైనప్ కుప్పకూలింది. అల్జారీ జోసెఫ్ రెండు,జస్టిన్‌గ్రీవ్స్ ఒక వికెట్‌తీసారు. దీనితో ఈరెండు టెస్టుల సిరీస్ 1-1తో సమం అయింది. రెండు వికెట్లకు 60 పరుగుల ఓవర్‌నైట్ స్కోరువద్ద నాలుగోరోజయిన నేడు ఆటకొనసాగించింది. స్మిత్ ఓవైపు నిలకడగా గ్రీన్‌కాసేపు సహకరించాడు.ఆతర్వాత ట్రావిస్ హెడ్, మిచెల్‌మార్షలు ఆడారు.మార్ష్ పది, అలెక్స్‌క్యారి రెండేరెండు పరుగులుచేసాడు. మిచెల్ స్టార్క్ 21పరుగులు, ప్యాట్‌కమిన్స్‌ను రెండు పరుగులతో షామర్‌జోసెఫ్ ఓ డించాడు. అరంగేట్రంచేసిన సిరీస్‌లోనే రెండోసారి ఐదు వికెట్ల ప్రదర్శన చేసాడు. చివరిగా జోస్ హేజిల్‌వుడ్‌కు పరుగులియ్యకుండా పెవిలియన్‌కు పంపించాడు. రెండోటెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 311 పరుగులుచేయగా ఆస్ట్రేలియా తొమ్మిది వికెట్లకు 289 పరుగులవద్ద డిక్లేర్‌చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 193 పరుగులుచేయగా ఆస్ట్రేలియా ముందు 216 పరుగుల లక్ష్యం నిలిపింది. అయితే చివరివరకూ ఉత్కంఠగా సాగిన రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 207 పరుగులకు ఆలౌట్ అయింది. వెస్టిండీస్ విజయం సాధించింది.

# రిస్క్ తగ్గాలంటే విభిన్న పోర్టుఫోలియోల్లో పెట్టుబడులు!


**ముంబై, జనవరి 28:** ఈ వారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ ఒడుదుడుకులను చూశాయి. ముఖ్యంగా జనవరి 23న సెన్సెక్స్ ఏకంగా 1000 పాయింట్లకు పైగా కోల్పోవడం ఆందోళనకు గురిచేసింది. బుల్స్ జోరు కొంత కనిపించినప్పటికీ బేర్స్ గ్రిప్‌లోనే మార్కెట్లు ఈ వారం



ప్రధానంగా కొనసాగాయి. దీంతో మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి చెలరేగి లక్షల కోట్లు విలువైన పెట్టుబడిదారుల సంపద ఆవిరైంది. ఇలా మార్కెట్లు భారీగా పతనమైనప్పుడు ఇన్వెస్టర్లు గుర్తుంచుకోవాల్సిన, తమ డబ్బును సురక్షితంగా ఉంచుకునేందుకు పాటించాల్సిన ముఖ్యమైన సూత్రాలను ఇప్పుడు పరిశీలిద్దాం. ఈ క్రమంలో వచ్చే వారం మార్కెట్లు ఎలా ఉంటాయనే ఆందోళన కూడా పెట్టుబడిదారుల్లో ప్రధానంగా కొనసాగుతోంది. ఒక్కసారిగా మార్కెట్లు కుప్పకూలడంతో పెట్టుబడిదారులు భయాందోళన చెందకూడదు. భయంలో తీసుకున్న హఠాత్తు నిర్ణయాల కారణంగా తప్పులు చేసేందుకు ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. మార్కెట్ల పతనం సాధారణమైనది తర్వాత ఏం జరుగుతుందో పరిగణించాల్సి ఉంటుంది. డైవర్సిఫైడ్ పోర్ట్‌ఫోలియో రంగాల్లో రిస్క్ బ్యాలెన్స్ చేస్తుంది. మార్కెట్ల క్రాష్‌లు మీ పెట్టుబడులను సులభంగా వైవిధ్య పరచవలసిన అవసరాన్ని నొక్కి చెబుతుంది. మార్కెట్ల క్రాష్ సమయంలో ముందుగా పుకార్లను నమ్మటానికి దూరంగా ఉండడం చాలా ముఖ్యం. తప్పుడు సమాచారాన్ని నమ్మటం వల్ల వినాశకరమైన పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవడానికి పురిగొల్పుతుంది. మార్కెట్ల క్రాష్ సమయంలో భయపడి పెట్టుబడిదారులు చేయకూడని పని నాణ్యమైన స్టాక్‌లలో పెట్టిన సొమ్మును ఎట్టి పరిస్థితుల్లోనూ విరమించకూడదు. పరిస్థితులు చక్కబడగానే ఈ స్టాక్‌లు తమ సామర్థ్యాన్ని తిరిగి పొందే అవకాశం ఉంది. మార్కెట్ క్రాష్ అనేది పోర్ట్‌ఫోలియో పనితీరును ఆడిట్ చేసేందుకు, పెట్టుబడుల్లో జరిగిన లోసుగులను సరిచేసుకోవడానికి వెసులుబాటు కల్పిస్తుంది. పోర్ట్‌ఫోలియోను తిరిగి రీషఫుల్ చేసేందుకు సరైన సమయంగా దీనిని పరిశీలించాలి. మార్కెట్ల పతనం సమయంలో నగదు నిల్వలు కలిగి ఉండడం ప్రయోజనకరం. ఇది మిమ్మల్ని సంక్షోభం నుంచి రక్షించడమే కాకుండా నాణ్యమైన స్టాక్‌లను తక్కువ ధరలకు కొనుగోలు చేసేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది. క్రాష్ నుంచి పెట్టుబడిదారులు అంతర్లీన డైనమిక్స్‌ను అర్థం చేసుకోవడం వల్ల అడ్డంకులను అవకాశాలుగా మార్చుకోవడంలో దోహదపడుతుంది. మార్కెట్ల పతనం సమయంలో మీరు ఆర్థిక సలహాదారులను సంప్రదించడం ఉత్తమం. వారు మార్కెట్లలోని పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకుని సరైన పెట్టుబడి సలహాలను అందిస్తారు. ఇది పెట్టుబడి నిర్ణయాలను సులభతరం చేస్తుంది. పెట్టుబడులు వాస్తవానికి దీర్ఘకాలిక వ్యవహారమని గుర్తుంచుకోండి. స్వల్పకాలిక మార్కెట్ హెచ్చుతగ్గులు గొప్ప స్కీమ్‌లో బాగా విభిన్నమైన పోర్ట్‌ఫోలియోను ప్రభావితం చేయవు. మార్కెట్ విపత్తులను ఎదుర్కోవటానికి సమర్థవంతమైన మార్గం గత తప్పుల నుంచి నేర్చుకోవడం. ప్రతి మార్కెట్ తిరోగమనం ఒక పాఠం.

# బడ్జెట్‌పై రియాల్టీ రంగం కోటి ఆశలు..


**న్యూఢిల్లీ, జనవరి 28:** రియల్ ఎస్టేట్ డెవలపర్లు ప్రభుత్వం నుంచి 4 ప్రధాన అంచనాలను కలిగి ఉన్నారు. ఈ రంగం మరింత బలంగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో రియల్ ఎస్టేట్ రంగం కీలక పాత్ర పోషించడమే దీనికి కారణం. పెరుగుతున్న ఇళ్ల విక్రయాలు సిమెంట్, స్టీల్, ఇటుకలు, ఎలక్ట్రానిక్స్ వంటి ఇతర వస్తువుల అమ్మకాలు పెరగడమే కాకుండా ఉపాధి అవకాశాల సృష్టి జరుగుతుందని వినియోగదారులు చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ రంగానికి పరిశ్రమ హోదా కల్పించాలనే డిమాండ్ చాలా రోజులుగా ఉంది. క్రెడాయ్ -ఎన్‌సిఆర్ చైర్మన్, గౌర్ గ్రూప్ సిఎండి మనోజ్ గౌర్ మాట్లాడుతూ, దేశ ఆర్థిక వృద్ధిలో రియల్ ఎస్టేట్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. హోదా అతిపెద్ద డిమాండ్‌గా ఉంది. రియల్ ఎస్టేట్ రంగంలో డిమాండ్ పెంచేందుకు గృహ కొనుగోలుదారులకు నిబంధనలను సులభతరం చేయడానికి, అధిక రెపో రేట్లు గృహ రుణాలను ఖరీదైనవిగా మారుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిలో ప్రభుత్వం పన్ను




మినహాయింపులను అందిస్తే తప్ప రియాల్టీ రంగం అభివృద్ధి చెందని నిపుణులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మొత్తం అమ్మకాలలో రూ.కోటి కంటే ఎక్కువ ధర ఉన్న ఇళ్ల వాటా 2022లో 27శాతం నుంచి 2023లో 34శాతానికి పెరిగింది. అలాగే మొత్తం గృహాల విక్రయాల్లో అఫర్డబుల్ హౌసింగ్ వాటా 30శాతానికి తగ్గింది. సెక్షన్ 24 కింద రుణాలపై పన్ను మినహాయింపు రూ.5 లక్షలకు పొడిగించాలని డిమాండ్ ఉంది. హౌసింగ్ డిమాండ్ నానాటికీ పెరుగుతోంది. నయన్ రహేజా ప్రకారం సరసమైన గృహాలపై ప్రభుత్వం కొన్ని ఉపశమనాలు ప్రకటిస్తూ బాగుంటుందన్నారు. ప్రజలకు అందుబాటు ధరలో ఇళ్లను అందించేందుకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో కొన్ని పథకాలను ప్రకటించాలని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేశారు. సరసమైన గృహాలపై జిఎస్‌టి రేటు 1శాతానికి, అయితే ఈ కేటగిరీ వెలుపలి గృహాలపై 5శాతం జిఎస్‌టి వర్తిస్తుంది. ఈరెండు షరతులను మార్చాలని రియల్‌ఎస్టేట్ డెవలపర్లు డిమాండ్ చేస్తున్నారు.

# సేల్స్‌ఫోర్స్ నుంచి 700 మంది ఉద్యోగులు ఔట్

**ముంబై, జనవరి 28:** దిగ్గజ కంపెనీల లేఆఫ్స్‌తో ప్రారంభమైన కొత్త యేడాది అదే పంథాలో కొనసాగుతోంది. లక్షలాది మంది ఇప్పటికే కొలువులు కోల్పోయి దిక్కు తోచని స్థితిలో ఉండగా, మరిన్ని లేఆఫ్స్ ఇచ్చేందుకు ఆయా కంపెనీలు వెనకాడడం లేదు. క్లౌడ్ ఆధారిత కస్టమర్ రిలేషన్ షిప్ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ దిగ్గజం సేల్స్‌ఫోర్స్ ఈ సారి లేఆఫ్స్ ప్రకటించింది. కంపెనీ వ్యాప్తంగా ఉన్న సుమారు 700 మంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. మొత్తం 70వేల మంది సిబ్బందిలో ఒక శాతానికి ఉద్వాసన పలకాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఏడాది క్రితం కూడా ఇలాగే ఏకంగా 10 శాతం మంది ఉద్యోగులపై సేల్స్‌ఫోర్స్ వేటు వేసింది. దాదాపు 8వేల మంది సిబ్బంది కొలువు పోగొట్టుకున్నారు. ఖర్చులను తగ్గించాలనే పెట్టుబడిదారుల ఒత్తిడికి తలొగ్గక తప్పనిసరి పరిస్థితుల్లో అలా చేయాల్సి వచ్చింది. అయితే తాజా నిర్ణయం వల్ల కోతలు తక్కువే కావడంతో ఇది సాధారణ సర్దుబాటు కావచ్చని నివేదిక పేర్కొంది. గతేడాది కంపెనీ పలు సవాళ్లను ఎదుర్కొంది. కరోనా విజృంభణ అనంతరం విక్రయాలు మందగించడం దాని వృద్ధిని ప్రభావితం చేసింది. ఇలియట్ మేనేజ్‌మెంట్ వంటి క్రియాశీల పెట్టుబడిదారులు సంస్థలో వాటాలను కొనుగోలు చేశారు. మార్జిన్ విస్తరణను వేగవంతం చేయాలని సిఇఒ మార్క్ బెనియోఫ్‌ను కోరారు. వీటిని నెరవేర్చడానికి ఉద్యోగాల కోతలతో పాటు రియల్ ఎస్టేట్ హోల్డింగ్‌ను తగ్గించాల్సి వచ్చింది.



వాణిజ్యం

# అంబానీ, అదానీల పవర్ వార్..

## పోటీగా రంగంలోకి ప్రభుత్వ సంస్థ


**ముంబై, జనవరి 28:** దేశీయ ఇంధన రంగంలోకి భారీగా పెట్టుబడులు తరలి వస్తున్నాయి. పవర్ సెక్టార్‌లో ఇప్పటికే ఉన్న ఆయా ప్లేయర్స్ తమ కంపెనీల కెపాసిటీని మరింత పెంచేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ సమయంలో ఓ సంస్థను కొనుగోలు చేసేందుకు అంబానీ, అదానీలతో పాటు ప్రభుత్వం కూడా పోటీ పడుతోంది. ల్యాంకో అమర్‌కంటక్ పవర్ ఛత్తీస్‌గఢ్‌లో బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను నిర్వహిస్తోంది. కాగా ప్రస్తుతం కార్పొరేట్ దివాలా ప్రక్రియను కొనసాగిస్తోంది. మొదటిదశలో 300 మెగావాట్ల చొప్పున రెండు యూనిట్ల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. వీటి నుంచి హర్యానా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు విద్యుత్ సరఫరా జరుగుతోంది. దీనిని దక్కించుకోవడానికి ఇప్పుడు బిజినెస్ మ్యాన్స్ ఇద్దరి మధ్య సమరం నెలకొంది. ఈ రేసు నుంచి తప్పుకునేందుకు నవీన్ జిందాల్‌కు చెందిన జిందాల్ పవర్, అమరావతి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో ప్రస్తుతం పోటీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ పవర్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నేతృత్వంలోని కన్సార్టియం మాత్రమే ఉన్నాయి. అదానీ పవర్ గేర్ మార్చి గతంలో ప్రతిపాదించిన 3,650 కోట్లను 4,100 కోట్లకు సవరించి హీట్ పెంచింది. దీంతో రుణదాతల అభ్యర్థల మేరకు మరోసారి వేలం జరగనుంది. అయితే పిఎఫ్‌సి కన్సార్టియం 3,020 కోట్ల రిజల్యూషన్ ప్లాన్‌తో



ఇప్పటికే ముందుకు వచ్చింది. వేలంలో పాల్గొనాల్సిందిగా మొదటగా రంగంలోకి దిగిన రిలయన్స్ కంపెనీకి కూడా ఆహ్వానం అందింది. కాగా ఈ త్రికోణ పోటీలో ఆ పవర్ కంపెనీని ఎవరు దక్కించుకుంటారో వేచి చూడాలి మరి.

# ఇండియా నుంచి తొలి కృత్రిమ మేధ యూనికార్న్..

**ముంబై, జనవరి 28:** ఓపెన్ ఏఐ తన ఆర్టిఫిషియల్ మోడల్ చాట్‌జిపిటిని రిలీజ్ చేయడంతో ప్రపంచం మొత్తం కృత్రిమ మేధస్సు రియల్ సామర్థ్యాన్ని పూర్తిగా గుర్తించింది. దీంతో దిగ్గజ సంస్థల నుంచి ఆయా స్టార్టప్స్ వరకు ఏఐ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌ని విరివిగా ప్రారంభించాయి. వాటిలో ఒకటైన ఓలా గ్రూప్ ఇప్పుడు చరిత్ర సృష్టించింది. మ్యాట్రిక్స్ పార్టనర్స్ నేతృత్వంలో ఓలా గ్రూప్‌కి చెందిన ఏఐ సంస్థ 'కృత్రిమ్', తాజా ఫండింగ్ రౌండ్‌లో 50 మిలియన్ డాలర్లను సేకరించినట్లు కంపెనీ ప్రకటించింది. ఈమొత్తంతో కంపెనీ విలువ ఒక బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో భారత్ నుంచి ఆవిర్భవించిన మొదటి యూనికార్న్‌గా రికార్డులు నెలకొల్పింది. సేకరించిన నిధుల ద్వారా ఏఐ ల్యాండ్‌స్కేప్‌లో విప్లవాత్మక మార్పులు చేయనున్నట్లు ఆ సంస్థ తెలిపింది. కొత్త ఆవిష్కరణల దిశగా పనిచేయడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా తన పరిధిని విస్తరించడం తమ లక్ష్యాలుగా పేర్కొంది. అయితే కృత్రిమ్ తన బేస్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌ని గత నెలలోనే ఆవిష్కరించడం విశేషం. 'ఇండియా తన స్వంత ఏఐని నిర్మించుకోవాలి. కృత్రిమ్ ద్వారా మొట్టమొదటి పూర్తిస్థాయి ఏఐ



కంప్యూటింగ్ స్టాక్‌ను రూపొందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. మా మొదటి రౌండ్ నిధుల సేకరణను విజయవంతంగా ముగించినందుకు సంతోషిస్తున్నాము. వినూత్న ఏఐ సొల్యూషన్స్‌తో భారత్‌తో పాటు ప్రపంచానికి కూడా అర్థవంతమైన సహకారాన్ని అందించగలమని నమ్ముతున్నాం' అని కంపెనీ వ్యవస్థాపకులు భవిష్ అగర్వాల్ వివరించారు. బెంగళూరు, శాన్‌ఫ్రాన్సిస్కోలోని ప్రముఖ కంప్యూటర్ శాస్త్రవేత్తల బృందంచే ఎల్‌ఎల్‌ఎం మోడల్ శిక్షణ పొందింది. అనేక భారతీయ భాషలను పూర్తిగా అర్థం చేసుకోగలగడంతో పాటు అనర్గళంగా మాట్లాడగలిగే సామర్థ్యం కృత్రిమ్ ఏఐ సంభాషణ అసిస్టెంట్‌కి ఉన్నట్లు తెలిసింది. జనవరి 2024 వరకు ముందస్తు యాక్సెస్ ప్రోగ్రామ్ అమలు చేస్తామని కంపెనీ గత నెలలోనే ప్రకటించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14